27-12Pg1exHMNWJQEf.qxd:27-12Pg1exHMNWJQEf.qxd 1/1/02 8:08 AM Page 1

epaper.vaartha.com
WWW.VAARTHA.COM
: fb.com/vaartha

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, adepalligudem,

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

27-12-2024 శుక్రవారం
సంపుటి: 30 సంచిక: 329
పేజీలు: 10+4 వెల: 6.50

శ్రీకాకుళం



# మన్మోహన్ అస్తమయం

- దేశంలో ఆర్థిక సంస్కరణల కర్తగా ఖ్యాతి ● కొంతకాలం నుంచి తీవ్ర అనారోగ్యంతో మాజీ ప్రధాని ● ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ కన్నుమూత ● 2004 నుంచి 14 వరకు యుపిఎ హయాంలో ప్రధానిగా బాధ్యతలు ● ఆర్థిక మంత్రిగా చెరగని ముద్ర.. ప్రణాళికా సంఘం ఛైర్మన్, ఆర్బీఐ గవర్నర్‌గా విశిష్ట సేవలు ● కేంబ్రిడ్జి, ఆక్స్‌ఫర్డ్ సహా పలు వర్సిటీల నుంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్న నేత ● 1991 నుంచి 96 వరకు పివి కేబినెట్‌లో ఆర్థిక మంత్రి ● పద్మవిభూషణ్ సహా వివిధ పురస్కారాలందుకొన్న మన్మోహన్ ● ప్రగాఢ సంతాపం వ్యక్తంచేసిన ప్రధాని మోడీ, సోనియా, రాహుల్, ప్రియాంక తదితర నేతలు



గురువారం ఎయిమ్స్‌లో మన్మోహన్ భౌతికకాయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, న్యూఢిల్లీ, డిసెంబరు26:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. గురువారం సాయంత్రం దిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. అంతకు ముందు ఆయన ఇంట్లో మన్మోహన్ అస్వస్థతకు గురికాగా వెంటనే కుటుంబ సభ్యులు రాత్రి 8.06 గంటలకు ఎయిమ్స్‌కు తరలించారు. వైద్యులు ఆయనకు అత్యవసర విభాగంలో చికిత్స అందించారు. చికిత్స పొందుతూ రాత్రి 9.51 గంటల నిమిషాలకు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణాన్ని ధృవీకరిస్తూ ఎయిమ్స్ వైద్యులు అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. మన్మోహన్ సింగ్ సెప్టెంబర్ 26,1932లో అప్పటి అవిభక్త భారతదేశంలో, ఇప్పటి పాకిస్తాన్ పంజాబ్‌లోని గాహ్‌లో జన్మించారు. విభజన సమయంలో ఆయన కుటుంబం భారత్‌కు వచ్చేసింది. అక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పొందారు, ప్లానింగ్ కమిషన్ చీఫ్‌గా, ఎకనామిక్ అడ్వైయజర్‌గా భారత ప్రభుత్వంలో కీలక పదవుల్లో పనిచేశారు. 1982 సెప్టెంబర్ 15 నుంచి 1985 జనవరి 15 వరకు ఆర్బీఐ గవర్నర్‌గా పనిచేశారు. 1987లో పద్మవిభూషణ్ అవార్డు అందుకున్నారు. అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహా రావు ప్రధానిగా ఉన్న సమయంలో, ఆర్థిక మంత్రిగా పని చేశారు. ఆ సమయంలో చేపట్టిన ఆర్థిక సంస్కరణల్లో మన్మోహన్‌సింగ్ కీలక పాత్ర పోషించారు. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్ వంటి అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. ప్రపంచానికి భారత్ ఆర్థిక వ్యవస్థను >>6

## అమరావతి, పోలవరానికి కేంద్రం సానుకూలం

### విభజన హామీలు, రావాల్సిన నిధులపై కేంద్రాన్ని కోరామన్న సిఎం చంద్రబాబు

### పెండింగ్ నిధులపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ




గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ. డిసెంబరు 26, ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధానుల నిర్మాణానికి సహకరించేందుకు కేంద్రం సానుకూలరీతిలో ఉందని సిఎం చంద్రబాబు తెలిపారు.'ఎక్స్' వేదికగా సిఎం చంద్రబాబు పలు విషయాలు పంచు కున్నారు.రాష్ట్రానికి రావాల్సిన విభజన హామీలు అమలు,రావాల్సిన నిధులు ఇతరంశాలపై కేంద్రా న్ని కోరినట్లు తెలిపారు. సిఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన ముగిసింది. గురువారం ఉదయం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదారాబాద్‌కు చేరుకున్నారు.నేడు ఆయన రాష్ట్ర మంత్రి టిజిభరత్ కుమార్తె వివాహానికి హాజరవుతారు. తరువాత హైదారాబాద్‌లోని తన నివాస గృహంలో బసచేస్తారు. ఆయన ఢిల్లీ పర్యటన వివరాలను, సిఎంఒ, సమాచార శాఖ నేడు అధికారి కంగా ప్రకటించాయి.చంద్రబాబు తన పర్యటనల్లో భాగంగా పలు కార్యక్రమాల్లో, సమావేశాల్లో పాల్గొ న్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం బిజెపి >>2

## కోస్తాకు భారీ వర్ష సూచన


**విశాఖపట్నం, డిసెంబరు 26, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఏపీలో రానున్న మూడు రోజుల్లో దక్షిణ కోస్తాలోని పలు ప్రాంతాల్లోనూ, ఉత్తరకొస్తాలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది. అల్పపీడన ప్రభావంతో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీచేసింది. బంగాళా ఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం 24 గంటల్లో అల్పపీడనం బలహీన పడే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, >>2




గురువారం కర్ణాటకలోని బెలగావిలో సిడబ్ల్యుసి సమావేశానికి ర్యాలీగా వస్తున్న ఖర్గే, రాహుల్, సిఎం సిద్దరామయ్య, డికె తదితర నేతలు, కార్యకర్తలు

2లో

## 'ఎన్‌డిఎ సర్కార్ గుప్పెట్లో నలుగుతున్న ఎన్నికల సంఘం'



27-12pg2exHMNWJQE.qxd:27-12pg2exHMNWJQE.qxd 1/1/02 7:33 AM Page 1






గురువారం బెలగావిలో జరిగిన సిడబ్ల్యుసి సమావేశంలో ప్రసంగిస్తున్న ఖర్గే. చిత్రంలో రాహుల్ తదితరులు

# చంద్రబాబు భద్రతలో మార్పులు

## అటానమస్ డ్రోన్ల సాయంతో సెక్యూరిటీ

**విజయవాడ, డిసెంబరు 26, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రతలో నూతన మార్పులు తీసుకుని వచ్చారు.ముఖ్యమంత్రి భద్రతకు సంబంధించి సాంకేతికతను పెంచి సెక్యూరిటీని తగ్గించారు. చంద్రబాబు నివాసంలో అటానమస్ డ్రోన్లతో భద్రతను పర్యవేక్షిస్తున్నారు.ఏపీ 1 తన భద్రత పేరుతో ప్రజలు, కార్యకర్తలకు దూరం చేయొద్దని గతంలో చెప్పిన సిఎం.. ఎటువంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సిఎం చంద్రబాబు ఆదేశాలతో భద్రతను కుదించారు. ఉండవల్లి నివాసంలో డ్రోన్ తో పర్యవేక్షణ చేస్తున్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి భద్రత పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. తిరుమల వెళ్లిన సమయంలో భద్రత పేరుతో పరదాలు కట్టగా.. వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఆ తర్వాత తన కోసం గంటల తరబడి ట్రాఫిక్‌ను ఆపొద్దని సూచించారు. ప్రజలు, కార్యకర్తలకు దూరం చేసేలా సెక్యూరిటీ ఉండకూడదని ఆదేశించారు. కానీ నిఘా విభాగం, సెక్యూరిటీవింగ్ మాత్రం ప్రొటోకాల్ ప్రకారం తప్పదని చెబుతోంది. ఈ క్రమంలో పోలీసులు, ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉండవల్లిలోని సిఎం నివాసంలో అత్యాధునిక డ్రోన్‌ను ఏర్పాటుచేశారు. ముఖ్యమంత్రి షెడ్యూల్‌కు తగినవిధంగా ప్రతి రెండుగంట లకు ఒకసారి డ్రోన్ షూట్ చేస్తున్నారు. ఒకవేళ అనుమానా స్పదంగా ఏదైనా కనిపిస్తే మానిటరింగ్ టీమ్‌కు సమాచారం అందిస్తారు. చంద్రబాబు నివాసంలో ఏర్పాటు చేసిన ఈ డ్రోన్ అటానమస్ విధానంలో ఆటో పైలట్‌గా ఆ సమయానికి ఎగురుతుంది. మళ్లీ దానికి అదే డెక్‌పై ల్యాండ్‌కాగానే చార్జింగ్ అవుతుంది.

# కేంద్రం సానుకూలం

>> జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా నివాసంలో జరిగిన ఎన్డీఏ పక్షాల సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు పాల్గొ న్నారు. ఎన్డీఏ మీటింగ్ అనంతరం కేంద్ర ఉక్కుశాఖామంత్రి కుమార స్వామిని సిఎం చంద్రబాబు కలిశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసే విషయంపై కేంద్ర మంత్రితో చర్చించారు. అనంతరం కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. విశాఖ రైల్వే జోన్ పనుల శంకుస్థాపన, రాష్ట్రంలో చేపట్టిన, చేపట్టనున్న రైల్వే ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసే అంశంపై చర్చించారు. అమరావతికి కొత్త రైల్వే లైన్ మంజూరు చేసినందుకు సిఎం ధన్యవాదాలు తెలిపారు.
అనంతరం ముఖ్యమంత్రి ప్రధాని మోడీని ఆయన నివాసానికివెళ్లి కలిశారు. 45 నిముషాల పాటురాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు, ఆర్థిక అంశాలు, సమస్యలు వంటి అంశాలపై చర్చించారు. పోలవరం, అమరావతి పనులు మళ్లీ ప్రారంభించిన విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని మోడీకి వివరించారు. పనులు వేగంగా సాగేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఎపికి కీలకమైన రెండు ప్రాజెక్టులు గాడిన పెట్టడానికి ఆర్థిక సాయం చేసినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. 94 కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి గత ప్రభుత్వం నిధులు దారి మళ్లించిన విషయాన్ని, దాని వల్ల జరిగిననష్టాన్ని ముఖ్యమంత్రి ప్రధాని దృష్టికి తెచ్చారు. వీటిలో 74 పథకాలను తిరిగి ప్రారంభించామని అన్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అంశాన్ని ప్రధానికి వివరించిన సిఎం....ఆ ప్రాజెక్టుకు అవసరమైన ముడి ఖనిజం సరఫరా అయ్యేలా చేడాలని ప్రధానిని కోరారు. దీంతో పాటు ఈ సంస్థ ఏర్పాటుకు వివిధ శాఖలకు సంబంధించి అనుమతులు త్వరితగతిన వచ్చేలా చూడాలని ప్రధానికి సిఎం విన్నవించారు. సాంకేతిక ఇబ్బందులు తొలగితే ప్రాజెక్టు వేగంగా పట్టాలు ఎక్కుతుందని... దీనికోసం సహకరించాని సిఎం కోరారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్థవ్యస్తం చేసిందని 5 ఏళ్లకు రావాల్సిన రెవెన్యూ డెఫిషిట్ గ్రాంట్ ను మూడేళ్లలోనే వాడేసిందని తెలిపిన ముఖ్యమంత్రి.స్పెషల్ అసిస్టెన్స్ ద్వారా ఆర్థిక సాయం చేయాలని ప్రధానిని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి ఎపి ప్రభుత్వం విడుదల చేసిన స్వర్ణాంధ్ర విజన్ 2047ను ప్రధానికి అందజేశారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా....తమ వంతుగా రాష్ట్రం నిర్ధేశించుకున్న లక్ష్యాలను, వాటిని చేరుకునేందుకు సిద్ధం చేసిన ప్రణాళికలను, ఆలోచనలను ప్రధాని మోడీకి సిఎం వివరించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాకారం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా సాయం అందించాలని సిఎం కోరారు. వచ్చే నెలలో ప్రధాని చేతుల మీదుగా రాష్ట్రంలో భారీగా తలపెట్టిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిపే ప్రాజెక్టులపై ప్రధానితో ముఖ్యమంత్రి చర్చించారు.
అనంతరం కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్‌తో సిఎం భేటీ అయ్యారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సిఎం చంద్రబాబు వివరించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, వాటిని గాడిన పెట్టేందుకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. వివిధ శాఖలకు సంబంధించి కేంద్ర నిధులు విడుదల వంటి అంశాలపై చర్చించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పట్టుకుని ప్రత్యేక సాయం చేయాలని కేంద్ర మంత్రులను సిఎం చంద్రబాబుకోరారు. ఈ భేటీల్లో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ, ఎంపీలు పాల్గొన్నారు.





గురువారం న్యూఢిల్లీలో పలువురు బాలలకు ప్రధాని పురస్కారం అందించిన రాష్ట్రపతి ముర్ము, బాలలతో ప్రధాని మోడీ

## 17 మంది బాలబాలికలకు

# 'ప్రధాని బాలపురస్కార్'

## ప్రదానం చేసిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** రాష్ట్రంలో విభిన్నరంగాల్లో అత్యున్నతంగా రాణించిన 17 మంది చిన్నారులకు ప్రధానమంత్రి బాలపురస్కార్ అవార్డులను ప్రధానంచేసారు. రాష్ట్రపతి నిలయంలోని సాంస్కృతిక కేంద్రంలో గురువారం రాష్ట్రపతి ద్రౌపతి ముర్మస్వయంగా ఈ బాలలకు అవార్డులు పంపిణీచేసారు. కేంద్ర మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలబాలికలను ఈ అవార్డులకు ఎంపికచేసారు. మొత్తం 17 మందిలో ఏడుగురు బాలురు, పది మంది బాలికలున్నారు. 14 రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల నుంచి వీరిని ఎంపికచేసారు. సాహసం, కళలు, సాంస్కృతికం, పర్యావరణం, సృజనాత్మకత, సైన్స్ టెక్నాలజీ, సామాజిక సేవ, క్రీడల్లో రాణించినవారిని ఎంపికచేసి సత్కరించారు. అవార్డుగ్రహీతలకు పతకాలు, సర్టిఫికేట్లు, ప్రశంసాపత్రాలు అందచేసారు. అవార్డులు సాధించిన బాలబాలికలను రాష్ట్రపతి అభినందించారు. ఈ ప్రతిభ కలిగిన బాలబాలికలే నవీనభారతావనికి రూపశిల్పులు అవుతారని ఆమె ఆకాంక్షించారు. కాగా అవార్డు గ్రహీతల్లో ముగ్గురు దివ్యాంగ చిన్నారులు కూడా ఉన్నారు. వారిని కూడా వారి అభీష్టానికి అనుగుణంగా వారి రంగాల్లోప్రోత్సహించాలని రాష్ట్రపతి సూచించారు.

# గోదావరి, కృష్ణా, పెన్నా డెల్టా

# ఆధునీకరణ పనులకు రూ.800 కోట్లు

**విజయవాడ డిసెంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి** ఎపి ప్రభుత్వం జలవనరుల పనులకు నాబార్డు ద్వారా రూ.1000 కోట్ల రుణం సమీకరించనున్నది.ఈ నిధుల్లో అత్యధిక భాగం సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలకు అనుగుణంగా కీలకమైన గోదావరి కృష్ణా, పెన్నా డెల్టా ఆధునీకీకరణ పనులకు ఇందులో రూ.800 కోట్లవరకు వ్యయం చేసేందుకు నిర్ణయించారు.ఇందుకు వీలుగా జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పర్యవేక్షణలో ఇరిగేషన్ అధికారులు ప్రణాళిక సిద్ధం చేసారుజ చిన్ననీటి వనరుల అభివృద్ధికి మరో రూ.100 కోట్లు, ఎత్తిపోతల పథకాల కోసం మరో రూ.100 కోట్లు నాబార్డు రుణంతో ఖర్చు చేయాలని పథక రచన చేశారు. జలవనరుల శాఖ నుంచి ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ఆర్థికశాఖకు చేరుకున్నాయి. పురాతన గోదావరి డెల్టా కాలువల వ్యవస్థ ఆధునీకరణకు రూ.450 కోట్లు వెచ్చించాలని ఇందులో ప్రతిపాదించారు. గోదావరి తూర్పు డెల్టాలో 281303 ఎకరాలు, మధ్య డెల్టాలో 201896 ఎకరాలు, పశ్చిమ డెల్టాలో 529962 ఎకరాల చొప్పున ఆయకట్టు ఉంది. వరి ఉత్పత్తిలో గోదావరి డెల్టాది కీలక పాత్ర గోదావరి కాలువల అస్తవ్యస్తమయ్యాయి. జగన్ సర్కార్‌లో వీటిని పట్టించుకున్న నాథుడే లేడు. కృష్ణా డెల్టాకు నాబార్డు నిధుల్లో రూ.250 కోట్లు వెచ్చించాలని ప్రణాళిక. కృష్ణా తూర్పు డెల్టాలో 736531 ఎకరాలు, పశ్చిమ డెల్టాలో 571351 ఎకరాల చొప్పున ఆయకట్టు ఉంది. గతంలో ఇక్కడ రూ.457 కోట్లతో పాలనామోదం ఇచ్చినా ఖర్చు చేసింది సగమే. పెన్నా డెల్టా ఆధునీకరణకు రూ.100 కోట్లు వెచ్చించాలనేది ఆలోచన. 2019 తర్వాత వరుసగా వర్షాలు పడటంతో కాలువలు బాగా దెబ్బతిన్నాయి. సోమశిల జలాశయం, పెన్నానదికి అనుబంధంగా ఉన్న కాలువల పరిస్థితి అధ్వానంగా ఉంది. జలవనరుల అభివృద్ధి కార్పొరేషన్ ఆధీనంలో ఇప్పటికే నిర్మించిన 1047 ఎత్తిపోతల పథకాల్లోనూ 615 పక్కాగా పని చేస్తున్నాయి. మరో 188 పాక్షికంగా పనిచేస్తున్నాయి. 244 పూర్తిగా పాడయ్యాయి. పాడైన పాక్షికంగా పని చేస్తున్న 432 ఎత్తిపోతల పథకాలను మళ్లీ గాడిన పెట్టాలంటే రూ.948 కోట్లు అవసరమని లెక్కించారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల

# సిఎం చంద్రబాబు ప్రగాఢ సంతాపం

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) మృతి పట్ల సిఎం చంద్రబాబు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) అస్వస్థతతో గురువారం సాయంత్రం ఢిల్లీ ఎయిమ్స్ లోచేరిన ఆయనకు అత్యవసర విభాగంలో చికిత్స అందించారు. అయితే ఆరోగ్య పరిస్థితి విషమించి తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు ఎయిమ్స్ వెల్లడించింది. పలువురు ప్రముఖులు ఎయిమ్స్‌కు చేరుకుంటున్నారు. మన్మోహన్ సింగ్ అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహా రావు ప్రధానిగా ఉన్న సమయంలో, ఆర్థిక మంత్రిగా పని చేశారు మన్మోహన్ సింగ్. ఆ సమయంలో చేపట్టిన ఆర్థిక సంస్కరణల్లో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారు. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్ వంటి అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. ప్రపంచానికి భారత్ ఆర్థిక వ్యవస్థను ఓపెన్ చేశారు. అనంతర కాలంలో 2004-2019లో యుపిఎ ప్రభుత్వంలో అనూహ్య పరిణామాల నడుమ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించారు.దేశంలో ఆర్థిక సంస్కరణలు,సాంకేతిక రంగంలో మార్పులకు ఆయన కృషి చేసారు. మన్మోహన్ మృతికి డిప్యూటీ సిఎంఎం పవన్ కల్యాణ్, మంత్రి కందుల దుర్గేష్ సంతాపం తెలియజేశారు.

# కోస్తాకు భారీ వర్ష సూచన

>> మన్యంతో పాటు గుంటూరు విజయవాడ ప్రాంతాలకు భారీ వర్ష సూచన చేసింది వాతావరణ శాఖ. ప్రధాన ఓడ రేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

**విశాఖ తీరంలో 12 మీటర్ల వెనక్కి వెళ్లిన సముద్రం**

ఈ సంవత్సరం ఎపిలో ఏర్పడిన అల్పపీడనాలు వాతావరణ నిపుణుల అంచనాలకు దొరక్కుండా చక్కర్లు కొడుతున్నాయి. గడిచిన 10 రోజులుగా ఎపిలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. అల్పపీడనాలు వాయుగుండం ప్రభావంతో పది రోజుల కిందట నుంచి సముద్ర కెరటాలు తీరాన్ని ఢీకొంటున్నాయి. దీంతో విశాఖ బీచ్ రోడ్ లోని ఉన్న రక్షణ కూడా చాలా వరకు దెబ్బతింది. సముద్ర కెరటాలు సుమారు 20 మీటర్ల మేర ముందుకు రావడం వల్ల ఈ పరిస్థితి చోటు చేసుకుంది. అయితే గురువారం అకస్మాత్తుగా సముద్రం 12 మీటర్ల వెనక్కి వెళ్లిపోయింది. దీంతో తీరం వెంబడి ఉన్న ఇసుక తిన్నలన్నీ చాలా రోజుల తర్వాత బయటపడ్డాయి. అల్పపీడనాలు, వాతావరణంలో వస్తున్న అనూహ్య మార్పులు కారణంగా ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటాయని వాతావరణ నిపుణులు తెలియజేస్తున్నారు. సముద్రం వెనక్కి వెళ్లిందన్న విషయం తెలుసుకుని నగరవాసులు చాలామంది ఆర్కే బీచ్ వద్దకు చేరుకోవడం గమనార్హం.

# గుంతకల్లు డిఆర్‌ఎంగా సిఎస్ గుప్త

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 26,ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్‌గా చంద్రశేఖర్ గుప్త నియమితుల య్యారు. భారతీయ రైల్వే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ సర్వీసెస్ క్యాడర్‌కు చెందిన 1994వ బ్యాచ్ అధికారి రైల్వే విద్యుత్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలలో పనిచేస్తూ ప్రస్తుతం రెండో దశ బిఎంఆర్‌సిఎల్‌లో డిప్యుటేషన్‌లో పనిచేస్తున్న గుప్తను గుంతకల్లు డిఆర్‌ఎంగా నియమిస్తూ రైల్వే బోర్డు యాజమాన్యం ప్రత్యేక సంచాల కులు రవీందర్ పాండే గురువారం ఆదేశాలు జారీ చేశారు.



THE GOVERNMENT OF BODOLAND
Results of 26/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 543451
2nd Prize Rs.7000/- 72992
3rd Prize Rs.3500/-
12735 19393 42274 48492 49429
63582 73616 86606 93698 95350
4th Prize Rs.200/-
1395 1766 1963 5915 6187
7149 8181 9012 9500 9568
5th Prize Rs.100/-
1488 2125 4044 4125 5352
7112 7199 7772 7826 8410
6th Prize Rs.50/-
0063 2089 3848 5184 7143 8874
0119 2141 3919 5356 7161 8938
0143 2713 4092 5384 7249 8974
0217 2908 4171 5483 7371 9086
0256 2991 4300 5679 7421 9224
0293 3191 4319 5708 7565 9246
0427 3207 4363 5999 7602 9247
0840 3217 4621 6076 7740 9282
1042 3277 4668 6305 7783 9373
1118 3346 4683 6328 8007 9469
1126 3446 4707 6352 8039 9745
1206 3482 4772 6366 8217 9820
1451 3593 4897 6379 8545 9840
1595 3652 4930 6450 8625 9888
1944 3775 4947 6806 8699 9896
1961 3799 4983 6853 8711
2072 3805 5159 6934 8782

SINGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 225323
2nd Prize Rs.7000/- 32148
3rd Prize Rs.3500/-
03489 09813 17695 22118 42814
43034 51199 76897 78020 87857
4th Prize Rs.200/-
0957 1906 2386 3852 5838
6064 8123 8647 8785 9927
5th Prize Rs.100/-
0991 1792 5342 5449 6462
6570 7398 7801 8820 9224
6th Prize Rs.50/-
0214 1815 3359 5427 6703 8884
0330 1831 3418 5435 6812 8965
0384 1834 3454 5458 7012 8974
0436 1901 3461 5569 7044 9135
0449 2067 3595 5743 7054 9178
0460 2160 3657 5761 7117 9206
0649 2167 3760 5892 7142 9307
0771 2293 3768 5974 7195 9354
0926 2355 3812 6067 7373 9427
1039 2434 3843 6095 7387 9470
1158 2482 3963 6097 7480 9606
1189 2483 4211 6183 7595 9628
1192 2502 4311 6247 8224 9848
1358 2611 4486 6295 8273 9968
1546 2724 4643 6300 8372 9989
1641 2855 5115 6305 8530
1737 3017 5209 6390 8774

KUIL SERIES Dr No:26
1st Prize Rs.100000/- 374843
2nd Prize Rs.7000/- 63494
3rd Prize Rs.3500/-
02339 10291 10332 45308 62222
72402 85284 89909 90376 95056
4th Prize Rs.200/-
2886 3213 3520 3639 3697
3811 5008 5614 6918 7488
5th Prize Rs.100/-
0810 1574 3594 4180 4268
5320 6184 6872 7052 8062
6th Prize Rs.50/-
0047 1836 4567 6091 7288 8689
0317 2192 4650 6108 7302 8730
0371 2255 4775 6275 7310 8880
0438 2311 4786 6333 7363 8891
0586 2476 4893 6342 7380 9049
0685 2645 4980 6393 7412 9137
0716 2648 5003 6439 7440 9162
0850 2700 5089 6507 7547 9179
0882 2810 5317 6581 7618 9258
0939 2818 5363 6599 7830 9576
0941 3175 5390 6726 7886 9623
0971 3284 5410 6729 7939 9667
1052 3445 5445 6780 8021 9705
1388 3865 5812 6906 8152 9929
1396 4007 5873 6911 8263 9974
1641 4187 5958 6993 8415
1796 4319 6067 7149 8509

ROSA SERIES Dr No:26
1st Prize Rs.100000/- 799655
2nd Prize Rs.7000/- 80881
3rd Prize Rs.3500/-
10433 14077 18527 38429 38607
42032 46748 47009 64628 73525
4th Prize Rs.200/-
1095 2076 3911 6514 7212
7470 7729 7822 8015 8671
5th Prize Rs.100/-
0537 0818 1421 1855 3874
4286 7065 7486 7535 8565
6th Prize Rs.50/-
0090 2798 4582 6229 7548 8971
0160 2842 4591 6251 7691 8994
0176 3024 4654 6529 7740 9059
0339 3168 4741 6542 7779 9090
0601 3206 4901 6550 7873 9107
0744 3357 4966 6726 7883 9226
0816 3537 5005 6750 7927 9403
0963 3582 5023 6779 8052 9530
1050 3680 5041 6861 8105 9627
1084 3825 5501 6937 8116 9710
1091 4078 5565 6988 8121 9733
1469 4101 5744 7013 8281 9806
1772 4198 5761 7042 8338 9811
2105 4207 5863 7135 8401 9940
2621 4302 5919 7144 8521 9990
2643 4419 6054 7164 8670
2701 4448 6125 7283 8757

DEAR SERIES Dr No:26
1st Prize Rs.100000/- 529766
2nd Prize Rs.7000/- 13631
3rd Prize Rs.3500/-
14570 17415 38715 43686 51979
56477 89280 94040 97396 99327
4th Prize Rs.200/-
0195 1550 3261 5398 5571
5867 7269 7494 8554 9722
5th Prize Rs.100/-
0949 1464 2471 3776 4000
4480 6954 8216 9419 9696
6th Prize Rs.50/-
0059 2076 3238 5649 7280 8728
0224 2129 3307 5682 7358 8857
0259 2206 3444 5752 7591 9001
0359 2232 3500 5868 7645 9035
0522 2239 3519 5939 7662 9097
0603 2443 3526 5941 7792 9183
0700 2481 3679 5944 7805 9274
0794 2648 3800 6001 7838 9326
0879 2746 3801 6148 7971 9377
1259 2785 3848 6367 7980 9396
1275 2793 4099 6500 8007 9495
1380 2803 4284 6553 8251 9557
1420 2968 4999 6590 8295 9627
1422 3001 5103 6612 8310 9674
1494 3057 5173 6742 8347 9814
1873 3073 5228 6759 8543
2016 3218 5431 6844 8657

THANGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 318217
2nd Prize Rs.7000/- 22121
3rd Prize Rs.3500/-
01491 32431 35477 42661 44923
51471 63545 70468 88511 92860
4th Prize Rs.200/-
0048 1474 2728 3330 3836
4173 5386 6717 7842 8187
5th Prize Rs.100/-
2577 3107 3284 4275 4753
5726 5764 5796 5962 7372
6th Prize Rs.50/-
0223 1416 3739 5901 7064 8560
0299 1911 3845 6015 7114 8566
0610 1930 3854 6096 7256 8635
0757 1940 3953 6140 7320 8696
0763 2028 3995 6154 7355 8701
0846 2068 4407 6191 7422 8717
0859 2081 4533 6204 7488 8945
0915 2209 4556 6402 7503 9281
0926 2314 4745 6427 7555 9421
0984 2525 4911 6505 7599 9426
1046 2585 4971 6755 7619 9507
1191 2874 5235 6763 7867 9536
1257 3079 5261 6832 7931 9547
1308 3116 5295 6899 8293 9609
1381 3373 5452 6964 8295 9745
1383 3424 5475 7032 8334
1392 3465 5498 7039 8459

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 865867
2nd Prize Rs.7000/- 85067
3rd Prize Rs.3500/-
05491 08861 27574 42901 59125
72279 75850 90805 95201 97117
4th Prize Rs.200/-
1937 1944 2513 3068 3127
4255 5657 7007 8759 9826
5th Prize Rs.100/-
0969 1437 1730 3056 3664
4393 4735 5649 7188 7942
6th Prize Rs.50/-
0207 2093 3766 4874 6859 8211
0261 2159 3813 5029 7006 8346
0355 2321 3837 5163 7016 8644
0362 2366 3845 5413 7120 8711
0430 2413 4061 5442 7421 8898
0675 2434 4213 5468 7440 8957
0940 2524 4234 5527 7532 9082
1248 2800 4275 5688 7571 9386
1274 2865 4425 5899 7580 9613
1453 3110 4455 5960 7786 9672
1571 3217 4458 6057 7809 9695
1620 3219 4512 6281 7947 9698
1661 3351 4549 6284 7967 9747
1673 3363 4678 6295 8008 9797
1780 3404 4687 6331 8082 9973
1899 3479 4842 6446 8140
1942 3484 4868 6809 8184

NALLANERAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 147196
2nd Prize Rs.7000/- 78466
3rd Prize Rs.3500/-
00575 04076 38380 45883 49463
58731 61640 62546 63622 83705
4th Prize Rs.200/-
2004 2483 2684 3398 4018
6422 8612 8852 8877 9679
5th Prize Rs.100/-
0341 0825 1219 1858 2753
3428 4679 4729 6163 7812
6th Prize Rs.50/-
0131 2010 3931 5484 6866 8177
0455 2222 3982 5498 7094 8337
0701 2319 4019 5517 7130 8538
0734 2544 4181 5533 7149 8722
0784 2598 4239 5542 7168 8857
0841 2629 4693 5563 7257 8939
0871 2828 4737 5640 7545 8959
0914 2913 4759 5813 7551 8960
1202 2941 4912 5820 7664 9302
1308 3169 5162 5836 7688 9619
1325 3279 5180 5896 7735 9621
1369 3429 5188 5978 7798 9706
1427 3446 5278 6087 7840 9735
1478 3470 5406 6467 7918 9808
1616 3562 5412 6610 7930 9886
1825 3593 5438 6674 7967
1958 3682 5442 6804 8092

KUMARAN SERIES Dr No:26
1st Prize Rs.100000/- 223396
2nd Prize Rs.7000/- 85664
3rd Prize Rs.3500/-
05371 26532 45730 57770 60825
63287 64743 74588 76236 82626
4th Prize Rs.200/-
0874 0967 2943 3227 4584
5529 7435 8120 9162 9589
5th Prize Rs.100/-
0074 0285 1311 3866 5726
6429 7012 7699 8911 9719
6th Prize Rs.50/-
0174 2135 4394 5902 7438 8686
0247 2251 4434 5954 7525 8864
0265 2362 4534 6023 7533 8932
0460 2429 4613 6094 7579 8972
0516 2446 4634 6372 7633 8979
0579 2612 4645 6459 7776 9003
0720 2783 4666 6478 7826 9042
1142 2919 4950 6593 7861 9051
1250 3044 5082 6602 7935 9452
1324 3269 5247 6640 8045 9567
1363 3403 5310 6712 8125 9620
1442 3436 5407 6892 8206 9669
1511 3755 5568 6971 8224 9681
1657 3940 5669 7013 8261 9718
1694 4084 5698 7052 8274 9870
1917 4118 5791 7318 8635
2081 4261 5847 7400 8667

VISHNU SERIES Dr No:26
1st Prize Rs.100000/- 934943
2nd Prize Rs.7000/- 62403
3rd Prize Rs.3500/-
09507 27695 37276 41162 49060
52753 61612 72389 83723 86569
4th Prize Rs.200/-
0345 1968 2783 3738 4102
4128 4205 4264 4881 5863
5th Prize Rs.100/-
1324 1837 3067 3432 5246
5691 6398 7978 8816 9313
6th Prize Rs.50/-
0091 1657 3381 5131 7284 8835
0524 1688 3405 5227 7403 8875
0537 1766 3627 5534 7485 9200
0775 1870 3855 5651 7699 9209
0801 2127 3944 5716 7916 9304
0866 2271 3975 5730 7924 9306
0874 2341 4057 5922 7960 9353
0877 2539 4120 5931 8014 9446
1101 2558 4198 6037 8165 9558
1226 2629 4434 6226 8264 9561
1258 2671 4473 6354 8344 9589
1305 2673 4761 6396 8392 9714
1326 2819 4838 6397 8394 9820
1432 2907 4963 6577 8556 9902
1441 2954 4980 6770 8566 9981
1504 2956 5046 7040 8716
1632 3034 5091 7232 8829

SWARNALAXMI SERIES Dr No:26
1st Prize Rs.100000/- 436811
2nd Prize Rs.7000/- 93715
3rd Prize Rs.3500/-
14545 25194 25532 36369 47811
58761 69373 69941 82557 93567
4th Prize Rs.200/-
0567 1522 2368 3193 4342
4405 5078 7945 8803 8995
5th Prize Rs.100/-
0188 4206 4452 5054 5149
6958 6979 7173 7640 8332
6th Prize Rs.50/-
0037 1910 3408 5323 6920 8651
0080 1946 3766 5544 6987 8678
0149 2123 3785 5547 7063 8713
0177 2145 3819 5729 7202 8804
0193 2326 4065 5750 7326 8951
0313 2357 4234 6009 7372 8960
0396 2473 4373 6126 7542 8963
0485 2700 4389 6195 7543 8998
0520 2843 4409 6521 7557 9158
0712 2870 4421 6547 7921 9180
1062 3140 4563 6620 7934 9328
1295 3194 4626 6653 8158 9339
1662 3195 4629 6664 8282 9480
1664 3318 4722 6694 8360 9640
1763 3356 4893 6754 8475 9912
1764 3361 4996 6856 8537
1837 3388 5157 6868 8616

LION SERIES Dr No:26
1st Prize Rs.100000/- 824841
2nd Prize Rs.7000/- 46164
3rd Prize Rs.3500/-
13815 24431 35914 46761 57427
57773 68127 79586 81907 92345
4th Prize Rs.200/-
0029 1218 1705 3065 6273
7229 7600 7943 9846 9925
5th Prize Rs.100/-
0195 3147 3644 4274 5318
5881 6397 6472 6778 7993
6th Prize Rs.50/-
0055 1967 3406 5068 6762 8410
0171 2041 3419 5115 6895 8520
0228 2251 3458 5190 7308 8592
0404 2515 3621 5362 7390 8780
0775 2725 3664 5369 7402 8798
0783 2730 3672 5418 7450 8887
0972 2746 3751 5567 7548 8907
1047 2857 3754 5848 7572 8918
1078 2896 3897 5863 7597 8922
1307 2940 4324 5931 7645 9265
1316 2992 4441 6047 7649 9479
1328 3051 4563 6145 7680 9533
1343 3054 4814 6187 7700 9753
1370 3057 4894 6292 8013 9763
1555 3171 4996 6387 8186 9928
1684 3247 5017 6535 8261
1924 3387 5064 6714 8297

# వేగంగా అమరావతి నిర్మాణం

>>హైకోర్టు, అసెంబ్లీ భవనాల ర్యాఫ్ట్ ఫౌండేషన్లు గతంలోనే పూర్తయ్యాయి. అయితే గత ఐదేళ్లుగా వీటిపై అప్పటి ప్రభుత్వం దృష్టి పెట్టలేదంటున్నారు.దాంతో చుట్టూ నీరు చేరి ఆ ప్రదేశమంతా తటాకాన్ని తలపిస్తోంది. దీంతో వీటి పటిష్ఠతపై ఇప్పటికే మద్రాస్, హైదరాబాద్ ఐఐటీ నిపుణుల బృందంతో అధ్యయనం చేయించారు. వారు ఇక్కడ చేరిన నీటిలో పడవలు వేసుకుని వెళ్ళి మరి పరిశీలన, భవన నిర్మాణ జరిగితే పరిస్దితి ఎమిటనే అంశంపై అధ్యయనం చేసారు.శాస్త్రీయ అధ్యయనం చేసిన నిపుణుల బృందం ఫౌండేషన్‌కి ఎటువంటి ఢోకా లేదని తేల్చింది. దీంతో ఫౌండేషన్ వద్ద నీటిని తోడేస్తున్నారు. రెండు ట్రాక్టర్లకు భారీ మోటార్లు బిగించి పైప్‌లైన్ల ద్వారా నీటిని పాలవాగులోకి వదిలి తరలిస్తున్నారు. అక్కడి నుంచి కృష్ణా నదిలోకి పంపిస్తున్నారు. జిఎడి టవర్స్ బేస్‌మెంట్, గ్రౌండ్‌తో పాటు 47 అంతస్థులు, టెర్రస్, హెలీప్యాడ్‌తో సహా నిర్మాణం చేపట్టనున్నారు. హెచ్‌ఓడి టవర్స్ బేస్‌మెంట్, గ్రౌండ్, 39 అంతస్థులు, టెర్రస్‌లతో నిర్మించనున్నారు.
అసెంబ్లీ భవనం 250 మీటర్ల టవర్ ఎత్తుతో 103 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో నిర్మించేందుకు నిర్ణయించారు. హైకోర్టు నిర్మాణంలో బేస్‌మెంట్, గ్రౌండ్, 7 అంతస్థులతో 55 మీటర్లు ఎత్తు ఉండేలా నిర్మించనున్నారు. ఇప్పటికే వీటన్నింటికీ ర్యాఫ్ట్ ఫౌండేషన్ పూర్తికాగా, జనవరి నుంచి పనులు చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అమరావతి అవుటర్ రింగ్ రోడ్డుని ఎక్కువ మలుపులు లేకుండా నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఇటీవల ఓఆర్‌ఆర్ అలైన్‌మెంట్‌పై ఎన్‌హెచ్‌ఏఐ, ఆర్ అండ్ బీ, సీఆర్‌డీఏ అధికారులతో సమీక్షించిన సీఎం పలు మార్పులు సూచించారు. ఓఆర్‌ఆర్ అలైన్‌మెంట్‌కి సీఆర్‌డీఏ ఇప్పటికే ఎన్‌ఓసీ జారీ చేసింది. ఆర్ అండ్ బి శాఖ కూడా ఎన్‌ఓసీ జారీ చేస్తే, ఆ ప్రతిపాదనను ఎన్‌హెచ్‌ఏఐ కేంద్ర ఉపరితల రవాణా శాఖ ఆమోదం కోసం పంపిస్తుందని అధికార వర్గాలు తెలిపాయి. అలైన్‌మెంట్ ఖరారైతే భూసేకరణ ప్రక్రియ ప్రారంభిస్తామన్నాయి. మరోవైపు ఓఆర్‌ఆర్ నిర్మాణానికయ్యే మొత్తం ఖర్చు భరించేందుకు కేంద్రం ఇప్పటికే అంగీకారం తెలిపింది. ఓఆర్‌ఆర్‌ని ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలో 189 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్నారు. దీనిని ఏడు జాతీయ రహదారులతో అనుసంధానించనున్నారు. అనంతపురం జిల్లా కొడికొండ చెక్‌పోస్టు నుంచి ముప్పవరం వరకు నిర్మిస్తున్న యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ రహదారిని ఓఆర్ ఆర్ వరకు పొడిగించనున్నారు.

## ఎన్‌డిఎ సర్కార్ గుప్పెట్లో నలుగుతున్న

# ఎన్నికల సంఘం

**కర్ణాటకలోని బెలగావిలో మొదలైన సిడబ్ల్యుసి సమావేశం 'సత్యాగ్రహ్ బైఠక్'లో ఖర్గే**

**మహాత్మాగాంధీ త్యాగాలను మంటగలుపుతున్న బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్: సోనియా సందేశం**

**బెలగావి,డిసెంబరు 26:**స్వాతంత్ర్యోద్యమకాలంలో ప్రాణాలు సైతం పణంగా పెట్టి సత్యాగ్రహాలు నిర్వహించిన జాతిపిత మహాత్మాగాంధీ వైభవాన్ని ప్రస్తుత బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు మంటగలుపుతున్నాయని, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్ పర్సన్ సోనియా గాంధీ ధ్వజమెత్తారు. రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన సంస్థలను నిర్వీర్యంచేసి మొత్తం తన అధీనంలోకి తెచ్చుకునే కుట్రలు చేస్తున్నాయని సోనియా బెలగావిలో జరుగుతున్న సత్యాగ్రహ్‌బైఠక్‌కు పంపించినసందేశంలో వెల్లడించారు. ఈసంస్థలు ఎప్పుడూ స్వాతంత్ర్యం కోసం పోరాడినవి కాదని మహాత్మాగాంధీని తీవ్రంగా వ్యతిరేకించాయని గుర్తుచేసారు. ఆయన హంతకులను ప్రోత్సహించినవారయ్యారన్నారు. గాంధేయవాదంతో ఏర్పడిన సంస్థలు దేశంలో అనేక చోట్ల దాడులకు గురవుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తంచేసారు. వాటి పవిత్రతను దెబ్బతీసేందుకు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు కుట్రలుచేస్తున్నాయని విమర్శించారు. బెలగావిలో వర్కింగ్‌కమిటీ సమావేశం నిర్వహించడానికి ప్రత్యేకత ఉంది. ఆనాడు ఇక్కడే జరిగిన సమావేశంలో మహాత్మాగాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. కాగా బెలగావి సత్యాగ్రహ్ బైఠక్‌లో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ నెహ్రూ, గాంధీ సిద్ధాంతాలు, అంబేడ్కర్ గౌరవంకోసం చివరిశ్వాసవరకూ మేమంతా పోరాడ తామని, ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగపరమైన సంస్థలను బిజెపి తన గుప్పిట్లో పెట్టుకునేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం క్రమంగాసన్నగిల్లుతోందని, ఈసీ నిష్పాక్షికతపై సందేహాలున్నాయని ఎన్నికల నియమావళిలో మార్పులద్వారా కేంద్రం కుట్రలకు ప్రయత్నిస్తోందని ఖర్గే ధ్వజమెత్తారు. పార్టీలో ఖాళీగా ఉన్న స్థానాలను వచ్చే ఏడాదిలో భర్తీచేస్తామని ఖర్గే అన్నారు. ఎన్నికల్లో గెలిచే నైపుణ్యాలతో పార్టీని మరింత బలంగా సన్నద్ధంచేస్తామన్నారు. సమయానుకూలంగా వ్యూహాలను అమలుచేస్తామని, కొత్తనాయకత్వానికి అవకాశం ఇవ్వాలని ఖర్గే అన్నారు. కర్ణాటకలోని బెలగావిలో సత్యాగ్రహబైఠక్ అంటే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. పార్టీ పతాకం ఎగరవేసి ఖర్గే కార్యక్రమాలుప్రారంభించారు. సీనియర్ నాయకులు రాహుల్‌గాంధీ, జైరామ్‌రమేష్, సిద్ధరామయ్య, డికెశివకుమార్, భూపీందర్‌హుడా, రాజీవ్‌శుక్లా తదితరులు హాజరయ్యారు.

## వారం - వర్జ్యం

తేది : 27-12-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి రా.2.27
విశాఖ రా.8.28
వర్జ్యం : రా.12.45-2.28
దు.ఉ.8.56-9.40,
2) మ.12.38-1.22
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** పాదముల బాధలు, వళ్ళునొప్పులు, కీళ్ళనొప్పులు బాధించే సూచనలున్నాయి.

**వృషభం :** చాలావరకు విషయాలలో సమర్థవంతంగా నిర్మోహమాటంగా ప్రదర్శిస్తారు.

**మిథునం:** విద్యాసంబంధిత విషయాలు, రాజకీయ వ్యవహారాలు దైవానుగ్రహం వలన చక్కబడతాయి.

**కర్కాటకం:** సహోదరీ వర్గమునకు మీ శక్తికి మించి సహాయవడవలసి వస్తుంది.

**సింహం:** సాదాసీదా పనులకు కూడా తాము ఆందోళన పడి మిమ్మల్ని ఆందోళనకు గురిచేస్తారు.

**కన్య :** ముఖ్యమైన పాత్రాలు చేతికి అందుతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**తుల :** నూతన పెట్టుబడులలో తొందర పాటు నిర్ణయాలు వద్దు. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**వృశ్చికం:**కోర్టుకేసులు నిదానంగా పరిష్కారమవుతాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**ధనుస్సు:** సన్నిహితులు నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. క్రయ విక్రయాలలో లాభాలు.

**మకరం:** ఉద్యోగులకు ఆకస్మిక బదిలీల సూచన. పిల్లల విద్యావిషయమై ఎక్కువగా యోచన చేస్తారు.

**కుంభం :** వాయిదా వేయుటకు వీలులేని పరిస్థితులలో నిర్మోహమాటముగా మీ అభిప్రాయములను తెలియజేయవలసి వస్తుంది.

**మీనం :** వృత్తి వనుల వారికి అనుకూలం. శారీరక మానసిక శ్రమ అధికంగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

27-12Pg3exHMNWJQEK.qxd:27-12Pg3exHMNWJQEK.qxd 1/1/02 7:24 AM Page 1





# ఛార్జీలు పెంచి ధర్నాలు చేస్తున్నారు

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాత వార్తప్రతినిధి:** తుగ్లక్ చర్యల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరో మైలురాయిని దాటారని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జగన్ తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాకు పిలుపునిచ్చారని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన షాక్ కు అయినా జగన్ రెడ్డి కోలుకుంటారు అనుకుంటే.. ఇంకా అదే పంథాలో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. 2019 లో తెలుగుదేశం పార్టీ అధికారంలో కోల్పోనాటికి రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా జగన్ మోహన్ రెడ్డికి అప్పగిస్తే... ఐదేళ్లలో అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని విమర్శించారు. ప్రజల సొమ్మును అప్పనంగా తన వారికి దోచిపెట్టేందుకు జగన్ రెడ్డి విద్యుత్ లోటును సృష్టించినట్లు చెప్పారు. పీపీఏలను రద్దు చేయడంతో పాటు సోలార్, విండ్ పెట్టుబడిదారులను బెదిరించి వారిని రాష్ట్రం నుంచి వెళ్లగొట్టి... 10 వేల మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్ ను రాష్ట్రం కోల్పోయేలా చేశారని స్పష్టం చేశారు. విద్యుత్ ఉత్పత్తికి మారుపేరు అయిన ఏపీ జెన్కో ను జగన్ మోహన్ రెడ్డి సర్వనాశనం చేశారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ప్రజల విద్యుత్ అవసరాలు అనే పేరు చెప్పి విచ్చల విడిగా విజయసాయి రెడ్డి అండ్ కో నుంచి అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ రంగ నాశనానికి పునాది వేశారన్నారు. యూనిట్ ధర రూ. 5కు అందుబాటులో ఉన్నా కానీ కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్ లో యూనిట్ ను రూ. 8 నుంచి రూ. 14 వరకు జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ కొనుగోలు చేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంపుకు కేవలం జగన్ రెడ్డి అవినీతి, కక్ష సాధింపు, స్వార్థ రాజకీయాలే కారణమని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి చేసిన పాపాలే ప్రస్తుతం ప్రజలకు శాపాలుగా మారి ఇంధన సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై భారంగా మారాయని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు ఎడాపెడా విద్యుత్ కొనుగోళ్లు జరిపి ఆ భారాన్ని ప్రజలపై వేయాలని అధికారంలో ఉన్నప్పుడే జగన్ రెడ్డి ఈఆర్సీని కోరారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గుర్తు చేశారు. త్రిశ అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా 2021 2022 కి తిశినిళిది ఆమో దించిన రూ. 3,082 కోట్లను జగన్ మోహన్‌రెడ్డి ప్రజలపై రుద్దారు.

> - ట్రూ అప్ చార్జీల భారం కచ్చితంగా జగన్ మోహన్ రెడ్డిదే..
> - సిఎంగా జగన్ చేసిన పాపాలే ప్రజలకు శాపాలుగా మారాయి..
> - పిపిఎల రద్దు, సోలార్, విండ్ పెట్టుబడిదారులను బెదిరించి విద్యుత్ లోటుకు కారణం అయ్యాడు
> : మంత్రి గొట్టిపాటి

# 'ప్రధాని సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ'కి ప్రజల ఆదరణ పెంచండి

**పధాని అమరావతి,26 డిసెంబరు:** దేశవ్యాప్తంగా 202627 వరకు అమలు చేస్తున్నప్రధానమంత్రి సూర్య ఘర్:ముఫ్త్ బిజిలీ యోజనను ప్రజలు పెద్దఎత్తున వినియోగించుకునేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు. ఈమేరకు గురువారం ఢిల్లీ నుండి ఆయన దేశవ్యాప్తంగా వివిధ ప్రధాన నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులు,జాతీయ రహదారుల నిర్మాణం,మినరల్ బ్లాకుల వేలం,ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన అమలుకు సంబంధించి ప్రగతి అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల తో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడి మాట్లాడుతూ సోలార్ రూఫ్‌టాప్ సామర్థ్యంలో వాటాను పెంచడానికి మరియు నివాస గృహాలు వారి స్వంత విద్యుత్‌ను ఉత్పత్తి చేసి సాధికారత కల్పించడానికి 29 ఫిబ్రవరి,2024న ప్రధాన మంత్రి సూర్య ఘర్:ముఫ్త్ బిజిలీ యోజనను భారత ప్రభుత్వం ఆమోదించిందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఈ పథకాన్ని రూ.75,021 కోట్ల వ్యయంతో 202627 ఆర్థిక సంవత్సరం వరకు అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## వర్చువల్ ప్రసంగంలో అధికారులను ఆదేశించిన ప్రధాని మోడీ

ఈ పథకాన్నిజాతీయ స్థాయిలో నేషనల్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ (విశితి) మరియు రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలు (శీతిలు)అమలు చేస్తాయని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ యుటిలిటీ (డిస్కమ్‌లు లేదా పవర్,ఎనర్జీ డిపార్ట్‌మెంట్లు సందర్భానుసారంగా) రాష్ట్రం,యుటి స్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలు (శీతి)గా ఉంటాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.ఈ పథకం కింద డిస్కమ్‌లు తమ సంబంధిత ప్రాంతాల్లో రూఫ్‌టాప్ సోలార్‌ను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు.ముఖ్యంగా నెట్ మీటర్ల లభ్యత సకాలంలో ఇన్‌స్టాలేషన్‌లను తనిఖీ చేయడం మరియు ప్రారంభించడం,వెండర్ రిజిస్ట్రేషన్ మరియు మేనేజ్‌మెంట్,సోలారైజింగ్ కోసం ఇంటర్ డిపార్ట్‌మెంటల్ కన్వర్జెన్స్ వంటి అనేక సులభతరమైన అంశాలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈపథకంపై ప్రజల్లో అవగాహన కల్పించి పెద్దఎత్తున ఈపథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ఎలా పనిచేస్తుందంటే? 2జూ సామర్థ్యం గల సిస్టమ్‌లకు సోలార్ యూనిట్ ధరలో 60 మరియు 2 నుండి 3జూ సామర్థ్యం మధ్య సిస్టమ్‌లకు అదనపు సిస్టమ్ ఖర్చులో 40 సబ్సిడీని అందిస్తుంది.సబ్సిడీని 3 కిలోవాట్ల సామర్థ్యానికి పరిమితం చేశారు.



# విశాఖ ఉక్కును ఉద్ధరిస్తున్నామని కేంద్రం చెప్తున్నవన్నీ అసత్యాలే

### -పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ ఉక్కును ఉద్ధరిస్తున్నామని కేంద్రం చెప్తున్నవన్నీ అసత్యాలే అని ఏపీపీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంట్ మీద కేంద్రానికి ఉండేది ఎన్నటికీ సవతి తల్లి ప్రేమనే అంటూ వ్యాఖ్యలు చేశారు. కన్నడ ఉక్కు మీదున్న ప్రేమ ప్రధాని మోదీకి ఆంధ్రుల హక్కు మీద లేదన్నారు. విశాఖ స్టీల్‌ను దివాలా తీయించే ఎత్తుగడలు సాగుతూనే ఉన్నాయన్నారు. మోదీ దోస్తులకు పదో పరక కింద అమ్మే కుట్రలు జరుగుతూనే ఉన్నాయని ఆరోపించారు. ప్రైవేటీకరణ లేదు అంటూనే రూపాయి సహాయం చేయకుండా ప్లాంట్‌ను చంపేసే కుట్ర కేంద్రం చేస్తూనే ఉందని విరుచుకుపడ్డారు. కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ప్రాతినిధ్యం వహించే రాష్ట్రంలో కర్ణాటక స్టీల్ ప్లాంట్‌కు రూ.15 వేల కోట్ల సహాయం అందించి.. స్టీల్ ప్లాంట్‌ను బ్రతికించారని తెలిపారు. 243 మంది పనిచేసే కర్ణాటక స్టీల్ ప్లాంట్‌కు పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చిన కేంద్రానికి,26 వేల మంది పనిచేసే విశాఖ స్టీల్‌ను ఆదుకోవడానికి మనసు లేదన్నారు. ఇద్దరు ఎంపీలు ప్రాతినిధ్యం ఉండే జేడీ(ఎస్) రూ.15వేల కోట్లు నిధులు రాబట్టుకుంటే.. ఎన్‌డీఏకు ఊపిరి పోసిన టీడీపీ జనసేన పార్టీలు మోదీకి సలాం కొడుతున్నాయని మండిపడ్డారు. 18 మంది ఎంపీలు కేంద్రానికి గులాంగిరి చేస్తున్నారని అన్నారు. ఇది నిజంగా సిగ్గు చేటని.. ఏపీ ఎంపీల అసమర్థతకు నిదర్శనమని దుయ్య బట్టారు.

# నాందేడ్ ఎక్స్‌ప్రెస్ గార్డును అప్రమత్తం చేసిందెవరు?



నాందేడ్ ఎక్స్‌ప్రెస్ ఘటనలో దెబ్బతిన్న పట్టా

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 26,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో బుధవారం నాందేడ్ ఎక్స్‌ప్రెస్ రైలు ఘటన రైల్వే వర్గాల్లో చర్చానీయమైంది. ఈ సంఘటనలో ప్రత్యక్ష సాక్షి అయిన సిఅండ్‌డబ్ల్యు విభాగం ఎస్‌ఎస్‌ఇ మృతిచెందిన విషయం తెలిసిందే. బెంగళూరు నుండి నాందేడ్ వెళ్లే నెంబర్ 16593ఎక్స్‌ప్రెస్ బుధవారం ఉదయం గుంతకల్లు నుంచి బయలుదేరిన సమయంలో సదరు రైలుకు చెందిన ఎస్-7(నెంబర్ ఎస్‌డబ్ల్యుఆర్ 192096)బోగీకి చెందిన ముందు భాగం చక్రం(వీల్) యాంత్రిక లోపంతో ముందుకు వైపు కదలిక(తిరగక) లేకపోవడాన్ని గుర్తించిన సిఅండ్‌డబ్ల్యు విభాగం ఔట్‌డోర్ రోలింగ్ సిబ్బంది ఎస్‌ఎస్‌ఇ ముస్తఫా,పలువురు పాయింట్స్‌మెన్‌లు ఔట్‌డోర్ డిప్యూటీ ఎస్‌ఎస్ దృష్టికి తీసుకెళ్లి రైలును వెంటనే నిలిపి వేయవలసిందిగా కోరారు. అతను వాకీటాకీ ద్వారా గార్డుకు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నం చేసినా గార్డు స్పందించలేదు. దీంతో ఆయన నార్త్ క్యాబిన్ సిబ్బందిని అప్రమత్తం చేసి రైలు ఆపవలసిందిగా కోరారు. నార్త్ క్యాబిన్ సిబ్బంది సైతం ప్రమాదం సూచిక (డైంజర్ సిగ్నల్) చూపిస్తున్నప్పటికీ నాందేడ్ ఎక్స్‌ప్రెస్ రైలు అలానే వెళ్తున్న విషయాన్ని నార్త్ క్యాబిన్ సిబ్బంది డిప్యూటీ ఎస్‌ఎస్‌కు తెలిపారు. దీంతో లాబీ ద్వారా గార్డు ఫోన్‌నెంబర్ తీసుకుని గార్డుకు సియూజీ ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. ఇదే విషయాన్ని విధుల్లో ఉన్న ట్రాక్ మెయింటెనర్ కూడా గార్డు దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో నాందేడ్ ఎక్స్‌ప్రెస్ గార్డు,లోకో పైలట్‌కు విషయం చెప్పడం ఆయన రైలును వెంటనే నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది. రైలు బోగీ చక్రం తిరగకుండానే ముందుకు వెళ్లడంతో చక్రంతో పాటు రైలు మార్గం పట్టా/కమ్మి కొంత మేరకు దెబ్బతిన్నట్లు ఇంజనీరింగ్ అధికారులు గుర్తించారు.

# వీఎంరంగా నాయకత్వంలో పనిచేసినందుకు గర్వపడుతున్నా

### - వైకాంగ్రెస్ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు

**విజయవాడ డిసెంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలకు అండగా నిలిచేతత్వమే వంగవీటి మోహన రంగా కి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించి పెట్టిందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే ,దివంగత రంగా అనుచరుడు,మల్లాది విష్ణు అన్నారు. వీఎం రంగా వర్ధంతిని పురస్కరించుకుని పాయకాపురంలో ఆయన విగ్రహానికి డిప్యూటీ మేయర్ అవుతు శైలజారెడ్డి, వైసీపీ కార్పొరేటర్లతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. 1980 నుంచి 1989 మధ్య దాదాపు దశాబ్ద కాలంపాటు రంగా నాయకత్వంలో పనిచేసే అవకాశం లభించడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. తాను రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికవడానికి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి దివంగత నేత వంగవీటి మోహన రంగా ఆశీస్సులు ఎంతగానో ఉన్నాయన్నారు. పేద ప్రజలందరికీ పట్టాలివ్వాలన్న రంగా సంకల్పాన్ని గత జగనన్న ప్రభుత్వం నెరవేర్చిందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. రాబోయే తరాలు

## రాష్ట్రమంతటా రంగా వర్ధంతి కార్యక్రమాలు



వీఎం రంగా వర్ధంతి కార్యక్రమాల్లో మల్లాది విష్ణు

వంగవీటి మోహన రంగా పేరు స్మరించుకునే విధంగా ఎల్బీఎస్ నగర్లో రూ.కోటి 25 లక్షల వ్యయంతో నిర్మించిన కాపు కళ్యాణ మండపానికి ఆయన పేరు పెట్టినట్లు మల్లాది విష్ణు తెలిపారు. తెలుగు దేశం గత ప్రభుత్వంలో కాపు కళ్యాణ మండపాన్ని కేవలం జీవోలకు పరిమితం చేశారని ఆరోపించారు. గులాబీతోట, రాధానగర్లలో నిర్మిస్తున్నట్లు శిలాఫలకాలు వేసి హడావుడి చేసినా, ఏమాత్రం కార్యరూపం దాల్చలేదన్నారు. కానీ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2020 లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో నేరుగా మాట్లాడి కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ మేరకు డిసెంబర్ 29,2021 న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.165 విడుదల చేసినట్లు గుర్తుచేశారు. ఫిబ్రవరి 23, 2023న ఎల్బీఎస్ నగర్‌లో కాపు కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన జరగగా ఏడాది కాలంలోనే పనులు పూర్తి చేసుకుని మార్చి 14,2024 న సకల హంగులతో ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.

# సెక్యూర్టీ హాలోగ్రామ్‌ల తయారీ కుంభకోణం కేసు: ముందస్తు బెయిలు కోసం హైకోర్టును ఆశ్రయించిన వాసుదేవరెడ్డి

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం సీసాలపై ముద్రించే సెక్యూర్టీ హాలోగ్రామ్‌ల తయారీ, సరఫరా టెండర్ అప్పగింత కుంభకోణం కేసులో ముందస్తు బెయిలు కోసం ఏపీ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ పూర్వ ఎండీ వాసుదేవరెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ కారాణాలతో తనపై తప్పుడు కేసు పెట్టారన్నారు. తనను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తే నేరం ఒప్పుకోవాలని ఒత్తిడిచేస్తారన్నారు. చిత్రహింసలకు గురిచేసే అవకాశం ఉందన్నారు. కోర్టు విధించే షరతులకు కట్టుబడి ఉంటానన్నారు. ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరారు. దీనిపై మంగళగిరి సీఐడీ పోలీసులు ఈ ఏడాది నవంబర్ 23న నమోదు చేసింది,.మద్యం సీసాలపై ముద్రించే సెక్యూర్టీ హాలోగ్రామ్‌ల తయారీ, సరఫరా టెండర్‌ను కట్టబెట్టే వ్యవహారంలో ఏపీఎస్‌బీసీఎల్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని పేర్కొంటూ చెన్నైకు చెందిన సీనియర్ పాత్రికేయుడు వి.శివరామన్ ఈ ఏడాది నవంబర్ 23న సీఐడీకి ఫిర్యాదు చేశారు.. కుంభత్ హాలోగ్రాఫిక్స్ సంస్థ, హోలిస్టిక్ ఇండియా, అల్ఫా లేజర్ టెక్ సంస్థలను టెండర్ ప్రక్రియలో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు. ఈ మూడు సంస్థల్లో రెండు అప్పటికే బ్లాక్ లిస్ట్‌లో ఉన్నాయి.

# ఎస్సీలకు ప్యాసింజర్ ఆటోలు ప్రభుత్వానికయ్యే ఖర్చు రూ.122కోట్లు

**విజయవాడ డిసెంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీలకు సుస్థిర ఆదాయాన్ని సమకూర్చే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. కేంద్ర ప్రభుత్వ పథకం పీఎం అజయ్, రాష్ట్ర ప్రభుత్వ పథకమైన ఉన్నతిని అనుసంధానించి ప్యాసింజర్ ఆటోలను, వ్యవసాయ పరికరాలను రాయితీపై ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకు వీలుగా ప్రభుత్వం టెండరు విధానంలో ఆటోలు కొనుగోలు చేయాలని భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 4074 ప్యాసింజర్ ఆటోలను ఇవ్వాలని నిర్ణయించి వాటి సేకరణకుగాను టెండర్ కమిటీలను ప్రభుత్వం నియమించింది.ు మొత్తం రూ.122 కోట్లు ఖర్చవుతాయని అంచనాలుండగా కేంద్రం ఇచ్చే రాయితీ నిధుల విడుదలకు అనుగుణంగా పథకాన్ని ముందుకు తీసుకెళ్లనున్నారు. ఇదే పథకం కింద ఎస్సీ రైతులకు 1.50 లక్షల విలువైన వ్యవసాయ పరికరాలను కూడా రాయితీపై అందించనున్నారు. పవర్ స్ప్రేయర్లు, మోటార్ ఇంజిన్లు, బోర్ డ్రిల్లర్లు, మోటార్ రివైండింగ్ మెసిన్లు తదితరాలను ఇవ్వనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2685 మంది రైతులకు వీటిని అందించనున్నారు. ఇందులో కూడా 50 శాతం రాయితీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించనున్నాయి. 10 శాతం లబ్దిదారుని వాటాగా ఉండనుంది. రాయితీ రుణ పథకానికి ఎంపికైన లబ్దిదారులకు ఇప్పటి వరకు బ్యాంకుల ద్వారా రుణం ఇప్పించి నెల వాయిదాల్లో చెల్లింపులు చేసే విధానం అమల్లోకి ఉంది.

# పార్టీలు కాపులకు ప్రాధాన్యతనివ్వాలి

### - మిరియాల వెంకటరావు జయంతి వేడుకలో కాపునాడు నేతలు

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** అన్ని రాజకీయ పార్టీలూ కాపులకు ప్రాధాన్యతనివ్వాలని కాపు నేతలంతా కూడి స్థానిక చిత్రకళా సంసద్ భవనము మచిలీపట్నంలో ఏర్పాటుచేసిన కాపునాడు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ మిరియాల వెంకటరావు 84వ జయంతి మహోత్సవ సందర్భంగా తీర్మానిం చారు. మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ కాపునాడు అధ్యక్షులు వడ్లమూడి వీరాంజనేయులు (చిన్నా) అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమమును రిటైర్డ్ ఉపాధ్యాయులు ప్రముఖ హరికథకులు మడమల రాంబాబు ప్రారంభం



చేశారు. రాంబాబు ప్రార్థనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా మాట్లాడుతూ కాపు లందరినీ నిర్మాణాత్మకంగా కార్యక్రమాలు చేసేలా ఒక తాటిపై తీసుకురావాల్సిన అవశ్యకత ఉందన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాపునాడు జాతీయ అధ్యక్షులు గాళ్ళ సుబ్రహ్మణ్యం గారు బందరు విశిష్టతను సభ్యులకు గుర్తు చేస్తూ వంగవీటి మోహన రంగా వెనుక ఆనాడు ఉన్నది ప్రధానంగా బందరు పట్టణమేనని అటువంటి బందరులో ఉన్న మీరంతా ఉత్తేజితులై సామాజికముగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. పెద్దలు పెద్దిశెట్టి నాగభూషణరావు మాట్లాడుతూ మిరియాల వెంకటరావుతో వారికున్న అనుబంధాన్ని తెలియజేస్తూ నివాళులర్పించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్రరావు మాట్లాడుతూ కాపుల యొక్క పుట్టు పూర్వోత్తరాలు, సంబంధ బాంధవ్యాలు అధ్యయనం చేయాలన్నారు.

# తిరుమల సమాచారం

## ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో జనవరి 13నుండి భక్తులకు శ్రీవారి దర్శనం

### - రాజీలేకుండా సౌకర్యాలు కల్పన - టిటిడి జెఇఒ గౌతమి



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాత వార్తప్రతినిధి:** ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13వతేదీ నుండి ఫిబ్రవరి 26వరకు జరగనున్న మహా కుంభమేళాలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని టిటిడి జెఇఒ గౌతమి అధికారులను ఆదేశించారు. మహాకుంభ మేళాలో శ్రీవారి నమూనా ఆలయం పూర్తిచేసి, జనవరి 13నుండే తిరుమల ఆలయం తరహాలో ప్రయాగ్‌రాజ్‌లో స్వామివారి దర్శనాలు, ఆర్జితసేవలు అన్నీ నిర్వహించాలన్నారు. ఉత్తరాది భక్తులు వేంకటేశ్వరస్వామి వైభవాన్ని సంతృప్తిగా తిలకించేలా పటిష్ట ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు. గురువారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో జరిగిన సమావేశంలో జెఇఒ పలు అంశాలపై స్పష్టమైన ఆదేశాలిచ్చారు. అలహాబాద్‌లో 45రోజులపాటు జరిగే మహాకుంభమేళాకు దాదాపు 2.50ఎకరాల విస్తీర్ణంలో టిటిడి నుండి విస్తృత ఏర్పాట్లు చేస్తోందన్నారు. తిరుమల తరహాలో శ్రీవారి ఆలయ నమూనా, స్వామివారికి కైంకర్యాలు చేపట్టాలని, టిటిడి అధికారులు సమన్వయంతో ఎప్పటికప్పుడు నిమగ్నమై సేవలందించాలన్నారు. స్వామివారి కళ్యాణోత్సవాలు, చక్రస్నానం తదితర కైంకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మహాకుంభమేళాలో ప్రధానరోజుల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో భద్రత, ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, డిపిపి కార్యదర్శి రఘునాథ్, డిపిపి ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, విద్యుత్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒలు ఆర్.సెల్వం, శివప్రసాద్, ప్రశాంతి, గుణభూషణ్‌రెడ్డి, ఏవిఎస్ఒ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

## తిరుమలలో దర్శన ఏర్పాట్లు బావున్నాయి

### - శ్రీవారి సేవలో మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో భక్తులకు దర్శన ఏర్పాట్లు బావున్నాయని, భక్తులు సంతోషంగా స్వామివారిని దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని మహారాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ తెలిపారు. తెలుగు ప్రజలతో బాటు మహారాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలని, అందరికీ శ్రీవారి ఆశీస్సులు మెండుగా కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన కుటుంబంతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

### - శ్రీవారి సేవలో తెలంగాణ ఎమ్మెల్యే గంగుల



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని, రాబోయే ఆంగ్ల నూతన సంవత్సరం అందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు తెలంగాణా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. శ్రీవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.గురువారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకుని దేవదేవుడి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి వేదాశీర్వచనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరికీ శుభాలు కలగాలి - తిరుమలలో న్యాయమూర్తులు





**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు అంతా మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు న్యాయమూర్తులు తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టిసిడి శేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి దుప్పల వెంకటరమణ గురువారం ఉదయం కుటుంబంతో కలసి విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు.

## శ్రీవారి సేవలో టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనాజైస్వాల్



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం టేబుల్‌టెన్నీస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన జైస్వాల్‌ను చూడటానికి, సెల్ఫీలు తీసుకునేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు.

## క్రౌడ్ మేనేజ్‌మెంట్‌తో రద్దీ నియంత్రణ

### భక్తుల భద్రతకు పటిష్ట బందోబస్తు - తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** జనవరి 10నుండి 19వతేదీ వరకు పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి అశేషసంఖ్యలో తిరుమలకు భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో క్రౌడ్ మేనేజ్‌మెంట్‌తో రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశించారు. ఇందుకోసం టిటిడి అధికారులతో, విజిలెన్స్ సెక్యూరిటీ విభాగంతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. లక్షలసంఖ్యలో తిరుమలకు భక్తులు చేరుకొంటారని, వారికి భద్రత, అత్యవసర సమయంలో వైద్యసదుపాయాలు,అగ్నిమాపక సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. భక్తులకు సురక్షితమైన ,ఆనందకరమైన స్వామివారి దర్శనం కలిగేలా చూడటంలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి వైకుంఠ ఏకాదశి జనవరి 10, వైకుంఠ ద్వాదశి జనవరి 11న మరీ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు తిరుమలకు వచ్చే అవకాశంఉండటంతో మరింత భద్రతను కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. భక్తుల భద్రత, క్యూలైన్ల నిర్వహణ, అదనపు పార్కింగ్ సదుపాయాలపై గురువారం ఉదయం తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్, సిఐలు విజయకుమార్, శ్రీరాముడు, హరిప్రసాద్,విజిలెన్స్ అధికారులతో కలసి ఎస్పీ సుబ్బరాయుడు అనేక ప్రాంతాలను తనిఖీ చేశారు. అనదపు పార్కింగ్ కోసం ఇప్పటికే ఆయా చోట్ల పరిశుభ్రం, వాహనాల పార్కింగ్ అనువుగా తీర్చిదిద్దాలన్నారు. టిటిడి అధికారుల సూచనలు పాటిస్తూ భక్తులు ప్రశాంతంగా ,ఎలాంటి అసౌకర్యం లేకుండా వాహనాలను పార్కింగ్ చోట్ల పార్కుచేసేలా చూడాలని, ఆలయంలోనికి చేరుకునేలా సేవలందించాలన్నారు.

వార్త

పువ్వు ఎంత అందంగా ఉన్నా పరిమళం లేకపోతే అది వ్యర్థమే. అలాగే క్రియాశూన్యమైన మాటలు వినడానికి ఎంత సొంపుగా ఉన్నా నిష్ప్రయోజనమే.

-మెకాలే

# సహకారానికి జవజీవాలు!

వెన్నెముక కోల్పోయిన సహకార రంగాన్ని సహకారంతో అభివృద్ధి సాధ్యమనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నిటారుగా నిలబెట్టే ప్రయత్నంలో ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కి పడ్తున్నాయి. నిజానికి సహకార రంగంలో రైతుకెన్నో సౌకర్యాలు కల్పించిన వ్యవసాయ పరపతి సంఘాలు దాదాపు దశాబ్ద కాలంగా నిర్వీర్యమైపోయాయి. దానికి కారణంపాలకుల నిర్ణయాల్లో స్పష్టత లేకపోవడం ఉన్నా, యాజమాన్య నిర్వహణలో కూడా ఎన్నో అవకతవకలు లొసుగులు సహకారసంస్థ మనుగడకు ముప్పు తెచ్చాయి. 1904లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఏర్పడిన నాటి నుంచి వ్యవసాయరంగానికి చేసిన సేవలు రైతాంగానికి ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఆనాటి సహకారోద్యమమే స్వాతంత్ర్యోద్యమానికి కూడా బాటలు వేసిందనే విషయం తెలిసిందే. ప్రాథమిక వ్యవసాయ సంఘాలకు బాసటగా సహకారవ్యవస్థలో ఏర్పడినగ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు సైతం రైతాంగానికి ఎంతో చేయూత నిచ్చేస్థాయికి ఎదిగాయి. రైతాంగ ఆర్థిక సుస్థిరతకు చేయూతనిచ్చేస్థాయికి ఎదిగాయి. వ్యవసాయ రంగ పెట్టుబడుల వంటి ఆర్థిక అవసరాలను సమకూర్చేందుకు ఏర్పడిన నబార్డ్, ఎంఎస్ఎంఇలు, చిన్న, సన్నకారు రైతుల సూక్ష్మ చిన్నతరహ గ్రామీణ పరిశ్రమలకు కూడా ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో ఏర్పడ్డాయి. కాగా రైతాంగ ప్రయోజనాలు, విస్తరణ,అభివృద్ధి వంటి విస్తృత అవకాశాలు అన్నఅంశం ప్రాతిపదికగా సహకారంతో అభివృద్ధి అనే నినాదంతో సహకార సంఘాలు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పునరంకితమైంది. అంతకు ముందు ప్రభుత్వాలు కూడా సహకారరంగ అభివృద్ధికి అంకిత భావంతో ముందడుగు వేసాయని చెప్పుకున్నా రాను రాను వాటిలో సహకారోద్యమ స్ఫూర్తి కొరవడింది. సహకార సంఘాల నిర్వహణలో అవినీతి, రాజకీయాలు చొరబడ్డాయి. కొన్ని దేశాలలో సహకారవ్యవస్థలో వ్యవసాయాభివృద్ధికే కాకుండా ఇతరత్రా రంగాల అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలబడ్డాయని మనకుతెలుసు. ఆ స్థాయిలోనే సహకార రంగాల సమూల ప్రక్షాళన కోసం ఎన్డీఏ ముందుకొచ్చింది. సహకార సంఘాలపై కేంద్రం పెత్తనం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రశ్నించే పరిస్థితి కూడా ఉంది. కానీ సహకార సొసైటీలను నడపడంలో చతికలపడ్డాయి. కొన్నిరాష్ట్రాలలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో చాలా వరకు జిల్లా కోపరేటివ్ బ్యాంకులు నడపలేని పరిస్థితులున్నాయి. వీటిన్నిటి పరిస్థితి అవగతం చేసుకున్నాకనే కేంద్రప్రభుత్వం సహకారానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది. అప్పటివరకు సహకార రంగం వ్యవసాయ శాఖకు అనుబంధంగా ఉండేది చెప్పాలంటే సహకార రంగ విస్తృతి కోసం కేంద్రం చేపట్టిన పథకాల అమలుఇంకా నత్తనడకగానే నడుస్తోంది. వినూత్న లక్ష్యంతో ముందుకు సాగుతుందనుకున్న సహకారతత్వం ఎన్నో ప్రాథమిక సహకార సంఘాలను సజీవంగా ఉంచేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఇంకా పూర్తి కాలేదు. కేంద్ర సహకారమంత్రిత్వశాఖ అధీనంలో వ్యవసాయ,మార్కెటింగ్ రైతు సహకార సంఘాలు, లఘు, వాణిజ్యకలాపాలు కూడా పర్యవేక్షిస్తుంది. మొత్తం సహకార సంఘాలు నిర్వహణ ఉంటుంది. సహకార సంఘాల మనుగడలో గతం కన్నా వైవిధ్యమైన ఆర్థిక అవసరాలను తీర్చాలన్న కేంద్రం సంకల్పం నెరవేరుతుందని అశాభావం ఉన్నా చురుకుగా వాటి నిర్మాణం జరగడంలేదు. ఎక్కడో ఏవో కొన్ని సొసైటీలు అత్యున్నత ప్రమాణాలు పాటించి వ్యాపారాత్మకంగా ఎదిగినా, సహకార వ్యవస్థను పటిష్టపరచడంలో ఇంకా చొరవ అవసరం. ఎన్నో ప్రాథమిక సహకార సంఘాలను ఆర్థిక దుర్వినియోగ రుగ్మతలు పట్టిపీడిస్తున్నాయి. వీటన్నింటికీ కారణం వ్యవస్థ పురోగతిపై రాజకీయ ప్రభావం ఉందన్నది నిర్వివాదంశం. అందులో భాగంగానే సహకార సొసైటీల ద్వారానే పెట్రోలు బంక్‌లు ఏర్పాటు చేసేందుకు కూడాప్రభుత్వాలు సమాయత్తమవుతున్నాయి. తాజాగా అద్దె డ్రోన్‌ల ద్వారా ఆదాయం పొందేందుకు మహిళలకు ఆర్థిక సహాయం చేసే పథకాలను కూడా పొందుపరచడం విశేషం. వివిధ పథకాల ద్వారా ఇచ్చే ఉపాధి పథకాలను ఈ సొసైటీలే నిర్వహించేందుకు ప్రభుత్వం ప్లాన్‌లు సిద్ధంచేసింది. సహకార వాణిజ్యంలో సరైన ప్రణాళికలుంటే సహకార స్ఫూర్తిలో లాభదాయకతతో సొసైటీలు నడుస్తాయి. మహారాష్ట్ర,గుజరాత్, తమిళనాడు,కర్ణాటక వంటి రాష్ట్రాలు రైతుల కోసం ప్రత్యేకించి ఎరువులు, విత్తనాల డిపోలను ఇప్పటికే నిర్వహిస్తున్నాయి. కాగా గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఎరువుల డిపోలను నిర్వహించిచేతులు కాల్చుకున్నాయి. అయితే సక్రమనిర్వహణకు పటిష్టవిధానాలుంటే రైతు ముంగిటకే ఎరువులు, పురుగు మందులు వంటివి అందుబాటులో ఉంటాయి. కానీ దేశవ్యాప్తంగా ఒకే విధమైన సహకార సేవా విధానాలుండటం అవసరం. తెలుగు రాష్ట్రాల్లో చాలా జిల్లాల కోపరేటివ్ సొసైటీలు నష్టాల్లో కూరుకుపోయి ఖాయిలాపడ్డాయి. 2010 నాటికే అవి ఇప్పట్లో కోలుకునే పరిస్థితిలేదని ప్రభుత్వ వర్గాల నుంచి సమాచారం. తాజా కేంద్రప్రభుత్వ సహకార అభివృద్ధి కిందవాటిని కూడా నిలదొక్కుకునేలా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. దేశవ్యాప్తంగా ఒక్కరోజునే 10వేల బహుళప్రయోజన ప్రాథమికవ్యవసాయ సహకార సంఘాలు ఏర్పాటవడం ఇందులోభాగమే. ఇవన్నీ పునర్నిర్మాణ ప్రక్రియలో సొసైటీలు తమకార్యకలాపాలనుప్రారంభిస్తాయి. వచ్చే ఐదేళ్లకాలంలో రెండులక్షల సొసైటీల ఏర్పాటుకు కేంద్రం శ్రీకారంచుట్టబోతోంది. ప్రస్తుత కాల,మాన పరిస్థితుల రీత్యా సహకార వ్యవస్థకు జవజీవాలుకల్పించే విధానాలే వాటిని అభివృద్ధిపథంలో నడిపిస్తాయి.

మన భవిష్యత్తు మనం పుట్టిన ఘడియలు బట్టిగాని మరింకా దేనిమీదనో గాని ఆధారపడి లేదు. అది కేవలం మన స్వశక్తిపై ఆధారపడి ఉంది.



షేక్‌స్పియర్

మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు.



గురునానక్

## ప్రజావాక్కు



### పన్నుల విధింపు

తన నిరంకుశ,నియంతృత్వ ధోరణుల వలనే గత ఎన్నికల లో ఘోరంగా ఓడిపోయిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తిరిగి రెండవసారి గెలిచాక కూడా తన పాత పద్ధతులను విడిచిపెట్టడంలేదు. తమఉత్పత్తులను దిగుమతి చేసుకొనే ఏ దేశమైనా వాటి మీద పన్నులు విధిస్తే తాము కూడా దెబ్బకు దెబ్బతీస్తామని అలాంటి దేశాలలో భారత్ కూడా ఉందని ట్రంప్ విలేకర్ల సమావేశంలో చెప్పదం ఆయన ఏకపక్ష ధోరణికి నిదర్శనం.ప్రస్తుతం అమెరికా నుంచి మన దేశంచేసుకొనే దిగుమతుల కంటే మన ఎగుమతులే ఎక్కువగా ఉండి వాణిజ్య మిగులులో భారత్ వుంది. దాన్నిపూడ్చేందుకు తమ వస్తువులను కొనుగోలు చేయాలని లేకుంటే వాణిజ్యపోరుకు దిగుతానని హెచ్చరించటమే ట్రంప్‌మాటల అంతరార్థంగావుంది. ఈప్రకటనతో పరిస్థితి తిరిగిమొదటికివస్తుందన్నఅనుమానాలుతలెత్తుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్. కోటి వీధి, శ్రీకాకుళం

### తప్పెవరిది?

సినిమా కేవలం ఒక వినోద సాధనం మాత్రమే. అది నేడు పక్కా కమర్షియల్ అయ్యింది. ఒక వ్యాపార సినిమా బడ్జెట్ వందల కోట్లలో ఉంది. మరి ఆ సినిమాలకు బెనిఫిట్ షో ఎందుకు ఇవ్వాలి. అవేమైనా సాంఘికచరిత్ర కలిగిన నేపథ్యనివా? అంటే అదీ లేదు. సమాజానికి హాని కలిగించే విధంగాఉన్నాయి. వాటికీ అధికధరలు పెట్టి మరీ చూడాలా? ప్రభుత్వాలు రాయితీలు ప్రోత్సాహకాలు ఇవ్వాలా? ఇక సంధ్యా థియేటర్ ఘటనలో తప్పు మాది కాదంటే మాది కాదు అని అటు హిరో ఇటు సినిమా హాలు యాజమాన్యం అటు పోలీసులు అంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం అటు సినిమాహాలుయాజమాన్యం ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### స్పెషల్ దర్శనం వసతి కల్పించాలి

తిరుమల తిరుపతి దేవస్థాన దర్శనం కొరకు ఆంధ్ర, తెలంగాణ అనే బేధాభిప్రాయం లేకుండా అందరికీ అనుకూలంగా దర్శనం లభించే విధంగా ప్రత్యేక కలియుగ దైవం అనుకూలంగా ప్రత్యేక స్పెషల్ దర్శనం వసతి ఉచితంగా లభించే విధంగా ఇరు ప్రభుత్వాలు కలియుగ ఆరాధ్యదైవందర్శనం అందరికిలభించేలాచర్యలు తీసుకోవాలి.

-సి.లక్ష్మీనారాయణ, కరీంనగర్

### విసుగు పుట్టిస్తున్న విమర్శలు

భారత మాజీ ప్రధాని, భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకుడు అయిన దివంగత అటల్ బిహారీవాజపేయి జన్మించి శత సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన జయంతిని దేశమంతా డిసెంబరు 25 జరుపుకున్నారు. ప్రధాని మోడీ కూడా వాజపేయి గారి మీద పెద్ద వ్యాసం రాసారు. చాలా మందికితెలుసున్నా రాయని కొన్నిసంగతులేమంటే వాజపేయి గారు ఆ రోజుల్లో పార్లమెంటులో ఏమూలనో నుంచొని జాతీయ,అంతర్జాతీయ విషయాల మీదఅనర్గళంగా ప్రసంగిస్తూంటే అప్పటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ విస్మయంతో అమితంగా ఆనందించేవారట. సభలలో నెహ్రూ కళ్ళ వాజపేయి ఎక్కడున్నారో అని వెతికేవట. వాజపేయి భవిష్యత్తు నాయకుడని నెహ్రూ అన్నారట. కానీ ఈసంగతులెవరూ రాసినట్టు లేదు. ఓ సందర్భంలో వాజపేయి గారు ఇందిరాగాంధీ పనితనాన్ని కీర్తించారు. ఏలినవారు,ఏలుతున్నవారు కాంగ్రెసు హయాంలో జరిగిన మంచి పనులను కూడా మెచ్చుకుంటూండాలి. మాటి మాటికీ చేసే విమర్శలు విసుగు పుట్టిస్తున్నాయి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### పనుల్లో వేగం పెంచాలి

కరీంనగర్ నుండి వరంగల్ రహదారి పనులు నత్తనడకన సాగడం కాస్త ఇబ్బందిగా ఉన్నది. రైస్ బౌల్ ఆఫ్ తెలంగాణగా పెరుగాంచిన కరీంనగర్ రహదారి ఇలా సాగడం దురదృష్టకరం అటు చారిత్రకంగా కొండగట్టు వేములవాడ ప్రాంతాలను తనలో ఒంపుకున్న కరీంనగర్ రహదారి చాలా డెవర్సిన్స్ కలిగి ఉండడం పెద్ద పెద్ద వాహనాలు అటు వైపుగా ప్రయాణం చేయాల్సి రావడం ఇబ్బందిగా ఉన్నది. కావున రోడ్‌ను త్వరగా పూర్తి చేసి రహదారి కష్టాలు లేకుండా చూడాలి.

-భారత అవినాష్, జనగామ

### సమయం వృధా చేయకండి

సమయం ఎంతో అమూల్యమైనది. టైంవిలువ తెలిసిన వాళ్ళ శ్రమ, పట్టుదలతో సద్వినియోగం చేసుకొని, ఉన్నతస్థానానికి చేరుకొని ఇతరులకు ఆదర్శనీయులవుతారు. అందుకే నిపుణులు కాలాన్ని వృధా చేయకండి, గడిచిన కాలం తిరిగిరాదు, ఏదో ఒకటి చేస్తూ ఉండండి అని అంటుంటారు. గతాన్ని తలుచుకొని వారుండరు. ఆ తీపిజ్ఞాపకాలతో ఆనందానికి లోనవుతుంటారు. జీవితమంటే సుఖదుఃఖాల సంగమం. అపజయానికి కుంగిపోకుండా విజయానికి తొలిమెట్టుగా భావించాలి.

- ఆర్.వెంకట్, బెంగళూరు

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# డిటెన్షన్‌తో డ్రాపవుట్ల 'టెన్షన్'?

**విద్యార్థులలో తరగతికి తగ్గట్టు సామర్థ్యాలు పొందాలి. అదే సమయంలో దేశవ్యాప్తంగా ఒకే విద్యా విధానం, ఒకే రకమైన బోధన పద్ధతులు, ఒకే రకమైన బోధన అభ్యసనా వాతావరణం, ఒకే రకమైన పరీక్ష విద్యా విధానం, మరీ ముఖ్యంగా పూర్వ ప్రాథమిక, పాఠశాల విద్య, వారి వారి మాతృభాషలోనే ఉండేటట్లు చర్యలు చేపడితే తప్ప తారతమ్యం లేని విద్యావ్యవస్థ, ఏకరూప సమాజం ఏర్పడదు. అలా ఏర్పడాలి అంటే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కచ్చితమైన ఏకరూప విద్యావిధా నాన్ని అమలుపరచుటకు చర్యలు చేపట్టాలి. అప్పుడే అత్యంత జ్ఞానాత్మకమైన సమాజం ఏర్పడుతుంది.**

తరిగోపుల నారాయణ స్వామి

ప్రాథమిక విద్యకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో 5, 8 తరగతులకు నో డిటెన్షన్ పాలసీని రద్దుచేసింది. దీనిప్రకారం ఈ రెండు తరగతులకు చెందిన విద్యార్థులపై తరగతులకు వెళ్లేందుకు తప్పనిసరిగా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు పరీక్షల్లో పాస్ అయినా, ఫెయిల్ అయినా, హాజరుశాతంతో విద్యాహక్కు చట్టం ప్రకారం పై తరగతులకు పంపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం సాధారణ పరీక్షల్లో విద్యార్థి అనుత్తీర్ణులైతే, మళ్లీ పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తారు. పరీక్షల ఫలితాలు వెలువడే తేదీకి రెండు నెలల్లోపే మళ్లీ పరీక్ష పెడతారు. ఒకవేళ రెండోసారి రాసే పరీక్షల్లోనూ అనుత్తీర్ణులైతే, వారు 5, 8 తరగతులే మళ్లీ చదవాల్సి ఉంటుంది. ఈ సమయంలో విద్యార్థి, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు మార్గదర్శకం చేయాలి. మదింపులో వివిధస్థాయిలో గుర్తించిన అభ్యసన అంతరాలకు అనుగుణంగా, ప్రత్యేక బోధన అందించాలి. ఈ విద్యార్థుల పురోగతిని ప్రత్యేకంగా పర్యవేక్షించాలి. పిల్లలకు నిర్వహించే పరీక్ష, పునఃపరీక్షలు వారి సమగ్రాభివృద్ధి సాధించేందుకు సామర్థ్య ఆధారంగా ఉండాలి. జ్ఞాపకశక్తి, విధానపరమైన నైపుణ్యాలపై ఆధారపడి ఉండకూడదు. అయితే, ప్రాథమికోన్నత విద్య పూర్తయ్యేవరకు, ఏ విద్యార్థినీ బహిష్కరించరాదని కేంద్రంస్పష్టం చేసింది. ప్రాథమిక విద్య రాష్ట్ర జాబితాలోని అంశమైనందునా, ఈ విషయంలో ఆయా రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం ప్రభుత్వ పరిధిలోని దాదాపు 3వేల కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక పాఠశాలలకు ఇది వర్తిస్తుంది. ఇప్పటికే ఢిల్లీ సహా,16 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలితప్రాంతాలు 5, 8 తరగతుల్లో నో డిటెన్షన్‌విధానాన్ని రద్దు చేశాయి. ఈ అంశాన్ని మరి తెలుగు రాష్ట్రాలుఅమలు చేస్తాయా లేదా అనే అంశం ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఈఅంశం మీద భిన్నఅభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది ఈ విధానాన్ని అమలుపరచుట వలన, పిల్లలలో తరగతికి సంబంధించిన స్థాయి సామర్థ్యాలు మెరుగుపడతాయని అభిప్రాయపడుతున్నారు. మరికొందరు ఈ విధానం వలన, డ్రాప్ అవుట్ సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది అని, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మనం ఈ విధానాన్ని అవలోకనం చేసుకుంటే, ప్రాథమిక విద్యారంగంలో ఉన్నటువంటి తారతమ్యాలను గురించి మాట్లాడుకోవాలి. ముఖ్యంగా ఈ విధానం ఇదివరకే 16 రాష్ట్రాలలో అమలవుతున్నది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలోనూ ఒకే విద్యావిధానం ఉండాలి. అదే సమయంలో ప్రాథమిక విద్యలోకి ప్రవేశించే ముందు, పూర్వ ప్రాథమిక విద్యావిధానం కూడా ఒకే విధంగా ఉండాలి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో పూర్వప్రాథమిక విద్యావిధానం, ప్రభుత్వ రంగంలో కంటే ప్రైవేట్ రంగంలో మెరుగుగా ఉన్నదని మనం చెప్పవచ్చు. ప్రభుత్వ రంగంలో ఉన్నటువంటి పూర్వ ప్రాథమిక విద్యావిధానం, ఆ పాఠశాలలో ఉన్న విద్యార్థులతో పాటు అనేక రకమైన ఇతర బోధనేతర కార్యక్రమాలు పూర్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేసే కార్యకర్తలకు ఇవ్వడంవలన, శిశు విద్య కేంద్రీకృత విధానం పటిష్టంగా లేదు. అదే సమయంలో ప్రైవేటు రంగంలో నర్సరీ,ఎల్కేజీ ,యూకేజీ ఇలా భిన్నంగా వర్గీకరించి ,శిశు కేంద్రీకృత పూర్వ ప్రాథమిక విద్యావిధానం పటిష్టంగా ఉన్నది. ఇలా వ్యత్యాసాలు ఉండటం వలన ఒకే తరగతులు



చదివే విద్యార్థులు, భిన్న సామర్థ్యాలు కలిగి ఉంటారు కనుక ఇలాంటి పరిస్థితుల్లో డిటెన్షన్ విధానం అమలుపరిస్తే ఫలితాలు భిన్నంగా ఉంటాయి. ఈ డిటెన్షన్ విధానాన్ని అమలుపరచాలంటే, ముందుగా దేశవ్యాప్తంగా, అన్ని రాష్ట్రాలలోనూ, పూర్వప్రాథమిక, ప్రాథమిక విద్యా విధానం కచ్చితంగా ఒకే విధంగాఉండాలి. అదే సమయంలో, విద్యార్థులు పాఠశాలలో ప్రవేశించే వయస్సు కూడా కచ్చితంగా ఒకే విధానం ఉండాలి. ఈ విద్యావిధానం అంతా మాతృభాషలోనే ఉండాలి. సంవత్సరం చివరిలో పరీక్షలు నిర్వహించే కన్నా, ప్రతిమూడు మాసాలకు ఒకసారి, అంతర్గతంగా వారి సామర్థ్యాలను అంచనావేసి, వీటి ఆధారంగానే వారిని, పై తరగతిలోకి ప్రవేశింప చేయాలి. అదేసమయంలో, ఈ వయసులో ఉన్న విద్యార్థులకు అంతర్గతంగా బహుళ సామర్థ్యాలు దాగి ఉంటాయి. కనుక ఆ సామర్థ్యాలను కేవలం రాత పూర్వకంగానే కాకుండా, మౌఖికంగా కూడా అంచనా వేయాలి. భవిష్యత్తులో అన్ని సామర్థ్యాలు అందుకోగలరు అనే భావన ఉన్న విద్యార్థులను, డిటెన్షన్ చేయకుండా, పై తరగతులకు పంపాలి. డి టెన్షన్ చేయుట వలన విద్యార్థి, తన కన్న తక్కువ వయసు ఉన్న విద్యార్థి సమూహంలో కూర్చోనుటకు ఆత్మనున్యతా భావనతో ఉండవచ్చు. అప్పుడు ఆ విద్యార్థి పాఠశాల సమూహంలో ఉండకుండా, బయట ఉండే అవకాశం ఉంటుంది. ఈ సమస్యను అధిగమించాలి అంటే ఇలాంటి విద్యార్థుల కొరకు ప్రత్యేక పాఠశాలను ప్రవేశపెట్టి, ఇలాంటి విద్యార్థులలో దాగి ఉన్న బహుళ సామర్థ్యాలను వెలికి తీయుటకొరకు, ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులను నియమించాలి. అదే సమయంలోఇలాంటి విద్యార్థులు వేటిమీద ఆపేక్ష ఉన్నది అనేది గుర్తించి ,వారి ఆపేక్ష అనుగుణంగా ప్రోత్సహించాలి. డి టెన్షన్ విధానాన్ని పకడ్బందీగా అమలుపరచాలి అంటే దేశవ్యాప్తంగా పూర్వ ప్రాథమిక విద్య, పాఠశాల విద్య కచ్చితంగా ఒకే రంగంలో మాత్రమే ఉండాలి. అంతేకాకుండా మాతృభాషలోనే ఉండాలి అంటే ప్రైవేట్ రంగంలో నిషేధించాలి. అప్పుడే విద్యార్థుల్లో వ్యత్యాసం లేకుండా సామర్థ్యాలను అంచనా వేయుటసాధ్యమవుతుంది. ఫలితాలు కూడా కచ్చితంగా ఉంటాయి. అలాగే డి టెన్షన్ విధానాన్ని అమలుపరిచే రాష్ట్రాలు కావచ్చు లేదా దేశం కావచ్చు, డ్రాప్ అవుట్స్ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. కొన్ని సంవత్సరాల క్రితం, దేశవ్యాప్తంగా,అన్ని రాష్ట్రాల్లోని ఈ విధానం ఉన్నది. కానీ ఈ విధానం వలన, డ్రాప్‌అవుట్స్ విద్యార్థుల సంఖ్య, ప్రతి సంవత్సరం పెరుగుట వలన అనేకమంది విద్యావేత్తలు,మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు అభిప్రాయం మూలంగా, కొన్ని సంవత్సరాల క్రితం ,ఈ విధానాన్ని రద్దు చేయడం జరిగినది. మరల ఇన్నాళ్లకు, డి టెన్షన్ విధానాన్ని అమలుపరచడం వలన గతంలో జరిగినటువంటి డ్రాపోర్ట్స్ పెరిగే అవకాశం లేకుండా చూడాలి. కొన్ని ప్రత్యేక సంస్థలు 5,8వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ ఫలితాల వలన విద్యార్థులలో ఆయా తరగతి సామర్థ్యాలు ఎక్కువమంది విద్యార్థులు పొందలేకపోవుట వలన, ఈ విధానాన్ని తీసుకొస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగినది. ఈ విధానం అమలు పరచడంవలన, తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులలో జవాబుదారీతనం పెరుగుతుంది అని కొంతమంది విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనప్పటికీ విద్యార్థులలో తరగతికి తగ్గట్టు సామర్థ్యాలు పొందాలి. అదే సమయంలో దేశవ్యాప్తంగా ఒకే విద్యా విధానం, ఒకే రకమైన బోధన పద్ధతులు, ఒకే రకమైన బోధన అభ్యసనా వాతావరణం, ఒకే రకమైన పరీక్ష విద్యా విధానం, మరీ ముఖ్యంగా పూర్వ ప్రాథమిక, పాఠశాల విద్య,వారి వారి మాతృభాషలోనే ఉండేటట్లు చర్యలు చేపడితే తప్ప తారతమ్యం లేని విద్యావ్యవస్థ, ఏకరూప సమాజం ఏర్పడదు. అలా ఏర్పడాలి అంటే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కచ్చితమైన ఏకరూప విద్యావిధానాన్ని అమలుపరచుటకు చర్యలు చేపట్టాలి. అప్పుడే అత్యంత జ్ఞానాత్మకమైన సమాజం ఏర్పడుతుంది. •

# మానవాళిని ముంచెత్తుతున్న అంటువ్యాధుల విపత్తులు!


బి.మధుపాళి

కోవిడ్19 మహా విపత్తు ప్రపంచ మానవాళికి కఠినమైన గుణపాఠం నేర్పింది. చైనాలో బయట పడిన కరోనా వైరస్ గంటల్లో ప్రపంచాన్ని కమ్మేసింది. అంటువ్యాధులకు దేశ సరిహద్దులు తెలియవు, వయోపరిమితులను సహితం లెక్క చేయవు. పిల్లలను, మహిళలను సహితం వదిలి పెట్టడం లేదు. ఎనిమిది బిలియన్లకు పైగా ప్రపంచ జనాభా ఇంట్లో కూర్చొని గజగజ వణికిపోయింది. కరోనా వైరస్ అంటువ్యాధి లక్షల ప్రాణాలను బలి తీసుకుంది. కరోనా విపత్తు నేర్పిన పాఠాన్ని విశ్లేషించిన ఐరాస 27 డిసెంబర్ 2000రోజున నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అంటువ్యాధుల కట్టడి,ఆరోగ్య సంరక్షణ పద్దతులు,వ్యాధి నిర్ధారణ, చికిత్స విధానాలు లాంటి అంశాలను చర్చించడానికి ప్రతియేటా 27 డిసెంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా"అంతర్జాతీయ అంటువ్యాధుల సంసిద్ధత దినం లేదా ఇంట ర్నేషనల్ డే ఆఫ్ ఎపిడెమిక్ ప్రిపేర్డ్‌నెస్"ను పాటించారని నిర్ణయించింది. గతంలో కలరా, ఎబోలా,మీసిల్స్,మలేరియా, హెచ్‌ఐవి ఎయిడ్స్,పోలియో, క్షయ లాంటి వ్యాధులు ప్రపంచ జనాభాను తీవ్రంగా వణికించాయి. అంటువ్యాధులు, మహమ్మారి మహా విపత్తులు నేడు ప్రపంచాన్ని కుదిపేస్తున్నాయి, రానున్న రోజుల్లో తీవ్ర ప్రభావాన్ని చూపనున్నాయని వింటున్నాం. అంటువ్యాధులు ఎగిసి పడినప్పుడు వాటి కట్టడి మార్గాలు, నిర్ధారణ పద్ధతులు, సమర్థవంతమైన పర్యవేక్షణ, సత్వర వైద్య చికిత్సలులాంటి అంశాలను అవగాహన పరచడానికి అంతర్జాతీయ అంటు వ్యాధుల సంసిద్ధత దినం నిర్వహించడం 2000 తర్వాత ఆనవాయితీగా మారింది. ముసురుకుంటున్న అంటువ్యాధులను కట్టడి చేయడానికి అంతర్జాతీయ సంస్థలు, ప్రజారోగ్య వ్యవస్థలు, పౌర సమాజం, ప్రతివ్యక్తి సంసిద్ధంగా, సంఘీభావంతో ఉంటూ సమైక్యంగా పోరాడవలసి ఉందని తెలుసుకోవాలి. అంటువ్యాధులు ప్రబలడంతో దేశాల సామాజిక, ఆర్థిక అభివృద్ధులు దీర్ఘకాలికంగా చితికిపోవడం జరుగుతున్నది. అంతర్జాతీయ స్థాయి నుంచి కుటుంబం వరకు అందరూ అంటువ్యాధుల నిర్మూలనకు కృషిచేయాలి. అంటువ్యాధుల జననం, విస్తరించడం, తీవ్ర ప్రభావాలను చూపడం బహుముఖీన కోణంలో అర్థం చేసుకోవాలి. పర్యావరణ విధ్వంసం, జీవవైవిధ్యతకు విఘాతం కలిగించడం మానవులకు సంబంధించిన అంటువ్యాధుల్లో 60 నుంచి75 శాతం వరకు జునోటిక్ (జంతువుల నుంచి సంక్రమించే వ్యాధులు) వ్యాధులుగా గుర్తించారు. అంటువ్యాధుల వ్యాప్తి మనిషి,పర్యావరణం,జంతువుల మధ్య సంబంధాన్ని రుజువు చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్త సహకారం కేంద్రంగా 'వన్ హెల్త్ అప్రోచ్' ద్వారా దేశసరిహద్దులను దాటి సమైక్యంగా వ్యాధికారక సూక్ష్మజీవులపై యుద్ధం ప్రకటించాల్సి ఉన్నది. మానవాళి శ్రేయస్సే లక్ష్యంగా సురక్షిత నీరు,శక్తి వనరులు, ఆహారం, వాతావరణ మార్పులు లాంటి అంశాల్లో బహుముఖీనస్థాయిలో సానుకూల చర్యలుతీసుకోవాలి. పర్యావరణ వ్యవస్థలను విధ్వంసం చేయడం, అక్రమ వన్య ప్రాణుల వ్యాపారాలు, సాదు జంతువుల పెంపకాల్లో అవలక్షణాలు, మానవాళి అనాలోచిత జీవన విధానాలు లాంటివి అంటువ్యాధులు రెచ్చిపోవడానికి కారణంఅవుతున్నాయి. వాతావరణ ప్రతికూల మార్పులు, జీవవైవిధ్య నష్టాలను కట్టడి చేయడానికి సుస్థిర వ్యవసాయపద్ధతులు, వన్యప్రాణులతో సంబంధాలు, సాదు జంతువుల సంరక్షణలు, నేలఎడారీకరణ సమస్యలు,వ్యవసాయోత్పత్తుల అమ్మకాల్లో ప్రతిబంధకాలు,ఆహార ఉత్పత్తుల వినియోగ అవలక్షణాలు, వ్యాధికారక పరాన్న జీవులు లాంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సరైన ముందడుగు వేస్తేనే అంటువ్యాధులపై యుద్ధంలో మనిషి విజేత కాగలడని తెలుసుకొని బతుకులు కొనసాగించాలి. •

# టమాటా సాగు ఎవరికి లాభదాయకం?

యేచన్ చంద్ర శేఖర్

సంపన్నుల నుండి సామాన్యుల వరకు దాదాపు ప్రతి రోజు వినియోగించే కూరగాయలలో టమాటా ఒకటి. టమాటా సాగులో భారతదేశం ప్రపంచంలోనే రెండవ స్థానంలో ఉంది. మన దేశంలో బంగాళాదుంపలు, ఉల్లి పాయలు తరువాత టమాటాలు అతి ముఖ్యమైన పంట. గుజరాత్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, తమిళనాడు, ఒడిషా, పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో టమాటా సాగు చేస్తున్నారు. భారతదేశంలో గత సంవత్సరం టమాటా ఉత్పత్తి మొత్తం 204.25 లక్షల టన్నులు కాగా, 2,744.32 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో ఆంధ్రప్రదేశ్ భారతదేశంలోనే అతిపెద్ద టమాటాఉత్పత్తి రాష్ట్రంగా అవతరించింది. నిన్న మొన్నటి వరకు చుక్కల్ని తాకిన టమాటా ధర ఒక్కసారిగా పడిపోయింది. సెప్టెంబర్, అక్టోబర్‌లో కురిసిన భారీ వర్షాలతో పంటలు దెబ్బతిని ధరలు అమాంతం పెరిగితే ఇప్పుడు కొనేవాళ్ళ లేక పారబోయాల్సివస్తోంది. డిమాండ్,సరఫరాలో అంతరం, వర్షపాతం, ఉత్పత్తి కాలానుగుణ చీడపీడల వల్ల దిగుబడి తక్కువగా ఉండటం, రాబడి తక్కువగా ఉండటం వల్ల రైతులు టమాటా సాగుకు విముఖంగా ఉండడం లాంటి కారణాల వలన ధరలలో హెచ్చుతగ్గులు సంభవిస్తుంటాయి. దీనితోపాటు దేశవ్యాప్తంగా విస్తరించిన టమాటా సాగు జూన్ నుండి ఆగస్టు, అక్టోబర్ నుండి నవంబర్ లాంటి నెలల్లో మందకొడిగా ఉండడం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతుంది. టమాటా అధికంగా సాగు చేసే ప్రాంతాలలో భారీ వర్షాలు సరఫరాలో తీవ్ర అంతరాయం కారణంగా, ఆగష్టు 2023లో హోల్‌సేల్ మార్కెట్‌లో కిలో రూ.160 ఉన్న టమాటా ధరలు రూ.220కు పెరగడంతో రిటైల్ మార్కెట్లో కిలోధర రూ.280కు చేరడంతో మధ్య తరగతితో పాటు అల్పాదాయ అట్టడుగు వర్గాల ప్రజలు విలవిలలాడిపోయారు. సరఫరా తగ్గి డిమాండ్ పెరిగినప్పుడు, పండుగలు శుభకార్యాల సమయాలలో దళారులు, మధ్యవర్తులు జోక్యం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతోంది. గతేడాది పరిస్థితి ఇలా ఉంటే, ఈ యేడాది అక్టోబర్ మొదటి వారంలో అకాల వర్షాలు,కొన్ని ప్రాంతాలలో టమాటా పంటలపై వైరస్ దాడి కారణంగా సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడి కేవలం ఒక వారంలోనే నాసిక్‌లోని వ్యవసాయ మార్కెట్‌లో 20కిలోల టమాటా రూ.1,500 నుంచి రూ.1,600 పలుకడంతో నాగ్‌పూర్ వంటి నగరాల్లో కిలోకు రూ.100 నుండి రూ.120 వరకు రిటైల్ ధరపలికింది. సెప్టెంబర్ చివరి వారం నుండి పక్షం రోజులపాటు విపరీతంగా కురిసిన వర్షాల వల్ల కేవలం నాలుగో వంతు పంట మాత్రమే చేతికందడంతో ధర వారంలో రెండింతలైంది. అయితే నిన్న మొన్నటి వరకు చుక్కల్ని తాకిన టమాటా ధరలు మళ్లీ ఒక్కసారిగా పడిపోయాయి. సెప్టెంబర్, అక్టోబర్‌లో కురిసిన భారీ వర్షాలతో పంటలు దెబ్బతిని ధరలు అమాంతం పెరిగితే ఇప్పుడు కొనేవాళ్ళ



లేక పారబోయాల్సివస్తోంది. తెలుగు రాష్ట్రాలలో నిన్న మొన్నటి వరకు రూ.70 నుండి రూ.100 రుపాయలకు చేరువైన కిలో టమాటాను ఇప్పుడు వ్యవసాయ మార్కెట్లలో కనీసం రుపాయి ధరకి కూడా కొనడం లేదు. మూడునెలల క్రితం అకాల వర్షాలతో పంటలు నష్టపోవడంతో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు ప్రధానంగా కర్నూలు, మదనపల్లి మార్కెట్ల నుంచి పెద్ద ఎత్తున సరఫరా అయ్యే టమాటాలో అంతరాయం ఏర్పడి ధరలు అమాంతం పెరిగాయి. అయితే సాధారణ పరిస్థితి నెలకొని డిసెంబర్‌లో కొత్త పంట చేతికి వచ్చేసరికి ధరలుఒక్కసారిగా పడిపోయాయి. టమాటా,ఉల్లి పాయలు, బంగాళాదుంపల పంటలకు ప్రత్యేకమైన పంట కాలం ఉండటంతో ఇవి పంటల లభ్యత ఆధారంగా ధరల హెచ్చుతగ్గులను సృష్టిస్తాయి. ఈ పంటల సాగు ఎక్కువ భాగం కొన్ని రాష్ట్రాల్లోనే కేంద్రీకృతమై ఉన్నందున ఈ ప్రాంతాల్లో ఆయా కాలంలో వచ్చే దిగుబడి, మార్కెట్ అంశాలు లేదా వాతావరణంలో సంభవించే మార్పులు దేశవ్యాప్తంగా ధరలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. అనిశ్చిత రుతుపవనాలు, తెగుళ్ల లేదా వ్యాధుల వలన పంట దిగుబడి తగ్గడంతో అది ఉత్పత్తి చక్రం అనిశ్చితికి దారి తీసి గణనీయంగా ధర అస్థిరతకు కారణమవుతుంది. ప్రత్యేకంగా టమాటా పాడైపోయే స్వభావం, పరిమిత నిల్వ సామర్థ్యాలు మౌలికసదుపాయాల లేమికూడా ధరల హెచ్చు తగ్గులను తీవ్రతరం చేస్తాయి. వీటన్నిటికి తోడు డిమాండ్ సరఫరాలో అంతరం కూడాధరల హెచ్చుతగ్గులపై ప్రభావం చూపుతాయి. టమాటా ధరలలో అధిక అస్థిరత రైతులకు ఆదాయంలో అనిశ్చితికి దారితీస్తుంది. పంట చేతికి వచ్చిన సందర్భాలలో కుడా ఆ తర్వాత ధరలు భారీగా పతనమైతే మంచి దిగుబడి వచ్చినా రైతులు నష్టపోయే అవకాశం ఉంటుంది. దీని పర్యవసానంగా ఇది తరువాతి సీజన్‌లో ఈ పంటలను వేయకుండా రైతులను నిరుత్సాహపరుస్తుంది. ఇక్కడ చక్రీయ ద్విగ్విషయం (సైక్లికల్ ఫినామినా) గురించి వివరంగా చెప్పాలంటే, 2021లో తమ దిగుబడులకు ధర తక్కువ పలకడం వల్ల రైతులు టమాటోలను తక్కువ విస్తీర్ణంలో నాటి సోయా,పత్తి మొక్కజొన్న వంటి ఇతరపంటల వైపు మళ్లారు. దీని చక్రీయ ప్రభావం సీజన్‌లో ధరల అస్థిరతకు తరువాతి నెలల్లో సరఫరా కొరత కారణంగా అధిక ధరలకు దారితీసింది. మార్కెట్, వాతావరణ పరిస్థితులకు కూడా రైతులు నష్టపోతుంటారు. ఈ అనిశ్చితి వారిని తీవ్ర మనోవేదనకు గురిచేస్తుంది, ప్రత్యేకించి చిన్న సన్నకారు రైతులు ఆర్థికఒడిదొడుకులను తట్టుకునే పరిమిత సామర్థ్యం కలిగి ఉంటారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండి, టమాటాకు మంచి డిమాండ్ ఉంటుందన్న ఆశాభావంతో రైతులు వారివారి ఆర్థిక స్థోమత మేరకు విస్తారంగా నట్లు వేసి అధిక దిగుబడి సాధించిన సందర్భాలలో కూడా మార్కెట్లో అధిక సరఫరా కారణంగా ధరలు ఒక్కసారిగా పడిపోతాయి. ఈపరిస్థితులలో రైతులు తమ శ్రమ ఫలించి మంచి దిగుబడి వచ్చినప్పటికీ, మంచి లాభాలు అటుంచి గిట్టుబాటు ధర కూడా దక్కకపోవడంతో హతాశులవుతారు. నివారించేందుకు దేశవ్యాప్తంగా శీతలగిడ్డంగుల (కోల్డ్‌స్టోరేజీ) మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడం, సరఫరాను స్థిరీకరించేందుకు,వృధాను తగ్గించేందుకు పంట ఉత్పాదకతను పెంచడం,పంట వైఫల్యాలు/నష్టాల వల్లఉత్పన్నమయ్యే అనిశ్చితి కారణంగా వ్యవసాయదారులను ఆర్థిక నష్టాల నుండి రక్షించే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని విస్తృతంగా అమలు చేయడం, దళారుల ప్రమేయాన్ని వీలైనంత మేర తగ్గించి ప్రభుత్వ వ్యవస్థలు మధ్యవర్తిగా వ్యవహరించడం లాంటి చర్యల ద్వారా వినియోగదారుల ప్రయోజనాలను కాపాడడమే కాకుండా రైతులకు ఆహారం మరియు ఆర్థిక భద్రత కల్పించడం సాధ్యమవుతుంది. •

27-12Pg5.qxd:27-12Pg5.qxd 1/1/02 7:22 AM Page 1



# 'ఇండియా'లో కాంగ్రెస్ వద్దు




## కూటమినుంచి తొలగించాల్సిందేనని డిమాండ్ చేసిన ఢిల్లీ సిఎం అతీశి, ఎంపి సంజయ్ సింగ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 26 :** ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీల మధ్య విభేదాలు తారస్థాయికి చేరాయి. రానున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తు ల్లేకుండా పోటీచేస్తామని ఎవరికివారే ప్రకటించుకున్న సంగతి తెలిసిందే. అయితే ఇపుడు ఆప్ మరో అడుగు ముందుకేసి ఇండియా కూటమి నుంచి ఈ శతాధిక వర్షపార్టీని తప్పించాలన్న డిమాండ్ కూటమి ముందుపెట్టింది. గురువారం ఆప్ నాయకులు మీడియా సమావేశం పెట్టిమరీ కాంగ్రెస్ పట్ల తమకున్న అసంతృప్తిని వ్యక్తం చేసారు. అంతేకాకుండా తీవ్రనిరసన కూడా తెలిపారు. బిజెపితో కుమ్మకవుతోందని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌కు హానిచేసే కార్యాచరణనే అవలంభిస్తోందని ఆరోపించారు. దీనిపై తాము ఇండియా బ్లాక్‌లోని ఇతర కూటమి పార్టీల నాయకులను కూడా కలిసి సంప్రదింపులు జరపనున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయంపై ఇరువైపులా ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలుచేసుకుంటున్నారు. దీనితో ఇపుడు విపక్ష కూటమి మరింత నిర్వీర్యం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఢిల్లీ సిఎం అతిశిమోర్లేనా, రాజ్యసభ ఎంపి ఆమ్ ఆద్మీపార్టీ సంజయ్‌సింగ్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చర్యలు ఇండియా కూటమి ఐక్యతను దెబ్బతీసేవిధంగా ఉన్నాయని అన్నారు. హర్యానా ఎన్నికల్లో తాము కాంగ్రెస్ పార్టీపై చిన్నపాటి విమర్శను కూడా చేయలేదని అయినా కూడా కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ బిజెపి ఇచ్చిన స్క్రిప్ట్‌నే చదువుతున్నదని అన్నారు. బహుశా ఆ పార్టీ అభ్యర్థుల జాబితా బిజెపి ఆఫీసులో ఖరారయినట్లుందని సంజయ్‌సింగ్ ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు అజయ్ మాకెన్; సందీప్‌దీక్షిత్‌లు ఆప్‌ను టార్గెట్‌చేస్తూ బిజెపిని పక్కనపెట్టి తమపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఇదంతా బిజెపికి లబ్దిచేకూర్చేందుకేనని అన్నారు. అజయ్‌మాకెన్ అన్ని పరిధులు అతిక్రమించారని, అరవింద్ కేజ్రీవాల్‌ను దేశవ్యతిరేకిగా వెల్లడించడం ఇందుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీతరపున ప్రచారం చేసుకోవాల్సిందిపోయి కేజ్రీవాల్‌పై ఎఫ్ఐఆర్‌లున్నాయని, ప్రచారంచేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకూ ఏ ఒక్క బిజెపి నాయకుడిపైనా ఒక్క ఎఫ్ఐఆర్‌కూడా దాఖలుచేయలేక పోయిందని అన్నారు. కూటమిలోని ఇతర పార్టీలన్నింటినీకలిసి కాంగ్రెస్‌ను ఈ కూటమినుంచి తొలగించాలనే కోరతామన్నారు. ఇక సిఎం అతిశి కూడా ఇదే ప్రకటన చేసారు. కాంగ్రెస్ పార్టీ ఆప్‌ను తక్కువచేసి చూపించాలన్న తహతహలో అన్ని పరిధులు దాటుతోందని ఆరోపించారు. సందీప్‌దీక్షిత్, ఫర్హద్‌సూరి వంటి వారు బిజెపికి మద్దతిస్తున్నారని ఇలాంటి కుట్రలు ఇండియా కూటమికి ఏవిధంగా లబ్దిచేకూరుస్తాయని అన్నారు. అందువల్లనే కూటమి నుంచి కాంగ్రెస్‌ను బహిష్కరించాలని కోరారు. ఢిల్లీ అసెంబ్లీకి రానున్న ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగనున్న సంగతి తెలిసిందే. పార్లమెంటు శీతాకాల సమావేశాలనుంచి కూడా ఇండియా కూటమి నాయకత్వం మార్పు తప్పదన్న ప్రచారం జరుగుతోంది. ఆర్జేడి చీఫ్ లాలూప్రసాద్ అయితే మమతా బెనర్జీ నాయకత్వ బాధ్యతలు తీసుకోవాలని కోరారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీ 12 పాయింట్లతోకూడిన శ్వేతపత్రాన్ని విడుదలచేస్తూ ఆమ్ ఆద్మీపార్టీ, బిజెపిలను విమర్శించింది. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలు విస్మరించాయని, రాజధానిలోని కీలక సమస్యలను దాటవేస్తున్నాయని ఆరోపించింది. మౌకా మౌకా హర్‌బార్ ధోకా పేరిట విడుదలచేసిన ఈ 12 పాయింట్లలో కాలుష్యనగరంగా మార్చివేసారని, పౌర సౌకర్యాలు దెబ్బతిన్నాయని, విద్య, హెల్త్‌కర్, శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు. సీనియర్ సిటిజన్లకు పింఛన్లు విస్మరించారని, మురికివాడల్లో కూల్చివేతలు ముమ్మరంచేసారని, ఇంటిసమస్య ఢిల్లీలో తీవ్రం అయిందని, ఆర్థికంగా వెనుకబడిన వారికి స్కూళలో సీట్ల కేటాయింపు రిజర్వేషన్ ఇవ్వలేదని, ఆసుపత్రుల్లో సిబ్బందికొరత, మౌలిక వనరులలేమి యాజమాన్యం అవకతవకలు మెండుగా ఉన్నాయన్నారు. యమునా నదిజలాలు రోజురోజుకూ కలుషితం అయిపోతున్నాయని విషజలాలుగా మారిపోయాయని కాంగ్రెస్ ఆరోపించింది. ఆప్ బిజెపిలు ప్రజాభద్రతను విస్మరించాయని వ్యర్థాలను అరికట్టలేకపోతున్నాయని, క్రైమ్‌రేటును పెంచేసాయని అన్నారు. కాంగ్రెస్ జాతీయ కోశాధికారి ఎంపి అజయ్ మాకెన్ మాట్లాడుతూ కేజ్రీవాల్ అవినీతి యంత్రాంగం పూర్తిగా విఫలం అయిందని అన్నారు. కొవిడ్19 మహమ్మారికాలంలో పూర్తిగా విఫలం అయిందని జన్‌లోక్‌పాల్ ఇప్పటికీ అమలుచేయలేకపోయిందన్నారు. 3652 రోజుల తర్వాతకూడా ఈ బిల్లు ఇప్పటికీ అమలులోకి రాలేదని, ఇది వారిచ్చిన ఎన్నికల హామీయేనని అన్నారు. అధికారంలో ఉన్న పంజాబ్‌లో కూడా జన్‌లోక్‌పాల్‌ను అమలుచేయలేకపోయారని, కొవిడ్‌కాలంలో ప్రజలు చనిపోతుంటే కేజ్రీవాల్ విలాసవంతమైన భవనంకోసం కోట్లు వ్యయంచేసారని, 11 ఏళ్ల తర్వాతకూడా ఢిల్లీలో రేషన్‌కార్డులు జారీచేయలేదని గుర్తుచేసారు. ప్రచారప్రకటనలపై భారీ వ్యయంచేసి ప్రభుత్వ నిధులు దుబారాచేస్తున్నారని అన్నారు.

# సిఎం పదవి ఆఫర్ వచ్చినా వద్దన్నాను!



### బాలివుడ్ నటుడు సోనూసూద్

**ముంబయి, డిసెంబరు 26:** బాలివుడ్ నటుడు సోనూసూద్ తనజీవితంలో ఎదురయిన కీలక ఘట్టాలనువివరించారు. రాజకీయాల్లో ఉన్నత పదవులు చేపట్టే అవకాశాలు వచ్చాయని, అయితే వాటిని తానే వద్దనుకున్నట్లు తెలిపారు. వాటిలో ఇఎం పదవికూడా ఉందని వద్దనడానికి తనకు కారణాలు కూడా ఉన్నాయన్నారు. దేశంలోనే మంచిపేరున్న కొందరు సిఎం బాధ్యతలు చేపట్టాలి అంటూ నాకు అవకాశం ఇచ్చారు. కానీ దాన్ని తిరస్కరించా. దీనితో డిప్యూటి సిఎం రాజ్యసభ ఆఫర్లుకూడా ఇచ్చారు. రాజకీయాల్లో ఉంటే దేనికోసంమనం పోరాడాల్సిన అవసరం లేదని అన్నారు. అయితే వారిచ్చిన అవకాశాలు స్వీకరించలేక పోయానని సోనూసూద్ వెల్లడించారు. డబ్బు సంపాదించడం కోసం లేదా అధికారాల కోసం చాలామంది రాజకీయాల్లోకి వస్తుంటారని, వాటిపట్ల తనకు ఆసక్తిలేదన్నారు. ప్రజాసేవ చేయడానికి అయితే ప్రస్తుతం నేను అదేపనిచేస్తున్నానిన అన్నారు.

ఎవరికైనా స్వయంగానే సాయం అందిస్తున్నానని, దానిగురించి ఎవరినీ అడగడం లేదని, ప్రస్తుతం స్వేచ్ఛగా జీవిస్తున్నట్లు తెలిపారు. సాయం విషయంలోకూడా అలాగే ఉంటున్నట్లు చెప్పారు. రాజకీయ నాయకుడిగా మారితో జవాబుదారితనంతో వ్యవహరించాలి. అది తనను మరింత భయపెడుతుందని సోనూసూద్ అన్నారు. ప్రజాదరణ ఉన్నవారే జీవితంలో ఎదగడంప్రారంభిస్తారని, నిజానికి ఎత్తయిన ప్రదేశాల్లో ఆక్సిజన్ ఉండదన్నారు. మనం ఎత్తుకు ఎదగాలని కోరుకుంటామని కానీ ఎంతకాలం ఉంటామన్నదే ముఖ్యమని అన్నారు. కొవిడ్ సమయంలో వలస కార్మికులకు సోనూసూద్ చేసిన సేవ గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు.

# 12 మంది భార్యలు 102మంది సంతానం

### 578 మంది మనుమలు, మనుమరాళ్లు

### తూర్పు ఉగాండాలో ఒక వ్యక్తి వసుదైక కుటుంబం



**కంపాలా, డిసెంబరు 26:** ప్రపంచంలోని అనేక దేశాలు సంతానోత్పత్తి క్షీణిస్తుండటంతో కుటుంబనియంత్రణ వ్యవస్థను సడలించి పిల్లల్ని కనాలని ప్రోత్సహిస్తున్నాయి. వృద్ధుల జనాభా పెరుగుతూ యువజనాభా తగ్గుతోందన్న వాదన పెరుగుతోంది. కొన్ని దేశాలయితే జనాభా పెరిగిపోయి సమస్యలు తెచ్చుకుంటున్నాయి. ఈక్రమంలో ఉగాండాలో ఒక తండ్రి అయితే ఏకంగా 102 మంది పిల్లల్ని కన్నాడు. ఆతనికి 12 మంది భార్యలు. ఇక మనుమల జనాభా అయితే 570 మందివరకూ ఉన్నట్లు తేలింది. తూర్పు ఉగాండాలోని ముకిజా గ్రామానికి చెందిన మూసా హసహ్యా కసేరాకు 578 మంది మనుమలున్నారు. మూసాకు ఇపుడు 70 ఏళ్ల వయసు ఉంది. భారీ కుటుంబాన్ని పోషించేందుకు అనేక సవాళ్లు కూడా ఎదుర్కొన్నాడు. పరిమిత వనరులు, ఆకలి మంటలు ఎక్కువ ఉన్న దేశంలో వీరందరిని పోషించడం ఒకింత కష్టమే అయినా భరించానని మూసా చెపుతున్నాడు. అందరినీ గుర్తుపెట్టు కునేందుకువీలుగా ఒక పుస్తకం పెట్టుకుని వారందరిపేర్లను రిజిస్టరు చేసుకున్నాడు. మొదటి భార్యను 1972లో పెళ్లిచేసుకున్నాడు. ఆనాడు వారికి 17 ఏళ్ల వయసులోనే మొదటి సంతానం పుట్టింది. నాసోదరుడు, బంధువులు, స్నేహితులకు కూడా ఎక్కువమందిని పెళ్లిచేసుకుని మరింతగా సంతానాన్ని కనాలని, మన కుటుంబ వారసత్వం పెరగాలని కోరేవాడినని హసహ్యా తెలిపాడు. బాల్యవివాహాలను 1995లోనే ఉగాండా నిషేధించింది. అయితే బహుభార్యా త్వాన్ని మాత్రం అనుమతించింది. 10 నుంచి 50 ఏళ్లవయసున్న వారు సుమారు 102 మంది పిల్లలున్నారు. ఆయన చిన్నభార్య వయసు ఇపుడు 35 ఏళ్లు. కొన్నిసార్లు తన భార్యలను కూడా గుర్తించలేదు. నాపిల్లల్ని అడిగి తెలుసుకుంటానని చెపుతున్నాడు. ఆతడి కొడుకుల్లో ఒకడయిన షాబాన్ మాగినో స్కూలు టీచర్‌గా ఉన్నాడు. ఆతడే మొత్తం కుటుంబ వ్యవహారాలను చూస్తుంటాడు.

# మహా కుంభ్‌మేళాకు 40కోట్లమంది భక్తులు

### అధికారుల ముందస్తు అంచనాలతో ఏర్పాట్లు



**లక్నోడిసెంబరు 2:** ప్రయాగరాజ్‌లో జరిగే కుంభ్‌మేళాలో ఈసారి పవిత్రగంగా స్నానంచేసేందుకు లక్షలకొద్దీయాత్రీకులు వస్తారని యుపి ప్రభుత్వం ఏర్పాట్లుచేస్తోంది. గతంలోవలే కాకుండా ఈసారి కుంభ్‌మేళాకు 40కోట్లమందికిపైగా యాత్రీకులు వస్తారని ప్రభుత్వం అచనావేస్తోంది. అమెరికా, కెనడా దేశాల జనాభాకంటే ఎక్కువమంది ఈసారి కుంభ్‌మేళాకు రాగలరని అంచనా. ఆరువారాలపాటు సాగే కుంభ్‌మేళా ప్రపంచస్థాయిలో ఆధ్యాత్మిక వైభవాన్ని చాటిచెప్పే అతిపెద్ద పండుగలా కొనసాగుతుంది. కొన్ని శతాబ్దాల చరిత్ర ఉన్న ఈ కుంభ్‌మేళాకు పుణ్యస్నానాలు ఆచరించేందుకు మరీ ముఖ్యంగా యాత్రీకులు వస్తుంటారు. 12 ఏళ్లకోసారి వచ్చే ఆ పవిత్ర కుంభ్‌మేళాలో గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే సంగమ ప్రాంతంలో పుణ్యస్నానం ఆచరించడం ఎంతో పుణ్యం అని భక్తులు భావిస్తారు. ఈసారి జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26వరకూ ఈ కుంభ్‌మేళా జరుగుతుంది. కుంభ్‌మేళా ఏర్పాట్లు అంటే ప్రత్యేకించి ఒక దేశం నిర్మించడమేనని కొత్తదేశంగా ఆవిర్భవించడమేనని నిపుణులు చెపుతున్నారు. రోడ్లు, లైటింగ్, హౌసింగ్, సీవరేజి సౌకర్యాలు ఎంతోకీలకంగా ఉండాలని చెపుతున్నారు. సాలీనా జరిగే మక్కా యాత్రకు 1.8 మిలియన్లమంది ముస్లిలు పాల్గొంటుంటారు. సౌదీలోని మక్కాకు ఈసంఖ్యకు మించి యాత్రకువెళ్లారు. ఇప్పటివరకూ 1.50 లక్షల మరుగుదొడ్లు నిర్మించారు. 68వేలకుపైగా లెడ్‌లైటింగ్ స్తంభాలు ఏర్పాటయ్యాయి. సామూహిక వంటశాలలు ఏర్పాటు అయ్యాయి. ఒకేసారి 50వేలమందికి సరిపడే వంటను చేస్తారు. నగరం మొత్తం ప్రధానిమోడీ, సీఎం యోగి ఆదిత్యనాథ్‌లతో ఉన్న కుంభ్‌మేళా పోస్టర్లే దర్శనమిస్తున్నాయి. హిందూ మతంలో శతాబ్దాల తరబడి వస్తున్న ఆచార సాంప్రదాయాలకు ప్రతీకగా ఈ కుంభ్‌మేళా ఆచరిస్తారు.

ఈ మహాసంగమంలో పుణ్యస్నానం చేస్తే స్వర్గప్రాప్తి సిద్ధిస్తుందని నమ్మకం. తమకు మోక్షం కలుగుతుందని భక్తుల నమ్మకం. జననమరణాలనుంచి తమకు విముక్తి కలుగుతుందని భావిస్తారు. దేవతలు, రాక్షసులు అమృతం కోసం పోటీపడి చిలుకుతుండగా నాలుగు చుక్కల అమృతం భూమిపై పడిందని అందులో ఒకటి ప్రయాగరాజ్‌లో పడిందని పురాణాలు చెపుతున్నాయి. మిగిలినవి హారిద్వార్, నాశిక్, ఉజ్జయినిలో పడినట్లు పురాణాల్లో వివరిస్తున్నారు. అందువల్లనే ఈ ప్రాంతాల్లో కుంభ్‌మేళా రొటేషన్ అవుతుందని వేదపండితులు చెపుతున్నారు. ప్రయాగరాజ్‌లో 12 ఏళ్లకోసారి జరిగే ఈకుంభ్‌మేళా అతిపెద్ద కుంభ్‌మేళా అని చెప్పాలి. గత కుంభ్‌మేళాకు 24కోట్లమంది భక్తులు వచ్చారని ఈసారి రెట్టింపు సంఖ్యలో రావచ్చన్న అంచనాలతో ఏర్పాట్లుచేస్తున్నారు.



# బోరుబావిలో చిన్నారి..

### ర్యాట్ హోల్ మైనర్స్‌ను వినియోగిస్తున్న అధికారులు!

**జైపూర్, డిసెంబర్ 26:** రాజస్థాన్‌లో ఓ బోరుబావిలో మూడేళ్ల చిన్నారి పడిపోయింది. ఆ బాలికను బయటకు తీసేందుకు దాదాపు 68 గంటల నుంచి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ర్యాట్ హోల్ మైనర్స్ వినియోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కోట్‌పుత్లీ జిల్లాలో చేతన అనే చిన్నారి పొలంలో ఆడుకుంటూ 700 అడుగుల బోరుబావిలో పడిపోయింది. 150 అడుగుల లోతువద్ద బాలిక చిక్కుకున్నట్లు అధికారులు గుర్తించారు. తొలుత కుటుంబ సభ్యులు ఆ పాపను రక్షించేందుకు యత్నించగా మరింత కిందకు జారుకుంది. ఈ క్రమంలోనే ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు ప్రారంభించారు. పైపుతో బోర్‌లోకి ఆక్సిజన్ పంపిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. క్లిప్‌ల సహాయంతో 30 అడుగులు పైకి లాగినట్లు తెలిపారు. ఇప్పటికే 160అడుగుల గొయ్యి తవ్వాం. ఇక చిన్నారి ఉన్న బోరుబావికి సమాంతంగా రంధ్రం చేయాల్సి ఉంది. అది పైలింగ్ మిషన్‌తో కుదరదు. కాబట్టి మనుషులే తవ్వాల్సి ఉంటుంది. నేడు ఆ చిన్నారిని బయటకు తీస్తాం అని ఎన్‌డిఆర్‌ఎఫ్ అధికారి యోగేష్‌కుమార్ మీనాతెలిపారు. ప్రస్తుతం ర్యాట్ హోల్ మైనర్స్ సాయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

# ఉక్రెయిన్‌తో సంధికి మార్గాలు అగమ్యగోచరం

### యుద్ధం అంత తేలిగ్గా ఆగదు: రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్

**మాస్కో, డిసెంబరు 26:** ఉక్రెయిన్‌తో యుద్ధం తేలిగ్గా ఆపేది లేదని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ గురువారం స్పష్టంచేశారు. రష్యా, పొరుగుదేశాల్లో సుదీర్ఘకాలం శాంతి నెలకొనేలా చట్టబద్ధమైన ఒప్పందాన్ని మాస్కో కోరుకుంటోందని పేర్కొన్నారు. ఇప్పట్లో సంధికి మార్గాలు కనిపించడం లేదన్నారు. ఒకవేళ బలహీనమైన ఒప్పందం చేసుకుంటే.. పశ్చిమ దేశాలు మళ్లీ ఉక్రెయిన్‌కు ఆయుధ సరఫరా చేసి బలోపేతం చేస్తాయని రష్యా అనుమానిస్తున్నట్లు తెలిపారు.

'రష్యా భద్రతకు హామీ ఇచ్చే షరతులున్న చట్టపరమైన ఒప్పందం మాకుఅవసరం. ఆ సంధిని ఉల్లంఘించలేని విధంగా దానిని తయారు చేయాలి. అదే సమయంలో మా పొరుగు దేశాల భద్రతను కూడా దృష్టిలో పెట్టుకోవాలి' అని లావ్రోవ్ పేర్కొన్నారు. ఇక ఇటీవల తిరుగుబాటు చోటుచేసుకొన్న సిరియాపై తాజాగా లావ్రోవ్ స్పందిస్తూ.. ఆ దేశ కొత్త పాలకులు మాస్కోతో దీర్ఘకాలం వ్యూహాత్మక సంబంధాలను కోరుకుంటున్నారు. దీనిపై క్రెమ్లిన్ ప్రతినిధి యూరీ ఉష్కోవ్ ఇటీవల మాట్లాడుతూ తాము సిరియా పాలకులతో దౌత్య, సైనిక స్థాయిలో సంప్రదింపులు చేపట్టామని తెలిపారు.

ఇప్పటికే రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణ ఒప్పందంపై అమెరికా కాబోయే అధ్యక్షుడు ట్రంప్‌తో చర్చించేందుకు సానుకూలంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అదే సమయంలో భూభాగాలను వదులుకోవడానికి, కీవ్ నాటోలో చేరడానికి తాము అంగీకరించమని తేల్చి చెప్పిన విషయం తెలిసిందే.

# 'బ్రమ్మపుత్ర'పై భారీ జలవిద్యుత్ ప్రాజెక్టుకు చైనా శ్రీకారం!



### భారత్‌కు వాటర్ బాంబ్

**బీజింగ్, డిసెంబరు 26:** ప్రపంచంలోనే అతిపెద్ద జలవిద్యుత్ డ్యామ్ నిర్మాణానికి డ్రాగన్ దేశం చైనా ఆమోదం తెలిపింది. టిబెట్ తూర్పు అంచులో యార్లంగ్ జంగ్పో నది దిగువ భాగంలో ఈ జలాశయాన్ని నిర్మించనున్నట్లు అక్కడి మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ ప్రాజెక్ట విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 300 బిలియన్ కిలోవాట్ అవర్స్ అని 2020లో ఆ దేశానికి చెందిన పవర్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ అంచనా వేసింది. ప్రస్తుతం చైనాలో ఉన్న అతి పెద్దదైన త్రీగోర్జెస్ డ్యామ్ సామర్థ్యం 88.2 బిలియన్ కిలోవాట్ అవర్స్. అంటే కొత్త జలాశయం సామర్థ్యం దానికి మూడు రెట్లు అధికం.

టిబెట్‌లో జన్మించిన బ్రహ్మపుత్ర నది (దీనిని టిబెట్‌లో యార్లంగ్ జంగ్పోగా పిలుస్తారు) భారత్ గుండా బంగ్లాదేశ్‌లోకి ప్రవహిస్తోంది. మన దేశంలోని ఈశన్య రాష్ట్రాలకు ఇది వరదాయిని. ఈ నదీ జలాల ప్రవాహతీరు, పంపిణీ వంటి అంశాలపై సమాచార మార్పిడి కోసం భారత్-చైనా మధ్య ఒప్పందం ఉంది. వర్షాకాలంలో ఈ నదికి విపరీతంగా వరదలు వస్తుంటాయి. ముఖ్యంగా బంగ్లాదేశ్‌లో అపరనష్టాన్ని కలగజేస్తుంటాయి. ఒప్పందం ప్రకారం మే 15వ తేదీ నుంచి అక్టోబరు 15వ తేదీ వరకు బ్రహ్మపుత్ర జలసంబంధ (హైడ్రాలాజికల్) విషయాన్ని ఎగువనున్న చైనా దిగువనున్న భారత్‌తో పంచుకోవాల్సి ఉంది.

ముఖ్యంగా వరదలొచ్చే అవకాశం ఉన్నప్పుడు నదీ మట్టాల్ని దిగువనున్న దేశాలకు తెలియజేయాలి. కానీ, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన తర్వాత చైనా ఆ సమాచారాన్ని భారత్‌కు సరిగా ఇవ్వడం లేదు. బ్రహ్మపుత్ర నదీ జలాలపై చివరిసారిగా కుదిరిన ఒప్పందం 2023తో ముగిసింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఆ తర్వాత కొత్త ఒప్పందం జరగలేదు. ఈ తరుణంలో ప్రాజెక్టు నిర్మాణానికి చైనా సిద్ధమవడం కలవరపెడుతోంది. ఒకవేళ చైనా ప్రతిపాదిత ప్రాజెక్టను పూర్తి చేస్తే భారత్‌కు పక్కలో బల్లెంలా మారే ప్రమాదం ఉంది. ఎండాకాలంలో బ్రహ్మపుత్ర నీటిని మళ్లించేందుకు బీజింగ్‌కు అవకాశం ఏర్పడుతుంది. ఈ ప్రాజెక్టు భారత్-చైనా సరిహద్దుకు కేవలం 30 కి.మీ. దూరంలోనే ఉంది. అందువల్ల రక్షణ పరంగానూ భారత్‌కు సమస్యలు పొంచి ఉన్నాయి.

# ఆయుధాలు వీడి కొత్త యేడాదిలో ప్రశాంతజీవనం

### కుకీ, మెయితీ తెగలకు బోడో మండలి-చీఫ్ హితవు



**గువాహతి, డిసెంబరు 26:** పొరుగురాష్ట్రంగా ఉన్న మణిపూర్‌లో మారణకాండకు తలపడుతున్న మెయితీ, కుకీ తెగలు తమ ఆయుధాలను ఇప్పటికైనా సమాధిచేసి కొత్తసంవత్సరంలో ప్రశాంతజీవనాన్ని ప్రారంభించాలని అస్సాంలోని బోడోలాండ్ ప్రాదేశిక మండలి బిటిసి చీఫ్ ప్రమోద్ బోరో పిలుపునిచ్చారు. బోడోలాండ్‌లో తెగలవైరం గురించి తనకు పూర్తి అవగాహన ఉన్నదని విద్యార్థినేతగా ఉన్నప్పటినుంచి పూర్తి అవగాహన ఉన్నదని అన్నారు. ఇలాంటి వివాదాలవల్ల రెండు తరాలపై ప్రభావం పడిందని గుర్తు చేసారు. మణిపూర్‌లో ప్రస్తుతం ఉన్న వివాదం రానున్న రెండు భావితరాలకు వ్యాపిస్తుంద న్నారు. బోడోలాండ్ ఉద్యమం రెండు తెగలమధ్య రాజుకున్న చిచ్చు 1996, 2012ల్లో హింసాత్మకమైన అంశం గుర్తుచేసారు. ఈఘర్షణలు నేటికీ మా జీవితాలను రగల్చివేస్తున్నా యని అన్నారు.

మణిపూర్ అయినా మరెక్కడయినా సరే వారి అజెండాను సమీక్షించుకోవా లని, ఘర్షణల ప్రభావం గుర్తుచేసుకోవాలని ప్రజ లపై ఎలాంటి ప్రభావం పడుతుందో చూసుకో వాలని కోరారు. బోడో, ఆదివాసిలపై 1996లో జరిగిన హింసలో 200 మంది చనిపోయారు. రెండు లక్షలమందికి పైగా నిరాశ్రయులయ్యా రన్నారు. 2012లో జరిగిన ఘర్షణలో 100 మందికిపైగా చనిపోగా నాలుగు లక్షలమంది నిరాశ్రయులయ్యారని, బోడోలు, బెంగాలి ముస్లింలమధ్య జరిగిన ఈ ఘర్షణ ఇరువైపులా మారణహోమం సృష్టించింది. ఇపుడు అదే మెయితీలు, కుకీలు కొనసాగిస్తున్నారని, ఇపుడు వారి భవిష్యత్ అజెండాను సమీక్షించుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. హింసకు దూరంగా ఉండాలని, నేటి సమాజంలో ఏ ఒక్కరూ హింసను ఇష్టపడరని ప్రపంచ శాంతి కోసం జరుగుతున్న కృషిలో ఇపుడు ఈ హింసకు తావు లేదని, సానుకూల వాతావరణంలోమన పిల్లలు బతకాలని ఆయన ఆకాంక్షించారు. అసోంలోని ఐదు జిల్లాల పరిధిలో బిటిసి స్వయంప్రతిపత్తి ఉన్న కమిటీగా కొనసాగుతోంది. కాగా ఇపుడు బోడోలాండ్ చీఫ్ చేసిన వ్యాఖ్యలు మైయితీ, కుకీ తెగల్లో చర్చనీయాంశంగా మారాయి.

# బ్యానర్‌లో తప్పుగా భారత్ చిత్రపటం

### కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టిన బిజెపి




**బెంగళూరు, డిసెంబరు 26:** కర్ణాటకలోని బెళగావిలో కాంగ్రెస్ నవ సత్యాగ్రహ బైఠక్ ప్రారంభమైంది. జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే ఆరంభించారు. ఈ సందర్భంగా హస్తం పార్టీ ఏర్పాటు చేసిన బ్యానర్‌ల కారణంగా దుమారం చెలరేగింది. అందులో భారత చిత్రపటాన్ని తప్పుగా చూపడమే అందుకు కారణం. దీంతో కాంగ్రెస్‌పై బిజెపి విమర్శల బాణాలు ఎక్కుపెట్టింది. బ్యానర్‌లోని భారత చిత్రపటంలో జమ్మూకశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలు కనిపించకుండా పోయాయి. కశ్మీర్‌ను పాకిస్తాన్‌లో భాగం చేసేలా చిత్రపటాన్ని వక్రీకరించింది. దీన్ని ప్రదర్శించడం భారత సార్వభౌమాధికార గౌరవానికి భంగం కలిగించడమే అవుతుంది. ఓట్ల బ్యాంకును పెంచుకునేందుకు ఇదంతా చేస్తోంది. నిజంగా ఇది సిగ్గుచేటు! తక్షణమే బ్యానర్లు తొలగించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి అంటూ సిఎం సిద్ధరామయ్యను బిజెపి ఎక్స్ వేదికగా డిమాండ్ చేసింది. గాంధేయ భారత్ పేరుతో కొందరు కాంగ్రెస్ వ్యక్తులు దేశ చిత్రపటాన్ని వక్రీకరించారు.

స్వార్థం, బుజ్జగింపు రాజకీయ కోసం కాంగ్రెస్ ఎలాంటి పని చేయడానికైనా సిద్ధంగా ఉంటుందనడానికి ఈ బ్యానర్లే నిదర్శనం. భారత ఐక్యత, సమగ్రతను కాపాడతామంటూ ప్రమాణం చేసిన కాంగ్రెస్ నేతలు వాటిని ఉల్లంఘించడం ఆందోళనకరం. చిత్రపటంలో కొన్ని ప్రాంతాలను తొలగించేందుకు కారణం ఏంటి? ఇది ఆ పార్టీ కుట్రలో భాగమా? అని బిజెపి నేత సుధాంశు త్రివేది ప్రశ్నించారు. దేశాన్ని అస్థిర పరిచేందుకు యూఎస్ పెట్టుబడిదారు జార్జ్ సోరోస్‌తో కాంగ్రెస్ చేతులు కలిపిందని తీవ్ర ఆరోపణలు చేశారు. దీనిపై స్పందించిన హస్తం పార్టీ ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలను ఖండించింది. ఆ బ్యానర్లను తమ పార్టీ అధికారంగా పెట్టింది కాదని ఎవరో అనుచరులు పెట్టి ఉండవచ్చునని పేర్కొంది.

# అసద్ భార్యకు ప్రాణాంతక కేన్సర్

**డమాస్కస్, డిసెంబరు 26:** అధికారానికి దూరం అయిన సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ దేశాన్ని వీడి కుటుంబంతోసహా రష్యాలో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. అయితే ఆయన వ్యక్తిగత జీవిత రహస్యాలు కూడా ఇపుడు బయటపడుతున్నాయి. అసద్ సతీమణి అస్మా ప్రాణాంతక క్యాన్సర్‌తో పోరాడుతున్నట్లు ఒక అంతర్జాతీయ మీడియా కథనం వచ్చింది. లుకేమియాతో బాధపడుతున్న అస్మా ప్రస్తుతం ఐసొలేషన్‌లో ఉంటూ చికిత్స పొందుతున్నారని టెలిగ్రాఫ్ కథనం వెల్లడించింది. ఆమెపరిస్థితి విషమంగానే ఉన్నట్లు తెలిపింది. ఆస్మాకు ఈ వ్యాధి ఉన్నట్లు గత మేలోనే కేన్సర్‌వ్యాధి బారినపడినట్లు వెల్లడి అయింది. 2019లో ఆమె రొమ్ము కేన్సర్‌ను జయించారు. ఏడాదిపాటు చికిత్సతీసుకుని బయటపడ్డారు. తర్వాత కొన్నేళ్లకే ఆమె బ్లడ్‌కేన్సర్ బారిన పడటం గమనార్హం. లండన్‌లోని సిరియన్ తల్లితండ్రులకు జన్మించిన అస్మా అక్కడే పెరిగారు. కంప్యూటర్ సైన్స్ అభ్యసించిన ఆమె కొంతకాలంపాటు ఒక ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ రంగంలోపనిచేసారు. ఆ తర్వాత 2000వ సంవత్సరంలో తన 25వ ఏట సిరియాకు వచ్చారు. అదే ఏడాది అసద్‌ను వివాహంచేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. తిరుగుబాటుతో ఈనెల8న అసద్ కుటుంబంతో కలిసి రష్యాకు వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. నాటనుంచి ఆయన మాస్కోలోని ఓ రహస్య ప్రాంతంలో శరణార్థిగా ఉంటున్నారు. అయితే రష్యా అధికారులు మాత్రం ఆయనపై ఆంక్షలు విధించినట్లు వార్తలు వచ్చాయి. ఆయన ఆస్తులను స్తంభింపచేసి మాస్కో వదిలివెళ్లవద్దని కూడా ఆంక్షలున్నట్లు వినవస్తోంది. ఈ ఆంక్షలతో విసిగిపోయిన అసద్‌భార్య విడాకులు కోరుతున్నట్లుకూడా ప్రచారంలోకి వచ్చింది. ఇందుకోసం ఆమె కోర్టులో దరఖాస్తుచేసారని వార్తలొచ్చినా వాటిని రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ఖండించింది.


27-12P0g7exHMNWJQE.qxd:27-12P0g7exHMNWJQE.qxd 1/1/02 7:48 AM Page 1



## మన్మోహన్ చిత్రమాలిక







# మాజీ ప్రధాని మన్మోహన్ అస్తమయం

>> ఓపెన్ చేశారు. భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన వ్యక్తిగా, సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వ్యక్తిగా మన్మోహన్‌సింగ్ ఘనత వహించారు, యూపీఏ ప్రభుత్వంలో 2004 నుంచి 2014 వరకు ప్రధానమంత్రిగా సేవలందించారు. 2004 మే 22న ప్రధాని మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన హయాంలో ఆర్థిక పరంగా భారత్ మంచి విజయాలు సాధించింది. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో మన్మోహన్ సింగ్ ఒకరిగా నిలిచారు. 2024 సంవత్సర ప్రారంభంలో రాజ్యసభ నుంచి పదవీ విరమణ చేశారు. 33 సంవత్సరాల పాటు ఎగువ సభలో తన రాజకీయ ప్రస్థానాన్ని ముగించారు. అస్సాం నుంచి ఎగువ సభలో ఐదు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించారు. 2019లో రాజస్థాన్‌కు మారారు. ఆగస్టు 20 నుంచి 2024 ఏప్రిల్ 3 వరకు రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యునిగా పనిచేశారు. పార్లమెంట్‌లో పెద్ద నోట్ల రద్దును మన్మోహన్‌సింగ్ వ్యతిరేకించారు. రాజకీయాల్లోకి రాకముందు వివిధ విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్‌గా పనిచేశారు. 1957-59లో ఆర్థిక శాస్త్రంలో సీనియర్ లెక్చరర్‌గా, తర్వాత రీడర్‌గా పనిచేశారు. 1963 నుంచి 65 వరకు పంజాబ్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్‌గా, తర్వాత ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ఇంటర్నేషనల్ ట్రేడ్‌లో ప్రొఫెసర్‌గా చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో గౌరవ ప్రొఫెసర్‌గా పనిచేశారు. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ చైర్మన్ వంటి బాధ్యతలు నిర్వహించారు. మన్మోహన్‌సింగ్ హయాంలోనే ఉపాధి హామీ, ఆర్‌టిఐ చట్టం వచ్చింది. 1998-2004 మధ్య రాజ్యసభలో విపక్ష నేతగా ఉన్నారు. 1993, 94లో ఉత్తమ ఆర్థికమంత్రిగా యూరోమనీ అవార్డు అందుకున్నారు. 2010లో ఆయనను వరల్డ్ స్టేట్స్‌మన్ అవార్డు వరించింది. ప్రపంచ ప్రఖ్యాత ఫోర్బ్స్ మ్యాగజైన్ అత్యంత శక్తిమంతుల జాబితాలో మన్మోహన్ కు స్థానం లభించడం విశేషం. తన సుదీర్ఘమైన కెరీర్లో ప్రణాళిక సంఘం డిప్యూటీ చైర్మన్ గానూ సేవలు అందించారు. 2017లో ఆయన ఇందిరాగాంధీ బహుమతి అందుకున్నారు. మన్మోహన్ సింగ్ కు భార్య గురుశరణ్ కౌర్, ముగ్గురు కుమార్తెలు (ఉపీందర్, దమన్, అమృత్ సింగ్) ఉన్నారు. కాగా. పలువురు ప్రముఖులు ఎయిమ్స్‌కు చేరుకుని మన్మోహన్‌సింగ్ భౌతిక కాయానికి నివాళి అర్పించారు. బీజేపీ నేత, కేంద్ర మంత్రి జేపీ నడ్డా, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఎయిమ్స్‌కు చేరుకున్నారు.

కర్ణాటకలోని బెలగావిలో జరుగుతున్న సిడబ్ల్యుసి సమావేశాన్ని రద్దు చేసుకుని ఎఐసిసి జాతీయ అధ్యక్షుడు, పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇతర కీలక నేతలంతా ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీలోనే ఉన్న సోనియాగాంధీ మన్మోహన్ సింగ్ భౌతిక కాయాన్ని సందర్శించారు. ప్రముఖుల రాకతో ఎయిమ్స్ ముందు భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విశిష్ట నేతల్లో ఒకరైన మన్మోహన్ కన్నుమూయడం పట్ల దేశం దుఃఖిస్తోంది అంటూ మోదీ ట్వీట్ చేశారు. నిరాడంబరమైన కుటుంబం నుంచి వచ్చి ఎంతో ఎత్తుకు ఎదిగిన మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్తగా పేరు తెచ్చుకున్నారని మోదీ కొనియాడారు. ఆర్థిక మంత్రి సహా, వివిధ హోదాల్లో పనిచేశారని, అనేక ఏళ్లుగా మన దేశ ఆర్థిక రంగంపై ఆయన బలమైన ముద్ర వేశారని కీర్తించారు. పార్లమెంటు సభ్యుడిగా, ఏదైనా అంశంలో జోక్యం చేసుకున్నారంటే అందులో ఎంతో వివేకంతో కూడిన ఆలోచన ఉండేదని మోదీ వివరించారు. ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు మన ప్రధానిగా ఆయన విస్తృతమైన కృషి చేశారని కొనియాడారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో తాను గుజరాత్ సీఎంగా ఉన్నానని, ఆ సమయంలో తనతో క్రమం తప్పకుండా మాట్లాడేవారని మోదీ గుర్తుచేసుకున్నారు. పాలనకు సంబంధించి అనేక అంశాలపై తాము మాట్లాడుకునేవారమని, ఆయన మాటలో విజ్ఞానం, నడవడికలో వినయం కనిపించేవని తెలిపారు. ఈ విషాద సమయలో ఆయన కుటుంబానికి, శ్రేయోభిలాషులకు, సన్నిహితులకు, అసంఖ్యాక అభిమానులకు సంతాపం తెలియజేసుకుంటున్నానని మోదీ తన ట్వీట్ లో పేర్కొన్నారు. మన్మోహన్‌సింగ్ పట్ల పలువురు కేంద్ర మంత్రులు సంతాపం తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంతాపాలు తెలిపారు.

### తెలంగాణలో ముగిసిన ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ పర్యటన ఢిల్లీకి పయనం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 26: తెలంగాణలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పర్యటన గురువారంతో ముగిసింది. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్, ఉపరాష్ట్రపతి సతీమణి సుదేశ్ ధన్కర్‌లకు శంషా బాద్ అంతార్జతీయ విమనాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ప్రోటోకాల్ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంక ట్రావు, రాష్ట్ర డిజిపి జితేందర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ తదితరులు ఉపరాష్ట్రపతికి వీడ్కోలు పలికారు.

## మిస్టరీ వీడని ఎస్ఐ, కానిస్టేబుల్, ఆపరేటర్ల ఆత్మహత్యలు

### ముగ్గురి మృతదేహాలు పోస్టుమార్టానికి తరలింపు

**భిక్కనూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త :** కామారెడ్డి జిల్లా అడ్లూరు ఎల్లారెడ్డి చెరువులో ఎస్ఐ, మహిళా కానిస్టేబుల్, ఆపరేటర్‌లు ఆత్మహత్య చేసుకున్న ఘటన మిస్టరీ వీడకపోవడంతో పోలీసులకు సవాల్‌గా మారింది. గురువారం ఉదయం భిక్కనూరు పోలీసు స్టేసన్ ఎస్ఐ సాయికుమార్ మృతదేహాన్ని వెలికితీసారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో బీబీపేట మహిళా కానిస్టేబుల్ శృతి, సింగిల్ విండో సొసైటీలో ఆపరేటర్‌గా పనిచేస్తున్న నిఖిల్ మృతదేహాలను వెలికితీసిన విషయం తెలిసిందే. శృతి బుధవారం సాయంత్రం తన సోదరుడికి ఫోన్ చేసి బందోబస్తు విషయంలో తనకు చాలా ఇబ్బందిగా ఉందని కన్నీళ్లు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఆమె రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో సెల్‌ఫోన్ సిగ్నల్స్ ట్రాక్ చేసి చెరువు వద్ద ఉన్నట్లు గుర్తించారు. అక్కడే ఎస్ఐ కారు కూడా ఉండటంతో గాలించి ముగ్గురి మృతదేహాలను వెలికితీసారు. ఎస్పీ సింధూశర్మ ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. పోస్టుమార్టు నివేదిక వస్తేనే గాని పూర్తి వివరాలు చెప్పలేమని ఆమె అన్నారు. సిసి ఫుటేజీలను పరిశీలించడం ద్వారా మరికొంత సమాచారాన్ని రాబట్టే ప్రయత్నం చేస్తున్నట్లు ఆమె చెప్పారు కాగా ఎస్ఐ సాయికుమార్, శృతి ఒకే కారులో అక్కడికి వచ్చినట్లు కొన్ని ఆధారాలు లభించాయి. నిఖిల్ విడిగా వచ్చినట్లు తెలుస్తోంది. శృతి, నిఖిల్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఇవి ఆత్మహత్యలు కావని హత్యలని ఆరోపిస్తున్నారు. కాగా భిక్కనూరు చెక్‌పోస్టు వద్ద ఎస్ఐ సాయికుమార్ తన కారులో వెళుతున్న దృశ్యాలు రికార్డు అయ్యాయి. వీటిని పోలీసులు సేకరించారు, ఈ మార్గంలో ఉన్న మరికొన్ని సిసి కెమెరాల నుంచి దృశ్యాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. వివేహేతర సంబంధాల వల్లే ఈ ఘటన జరిగిందన్న ఆరోపణల వస్తున్నాయి. ప్రస్తుతం భివక్కనూరులో పనిచేస్తున్న ఎస్ఐ సాయికుమార్ రెండేళ్ల క్రితం బీబీపేటలో పనిచేసే సమయంలో అక్కడే కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శృతితో పరిచయం ఏర్పడింది. అప్పట్లో వీరు సన్నిహితంగా మెలిగేవారని తెలుస్తోంది. శృతికి అప్పటికే వివాహం కాగా కుటుంబ తగాదాలతో ఆమె విడాకులు తీసుకుని ఒంటరిగా జీవనం సాగిస్తోంది. ఇటీవల కాలంలో బీబీపేట సింగిల్ విండో సొసైటీలో ఆపరేటర్‌గా పనిచేస్తున్న నిఖిల్‌తో పరిచయం ఏర్పడిందని తెలుస్తోంది. కాగా బీబీపేటలో ఎస్ఐగా పనిచేస్తున్న సమయంలో సాయికుమార్‌ను పెళ్లి చేసుకోవాలని శృతి వత్తిడి చేసినట్లు తెలుస్తోంది. ఆ తరువాత ఎస్ఐ బదిలీ కావడంతో వీరిద్దరి మధ్య దూరం పెరిగింది. అప్పటి నుంచి వారి మధ్య అంతగా సంబంధాలు లేవని సన్నిహితులు చెబుతున్నారు. తాడ్వాయికి చెందిన శృతి బీబీపేటలో ఒంటరిగా ఉంటోంది. అయితే ఆమె ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని సోదరుడు పేర్కొంటున్నారు. విధినిర్వహణలో ఇబ్బందులు ఉంటే ఆమె ఉండే గదిలోనే ఆత్మహత్య చేసుకునేదని, చెరువు వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలుస్తోంది. అయితే వీరు మృతి చెందడానికి ముందు ఎస్ఐ సాయికుమార్ నుంచి శృతికి ఫోన్ కాల్ వచ్చినట్లు రికార్డు అయ్యింది. ఆ సమయంలో వారిద్దరి మధ్య జరిగిన సంభాషణ ఏమిటన్న అంశంపై పోలీసులు దృష్టి సారించారు. ఎస్ఐ, మహిళా కానిస్టేబల్, ఆపరేటర్‌లు రాత్రి సమయంలో చెరువు వద్దకు ఎందుకు వెళ్లారన్నది కూడా ప్రస్తుతం అనుమానస్పదంగా ఉంది. ఇద్దరిని హత్య చేసి మరొకరు ఆత్మహత్య చేసుకుని ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.



పోలీసుల మొహరింపుతో నిర్మానుష్యంగా మారిన లగచర్ల రోడ్లు

## లగచర్లలో పోలీసుల మొహరింపు

### బయటకురాని జనం..

**దుద్యాల, డిసెంబరు 26, ప్రభాతవార్త:** మండలంలో గురువారం వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి తదితరులు పర్యటించారు. మండలంలోని లగచర్ల గ్రామంలో గత నెల 11న ఫార్మా కంపెనీ కోసం భూసేకరణకు వచ్చిన కలెక్టర్, ఇతర అధికారులపై దాడి జరిగిన సంఘటన అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా ఇండస్ట్రియల్ క్యారీడార్ కోసం భూసేకరణ చేయనున్న బాధిత గ్రామాలలో పోలీసులను భారీగా మోహరించారు. లగచర్ల, రోటిబండ తండా, పుల్చర్లకుంట తండా, హకీంపేట్ గ్రామాలలో పోలీసులను భారీగా మోహరించారు. దీంతో ఈ గ్రామాలలో జనం భయాందోళన గురై ఇళ్ల నుండి బయటకు రాలేదు. తండాలలో, లగచర్ల కూడలిలో జనం లేక రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపించాయి.

## శీతాకాలంలోనూ పెరిగిన కరెంట్ డిమాండ్

### గత యేడాది కంటే భారీగా పెరిగిన వినియోగం

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త :** తెలంగాణలో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయి, శీతలగాలులు వీస్తున్నా అందుకు తగినట్లుగా విద్యుత్ వినియోగం తగ్గాల్సింది పోయి పెరుగుతుండటం విద్యుత్ శాఖ అధికారుల్లో కలవరానికి గురి చేస్తోంది. ఈ నెల 19 నుండి గరిష్ట స్థాయిలో 257 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. గత ఏడాది ఇదే సమయంలో రోజు వారి వినియోగం 217 మిలియన్ యూనిట్లే ఉంది.

ఈ నెల 20వ తేదీన 14009 మెగావాట్లు ఉండగా, గత ఏడాది ఇదే రోజున 12126 మెగావాట్లు వినియోగం జరిగినట్లు విద్యుత్ శాఖ రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఒక్క గ్రేటర్ హైదరబాద్‌లోనే అదనంగా 200 మెగావాట్ల విద్యుత్ వినియోగం పెరుగుదల చోటు చేసుకుంది. గత వారం రోజులుగా రాష్ట్రంలో నమోదవుతున్న కరెంటు వినియోగం తీరుతెన్నులను పరిశీలిస్తే ఈ నెల 20వ తేదీన 14009 మెగావాట్లు (257.977 మిలియన్ యూనిట్లు) కరెంట్ వినియోగం జరగ్గా, గత ఏడాది ఇదే రోజున 12126 మెగావాట్లు (218.453 మిలియన్ యూనిట్లు) డిమాండ్ నమోదైంది.

అలాగే 21వ తేదీన 13839 మెగావాట్లు (257.63 మిలియన్ యూనిట్లు) ఉండగా, గత 12143 మెగావాట్లు (218.178 మిలియన్ యూనిట్లు), ఈ నెల 22వ తేదీన 13217 మెగావాట్లు (249.144 మిలియన్ యూనిట్లు), గత ఏడాది అదే రోజున 12093 మెగావాట్లు (215.638 మిలియన్ యూనిట్లు), ఈ నెల 23వ తేదీన 13768 మెగావాట్లు (256.847 మిలియన్ యూనిట్లు)కుగాను, గత నెల అదే రోజున 12047 మెగావాట్లు (218.55 మిలియన్ యూనిట్లు), ఈ నెల 24వ తేదీన 13976 మెగావాట్లు (257.569 మిలియన్ యూనిట్లు), గత నెల ఇదే రోజున 11880 మెగావాట్లు (217.696 మిలియన్ యూనిట్లు), ఈ నెల 25వ తేదీన 12981 మెగావాట్లు (233.117 మిలియన్ యూనిట్ల) మేర రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ వినియోగం జరగ్గా, గత ఏడాది ఇదే రోజున 12165 మెగావాట్లు (220.326 మిలియన్ యూనిట్లు) చొప్పున డిమాండ్ చోటు చేసుకుంది. కాగా రాష్ట్రంలో గృహ జ్యోతి పధకం కింద దాదాపు 50 లక్షల గృహాలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న నేపథ్యంలో కరెంటు వినియోగం ఇప్పటికే దాదాపు 10 శాతం పెరుగుదల నమోదైంది. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా రోజువారి కరెంటు వినియోగం పెరుగడంతో రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు కొనుగోళ్లను పెంచాయి.

## నా వల్ల తప్పు జరిగితే హోంగార్డుకైనా సారీ చెబుతా: సివి ఆనంద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 26:** సంధ్య థియేటర్ ఘటనకు నేషనల్ మీడియా సంస్థలు మద్దతిస్తున్నట్టుగా ఉందని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఇటీవల అసహనం వెలిబుచ్చారు. అయితే తన వ్యాఖ్యల పట్ల సర్వత్రా విమర్శలు రావడంతో ఆయన క్షమాపణ చెప్పారు. దీనిపై ఓ నెటిజన్ స్పందిస్తూ.. చేసిన తప్పును అంగీకరించడం గొప్ప విషయమని, అదే మిమ్మల్ని ప్రత్యేకమైన వ్యక్తిగా నిలబెట్టిందంటూ సీవీ ఆనంద్ ను ఉద్దేశించి ట్వీట్ చేశారు. నరేశ్ అనే వ్యక్తి చేసిన ఆ ట్వీట్‌ను సీవీ ఆనంద్ రీట్వీట్ చేస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎప్పుడైనా నేను తప్పు చేశానని భావిస్తే నా హోంగార్డుకైనా సరే క్షమాపణ చెప్పేందుకు వెనుకాడను. ఈ గుణం నాలో చిన్నప్పటి నుంచి ఉంది. బహుశా క్రికెట్ ఆడడం వల్ల వచ్చి ఉంటుంది. క్రికెట్ ఆడడం అనేది నన్ను మెరుగైన వ్యక్తిగా మలిచింది. నా అహాన్ని వదిలేయడం ద్వారా నేను అందరిలో ఒకడిగా ఉండాలనుకుంటాను. ఓ వ్యక్తిని పరిపూర్ణ మానవుడిగా మలిచేందుకు జట్టుగా ఆడే క్రీడలు చాలా ముఖ్యమని భావిస్తాను. కానీ కార్పొరేట్ తరహా విద్యా వ్యవస్థలో ఇటువంటి అవకాశం లేకుండా పోవడం దురదృష్టకరం అని సీవీ ఆనంద్ తన ట్వీట్ లో పేర్కొన్నారు.



## మపుటో జైలు నుంచి 1,500 మంది ఖైదీల పరార్

### ఖైదీల మధ్య ఘర్షణ జరిగి 33 మంది మృతి

**మపుటో, డిసెంబరు 26:** మొజాంబిక్ దేశ రాజధాని మపుటో నగరంలో ఉన్న కీలకమైన జైలులో ఖైదీలమధ్య ఘర్షణ జరిగింది. పరస్పర దాడులతో మొత్తం జైలు గోడలు దూకి 1500మందికిపైగా ఖైదీలు పరారయ్యారు. కాగా ఈఘర్షణల్లో 33 మంది ఖైదీలు చనిపోయారు. పోలీస్ జనరల్ కమాండర్ బెర్నార్డినో రాఫేల్ మాట్లాడుతూ 15 మంది ఖైదీలు మపుటో జైలునుంచి పారిపోయారని వారందరినీ పట్టుకున్నామన్నారు. అక్టోబరునాటి వివాదాస్పద ఎన్నికల తర్వాతనుంచి కూడా మొజాంబిక్‌లో అశాంతి రాజ్యమేలుతోంది. సుదీర్ఘకాలంగా పాలిస్తున్న ఫ్రెలిమో అధికారంలో కొనసాగడాన్ని విపక్ష పార్టీలు వారి మద్దతుదారులు రిగ్గింగ్‌జరిగిందన్న ఆరోపణలతో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. జైలు బయట జరిగిననిరసనలు ఖైదీలమధ్య ఘర్షణకు తావిచ్చిందని జస్టిస్ మంత్రి హెలెనా కిడా టివికి తెలిపారు. దీనితో రానురాను ఘర్షణ అశాంతిపెరిగి ఖైదీలే కొట్టుకున్నారని, ఇదే అదనుగా జైలుగోడలు దాటి ఖైదీలు పరారయ్యారన్నారు. 33 మంది చనిపోగా మరో 15 మంది తీవ్ర గాయాలపాలయినట్లు తెలిపారు. ఖైదీలు జైలు గార్డులవద్ద ఉన్న ఎకె47 తుపాకులు కూడా లాగేసుకుని వారిని బెదిరించి జైలు ద్వారాలు తెరిపించి పారిపోయారని దక్షిణాఫ్రికా బ్రాడ్‌కాస్టింగ్‌కార్పొరేషన్‌ప్రకటించింది. క్రిస్మస్ హాలిడే సాకుగా తీసుకుని ఖైదీలు ఈ దురాగతానికి పాల్పడ్డారు. క్రిస్మస్ కావడంతోజైలులో గార్డులు కూడా సంఖ్యాపరంగా తక్కువగా ఉన్నారు.

## ఆధారాల్లేకుండా ఇవిఎంలను నిందించలేం



### ఎన్సీపి ఎంపి సుప్రియాసూలే కీలక వ్యాఖ్యలు!

**ముంబయి, డిసెంబరు 26:** ఇవిఎంల వ్యవహారంపై ఎన్సీపి ఎంపి సుప్రియా సూలే కీలక వ్యాఖ్యలు చేశారు. ఆధారాల్లేకుండా ఇవిఎంలను నిందించ లేమన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో అవకతవకలపై కొందరు ఆరోపణలు చేస్తున్నారని ఇందులో వాస్తవాలను బయటకు తీసుకొచ్చేలా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తాను నాలుగు సార్లు ఎంపిగా ఎన్నికైనప్పుడు అందులో స్కాం ఉందని ఎలా చెప్పగలను. కాకపోతే, ఓటర్ల జాబితాపై అనేకమంది ప్రశ్నలు లేవనెత్తుతున్నారని అందువల్ల ఇవిఎంలు అయినా, బ్యాలెట్ అయినా పారదర్శకంగా జరిగితే ఎలాంటి సమస్య ఉండదని, ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పారు. ప్రజలు బ్యాలెట్ పేపర్‌ద్వారానే ఎన్నికలు జరగాలని కోరుకుంటే అలాగే చేయాలని, అందుకు ఇబ్బందేంటని సుప్రియా సూలే ప్రశ్నించారు.

## కోళ్లకు వింత వ్యాధి పెద్ద సంఖ్యలో మృతి

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కోళ్లకు వింత వ్యాధి ప్రబలుతోంది. వివిధ ప్రాంతాల్లో కొన్ని నెలలుగా ఈ వింత వ్యాధి బారిన పడి వందలాది కోళ్లు మృతి చెందుతున్నాయి. ప్రధానంగా బాయిలర్ కోళ్లు ఈ వ్యాధికి గురవుతున్నట్లు పలువురు కోళ్ల ఫారం నిర్వహకులు చెబుతున్నారు.

అయితే ఈ కోళ్లు పైకి మాత్రం ఆరోగ్య కరంగా కనిపిస్తున్న ఎందుకు చనిపోతున్నాయనేది అంతుచిక్కడం లేదు. సాధారణంగా వేసవిలో ఉష్ణోగ్రతలు, ఎండ తీవ్రతకు కోళ్లు ఎక్కువగా చనిపోతుండటం సర్వసాధారణంగా జరుగుతుంటాయి. కానీ చలి కాలంలో ఇలా చనిపోవడంతో నిర్వహకుల్లో అయోమయం నెలకొంది. ఈ విధంగా తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాని వివిధ మండలాల్లో బాయిలర్ కోళ్లు కొన్ని నెలలుగా మృతి చెందుతున్నాయి. జిల్లాలోని మంచాల, యాచారం మండలాల్లో బాయిలర్ కోళ్లు గత కొన్ని నెలలుగా వింత వ్యాధి బారిన పడి చనిపోతున్నాయి. ఈ మండలాల్లోని యాచారం, చౌదర్‌పల్లి, కుర్మిద్ద, చిన్నతూండ్ల, మాల్, తమ్మలోనిగూడ గ్రామాల్లోని కోళ్ల పారాల్లో బాయిలర్ కోళ్లు పెద్ద సంఖ్యలో చనిపోతున్నాయి.

మంచాలకు చెందిన శ్రీనాథ్‌రెడ్డి బాయిలర్ కోళ్ల ఫారంలో బుధవారం ఒక్క రోజునే 650 కోళ్లు మరణించాయి. చౌదర్‌పల్లికి చెందిన జంగయ్య షెడ్లులో నెల క్రితం 4 వేల కోళ్లు చనిపోయాయి. కోళ్లు ఆరోగ్యంగానే కనిపిస్తున్నా ఒక్కసారిగా చనిపోతుండడంతో వాటి నిర్వహకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

## 3న కలెక్టరేట్, ఆర్‌డిఒ, ఎంఆర్ఒ కార్యాలయాలు ముట్టడి

**హైదరాబాద్ (సైఫాబాద్,) డిసెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 16 లక్షల 75 వేల మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఫీజుల బకాయిలను, స్కాలర్‌షిప్‌ల బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ జనవరి 3న అన్ని జిల్లాల కలెక్టరేట్‌లు, ఆర్‌డిఓ, ఎంఆర్ఓ కార్యాలయాల ముట్టడి చేపడుతున్నామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఈ మేరకు గురువారం బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ఈ ముట్టడికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు. గత నాలుగు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఫీజుల రీయంబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆనేక సార్లు ధర్నాలు, రాష్ట్ర బంద్‌లు నిర్వహించినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు.


గత మూడు సంవత్సరాలుగా ఫీజుల బకాయిలను చెల్లించడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిందని, ఈ 11 నెలల కాలంలో ప్రభుత్వం 80 వేల కోట్లు అప్పులు తెచ్చిందని, లక్ష కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిందని, కాని బకాయిలు విడుదల చేయకుండా, కాంట్రాక్లర్లుకు మాత్రం బిల్లులు చెల్లిస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. తక్షణమే స్కాలర్‌షిప్‌లకు, ఫీజుల బకాయిలకు 4 వేల కోట్లు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బంద్ చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బిసి నేతలు నీల వెంకటేష్, సి.రాజేందర్, జిల్లపల్లి అంజీ, రాంకోటి, రాందేవ్, డిఎన్‌టి రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మల వీరన్న తదితరులు పాల్గొన్నారు.




సదస్సులో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో వేముల రామకృష్ణ, నీల వెంకటేష్, సి.రాజేందర్ తదితరులు





## మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర సంతాపం తెలియజేశారు. దేశానికి ఆయన ప్రధానిగా, ఒక ఆర్థికవేత్తగా అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు.

### విద్యుత్ ఛార్జీలు పెంపునకు నిరసనగా
## వైసిపి నిరసనలు నేడు

**విశాఖపట్నం, డిసెంబర్, 26, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలనకు నిరసనగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ "వైస్సార్సీపీ పోరుబాట" శుక్రవారం విశాఖలో నిర్వహించనున్నార. విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,మాజీ నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు గురుద్వార్ జంక్షన్ నుంచి పాదయాత్రగా బయలుదేరి ఎన్నారై హాస్పిటల్ లైన్లో ఉన్న ఏపీ ఈపీడీసీఎల్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి కార్యాలయంలో ప్రజలు తరుపున వినతి పత్రం అందజేయనున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాద్,నగర మేయర్ హరివెంకట కుమారి,ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారు.

### విశాఖ తీరంలో 12 మీటర్లు..
## వెనక్కి వెళ్ళిన సముద్రం



**విశాఖపట్నం, డిసెంబర్, 26, ప్రభాతవార్త**

ఈ సంవత్సరం ఏపీలో ఏర్పడిన అల్పపీడనాలు వాతావరణ నిపుణుల అంచనాలకు దొరక్కుండా చక్కర్లు కొడుతున్నాయి. గడిచిన 10 రోజులుగా ఏపీలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. అల్పపీడనాలు వాయుగుండం ప్రభావంతో పది రోజుల కిందట నుంచి సముద్ర కెరటాలు తీరాన్ని ఢీకొంటున్నాయి. దీంతో విశాఖ బీచ్ రోడ్ లోని ఉన్న రక్షణ కూడా చాలా వరకు దెబ్బతింది. సముద్ర కెరటాలు సుమారు 20 మీటర్ల మేర ముందుకు రావడం వల్ల ఈ పరిస్థితి చోటు చేసుకుంది. అయితే గురువారం అకస్మాత్తుగా సముద్రం 12 మీటర్ల వెనక్కి వెళ్ళిపోయింది. దీంతో తీరం వెంబడి ఉన్న ఇసుక తిన్నలన్నీ చాలా రోజుల తర్వాత బయటపడ్డాయి. అల్పపీడనాలు, వాతావరణంలో వస్తున్న అనూహ్య మార్పులు కారణంగా ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటాయని వాతావరణ నిపుణులు తెలియజేస్తున్నారు. సముద్రం వెనక్కి వెళ్ళిందన్న విషయం తెలుసుకుని నగరవాసులు చాలామంది ఆర్కే బీచ్ వద్దకు చేరుకోవడం గమనార్హం.



### గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన
## మత్స్యకారులు

### పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



**విశాఖపట్నం, డిసెంబర్, 26, ప్రభాతవార్త**

సునామీ వచ్చి 20 సంవత్సరాలు ఆయన సందర్భంగా స్థానిక పెదజాలవారి పేటకు చెందిన మత్స్యకారులు గురువారం గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలశాలలో పసుపు, కుంకుమ కలిపిన నీటిని నింపుకొని వాటిని తలపై ఉంచుకుని తమ తమ ఇళ్ల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు పురుషులు బయలుదేరి సముద్ర ఓటుకు చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, వారు తీసుకువచ్చిన నీటిని సముద్రంలో విడిచిపెట్టారు. 2024 డిసెంబర్ 26వ తేదీన విశాఖలో సునామి సృష్టించిన విలయతాండవం ఇంకా కళ్ళ ముందు కదలాడుతూనే ఉంది. ఆ సునామీలో పలువురు మత్స్యకారులు ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబ సభ్యులు గురువారం సముద్ర తీరానికి చేరుకొని మరణించిన వారిని తలచుకుంటూ కన్నీటిపర్యంతమైన దృశ్యాలు పలువురిని కలిచివేశాయి. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పలువురు మచ్చకార నాయకులు పాల్గొన్నారు.





## కోస్తాకు భారీ వర్ష సూచన

- పేజీ 8లో..

### విద్యుత్ ఛార్జీల
## పెంపు తగదు

### ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త: రాష్ట్రంలో పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని విద్యుత్ కార్యాలయాల వద్ద నిరసనలు తెలియజేయునన్నామని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి చెప్పారు. కేవలం 6 నెలలలో గతంలో ఏ ముఖ్యమంత్రి ఇంత ఘోరంగా విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. చంద్రబాబునాయుడు కేవలం 6 నెలల సమయంలో 15,500 కోట్లు విద్యుత్ భారాన్ని ప్రజల

వివరాలు 8లో..





## నూతన సంవత్సర వేడుకలకు మార్గదర్శకాలు

### హోటల్స్, క్లబ్బులు, పబ్బులలో నిబంధనలు పాటించాల్సిందే
### నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి

**విశాఖపట్నం, డిసెంబర్, 26, ప్రభాతవార్త**

ఈ సంవత్సరం నగరంలో జరిగే నూతన సంవత్సర వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి పలు మార్గదర్శకాలు జారీ చేశారు. హెూటల్స్, క్లబ్‌లు, పబ్‌ల నిర్వాహకులు 31వ తేదీ అర్ధరాత్రి వరకు ఈవెంట్స్ నిర్వహించాలనుకుంటే, పోలీసు కమిషనర్ అనుమతి కోసం ముందుగా దరఖాస్తు చేసుకోవాలి. కార్యక్రమ నిర్వాహకులు తమ సంస్థలోని అన్ని ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో, వాహనాలు పార్కింగ్ ఏరియాల్లో కార్డింగ్ రికార్డింగ్తో కూడిన సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. డిసెంబర్ 31, జనవరి ఒకటో తేదీన ( ఎ్ తీ జంక్షన్ వద్ద పోలీస్ టీం ఉంటుంది. కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సి.పి సూచించారు. వినోద కార్యక్రమాలలో అశ్లీలత ఉండకూడదని ఆయన హెచ్చరించారు. ప్రైవేటు రిసార్టు యాజమాన్యాలు 24/7 ఒక సుపర్వైజర్ లేదా గార్డుని స్విమ్మింగ్ పూల్ వద్ద నియమించి, మద్యం మత్తులో ఉన్న ఎవ్వరినీ కూడా స్విమ్మింగ్ పూల్ లోనికి ప్రవేశించకుండా తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.శబ్ద స్థాయిలు 45 డెసిబెల్స్ లేదా దాని కంటే తక్కువగా ఉండాలని నగర్ పోలీస్ కమిషనర్ నిర్దేశించారు. ఈవెంట్ ప్రదేశంలో ఎలాంటి ఆయుధాలను అనుమతించరాదు. ఒకవేళ ఆయుధాలు కలిగి ఉంటే చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమ నిర్వాహకులు ఎలాంటి వ్యక్తికి మాదకద్రవ్యాలు, నార్కోటిక్, సైకోట్రోపిక్ పదార్థాలను ఉపయోగించడానికి అనుమతి ఇవ్వరాదు. నిర్వాహకులు ఈ విషయాన్ని అడ్డుకోవడంలో విఫలమైతే, వారిపై చట్టప్రకారం తగు చర్యలు తీసుకోబడతాయి. డ్రగ్స్ రహస్యంగా అమ్మబడే పార్కింగ్ ప్రాంతాలు, ఇతర ప్రదేశాలపై నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌కు గోల్డ్ అవార్డు

8 లో..



## విశాఖ జూ క్యురేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన మంగమ్మ



**విశాఖపట్నం, డిసెంబర్, 26, ప్రభాతవార్త**

స్థానిక ఎన్ని రకాంతి జూలాజికల్ పార్క్ క్యూరేటరుగా జి మంగమ్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ గా ఉన్న మంగమ్మ ఏడాది అక్టోబర్ 7వ తేదీ నుంచి, ఈ పదవిని పూర్తి అదనపు బాధ్యతలతో నిర్వహిస్తున్నారు. . కాగా మంగమ్మ ను పూర్తిస్థాయిలో జూక్యురేటర్గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు ఆమె బాధ్యతలు స్వీకరించారు.

### జనవరి 31, ఫిబ్రవరి 1,2, తేదీలలో
## అరకు ఉత్సవాలు

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు, డిసెంబర్, 26, ప్రభాతవార్త**

జనవరి 31వ తేదీ నుండి మూడు రోజుల పాటు అరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పర్యాటక మండలి. చైర్మన్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. గురువారం కలెక్టర్ చాంబర్ లో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన పర్యాటక అభివృద్ధి సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, మారేడుమిల్లి ఉత్సవాలు ఫిబ్రవరి 23, 24, 25 తేదీలల్లో మారేడుమిల్లి లో నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అరకు, బొర్రాగుహలును ప్లాస్టిక్ ఫ్రీ డెస్టినేషన్ గా ప్రకటించడం జరిగిందని, అందుకు అనుగుణంగా ఆయా ప్రాంతాలలో చిన్న సైజు నునిడ్ రెండు లీటర్ల వరకు గల ప్లాస్టిక్ నీటి బోటల్స్ ను కూడా నిషేదించడం జరిగిందని స్పష్టం చేసారు. ఆయా ప్రాంతాలను సందర్శించే పర్యాటకులు ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆయా ప్రాంతాలలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగం, కొనడం, అమ్మడం లాంటి వ్యవహారాలు నిషిద్ధమని స్పష్టం చేసారు. ఈ నిబంధనలు జనవరి ఒకటి నుండి అమలులోకి వస్తాయన్నారు. అరకు, మారేడుమిల్లి ఉత్సవాల నిర్వహణకు మూడేసి కోట్ల రూపాయలు మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వానికి నివేదికలు సమర్పించడం జరిగిందని వివరి0చారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఎం.జే అభిషేక్ గౌడ, పాడేరు ఐటిడి ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, డిఆర్ఓ పద్మలత, జిల్లా పర్యాటక అధికారి వి. దాస్ తదితరులు పాల్గొన్నారు.



### కమ్యూనిస్టులు పోరాట స్ఫూర్తిని
## కొనసాగించాలి

### ఘనంగా ప్రారంభమైన సిపిఐ శత వార్షికోత్సవాలు




వివరాలు 8లో..

# విద్యుత్ ఛార్జీల పెంపు తగదు
## ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

(మొదటి పేజీ నుంచి)

మీద మోయలేని భారం ఉంచారని అన్నారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచబోమని నమ్మించి ఓట్లు వేయించుకొని ఈరోజు ప్రజల్ని నిట్ట నిలువుగా మోసం చేశారని కళ్యాణి విమర్శించారు. ఈ 15,500 కోట్ల విద్యుత్ భారం ప్రజలపై మోపడం అనేది చాలా దారుణం. బాబు షఉరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అంటూ ఎన్నికల సమయంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి ఈరోజు బాబు షఉరిటీ బాదుడు గ్యారెంటీ అన్న టైపుగా పరిపాలన సాగిస్తున్నారని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డిని ఓడించి కూటమి నేతలకు ఎందుకు ఓటు వేసామని ప్రజలు బాధపడుతున్న పరిస్థితి వచ్చింది. రాజధాని నిర్మాణం కోసం లక్షల కోట్లు ఖర్చు చేస్తాను అంటున్నారు అందులో 15,500 కోట్లు విద్యుత్ చార్జీలు పెంపు ఖర్చు పెట్టొచ్చు కదా. ప్రజలు నవంబర్లో వచ్చిన విద్యుత్ ఛార్జీలకి డిసెంబర్లో వచ్చిన విద్యుత్ ఛార్జీలకి తేడా చూసి బెంబేలెత్తిపోతున్నారు. శీతాకాలంలోనే విద్యుత్ ఛార్జీలు ఇంత ఎక్కువ ఉంటే వేసవికాలంలో ఇంకా ఎంత విద్యుత్ ఛార్జీలు భారం పడుతుందని వరుదు కళ్యాణి ప్రశ్నించారు.

# కమ్యూనిస్టులు పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి
## ఘనంగా ప్రారంభమైన సిపిఐ శత వార్షికోత్సవాలు



విశాఖపట్నం, డిసెంబర్, 26, ప్రభాతవార్త

కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకొని శత వార్షికోత్సవాల ప్రారంభం సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ పోరాటాల స్ఫూర్తితో భవిష్యత్తులో భారత దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికతత్వం కాపాడేందుకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. సిపిఐ శత వార్షికోత్సవాలు ప్రారంభం సందర్భంగా బీచ్ రోడ్డులోని అల్లూరి సీతారామరాజు విగ్రహం నుంచి ఆర్కే బీచ్ వరకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు గురువారం ఎర్ర కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని తొలుత నినదించిన పార్టీ సిపిఐ అని చెప్పారు. అప్పట్లో యువత, వ్యవసాయ కార్మికులు, అభ్యుదయ రచయితలను కూడగట్టేందుకు ఏఐఎస్ఎఫ్, ఏఐకేఎస్, అభ్యుదయ రచయితల సంఘం, కళాకారుల సంఘాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. బ్రిటిష్ కాలంలోనే కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకునే హక్కును సాధించడంతోపాటు పారిశ్రామిక వివాదాల పరిష్కార చట్టం వంటి పలు చట్టాలను కమ్యూనిస్టు పార్టీ సాధించిందని చెప్పారు. స్వాతంత్రం వచ్చిన తరువాత సోషలిస్ట్ నిర్మాణం వైపు ప్రజలను తీసుకెళ్తూ ప్రభుత్వ రంగ సంస్థల నిర్మాణానికి, బ్యాంకు జాతీయకరణకు కృషి చేసిందని తెలిపారు. నిజాం సంస్థానం, ట్రావెన్కోర్ సంస్థానాల విలీనానికి కమ్యూనిస్టు పార్టీ కృషి చేసిందని నిజాం అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటాన్ని పెద్ద ఎత్తున నిర్వహించిందని తెలిపారు. యూపీఏ ఒకటి ప్రభుత్వం సమయంలో అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ చట్టాలను తీసుకురావడంలో కమ్యూనిస్టు ఉద్యమం కీలక పాత్ర పోషించిందని అన్నారు. ప్రస్తుతం దేశంలో మతోన్మాద శక్తులు దేశాన్ని సనాతన ధర్మం, మెజారిటీ మతం పేరుతో మధ్య యుగాల నాటికి తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్నాయని దీనికి వ్యతిరేకంగా భవిష్యత్తు భారతదేశం కోసం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పోరాటం చేయాలని సూచించారు. సోషలిజం, లౌకికతత్వం పదాలను రాజ్యాంగం నుంచి తొలగించాలని కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారని, దాన్ని సుప్రీంకోర్టు తిప్పికొట్టిందని తెలిపారు. అంబేద్కర్ ని అవమానిస్తూ పార్లమెంట్లో హోం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడారని, దానిపై సమాధానం చెప్పకుండా పార్లమెంటు లో బిజెపి దాడులకు పాల్పడుతోందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు.. ప్రజల మధ్యకు వెళ్లి ఉద్యమాలు నిర్మించి దేశంలో సృష్టించిన సంపదను అందరికీ సమానంగా పంచేందుకు, ప్రజాస్వామ్యాన్ని, లౌకిక తత్వాన్ని కాపాడేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శన అగ్రభాగాన సిపిఐ సీనియర్ నాయకుడు, రాష్ట్ర సమితి సభ్యుడు సీహెచ్ రాఘవేంద్రరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు ఎ జె స్టాలిన్ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు, కార్యవర్గ సభ్యులు జి ఎస్ జె అత్యుతరావు, ఎ విమల, ఎస్ కె రహమాన్, కె సత్యాంజనేయ, జి రాంబాబు, కె సత్యనారాయణ, ఎం మన్మధరావు, ఆర్ శ్రీనివాసరావు, సి ఎన్ క్షేత్రపాల్ రెడ్డి, జె డి నాయుడు, డి ఆదినారాయణ తదితరులతో పాటు పార్టీ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోస్తాకు భారీ వర్ష సూచన

విశాఖపట్నం, డిసెంబర్, 26, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఏపీలో రానున్న మూడు రోజుల్లో దక్షిణ కోస్తాలోని పలు ప్రాంతాల్లోనూ, ఉత్తరకోస్తాలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది. అల్పపీడన ప్రభావంతో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేసింది. కాగా బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం 24 గంటల్లో అల్పపీడనం బలహీనపడే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, మన్యంతో పాటు గుంటూరు విజయవాడ ప్రాంతాలకు భారీ వర్ష సూచన చేసింది వాతావరణ శాఖ. ప్రధాన ఓడ రేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా 'సరిపోదా శనివారం'

ఆరిలోవ, డిసెంబర్, 26 ప్రభాతవార్త

సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ ఆదివారం మరో బ్లాక్‌బస్టర్ మూవీతో వచ్చేస్తోంది . నేచురల్ స్టార్ నాని, ప్రియాంక మోహన్ నటించిన " సరిపోదా శనివారం " సినిమాతో 2024 సంవత్సరానికి ఘనమైన వీడ్కోలు పలికేందుకు సిద్ధమైందని మీడియా ప్రతినిధి తెలిపారు . ఫ్యామిలీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సరిపోదా శనివారం డిసెంబర్ 29 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. తల్లికి ఇచ్చిన మాటకోసం సూర్య (నాని) తన కోపాన్ని వారంలో ఒక్క రోజులు అదుపులో ఉంచుకొని శనివారం మాత్రం తనకు అన్యాయం చేసిన వారిపై పగ తీర్చుకుంటాడు. సోకులపాలెంలో జరిగిన ఒక విషాద ఘటన సిఐ దయా (ఎస్.జె.సూర్య పాత్ర)ని సూర్యకి పరిచయం చేస్తుంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో డివివి దానయ్య నిర్మించిన ఈ సినిమాలో నాని, ప్రియాంక మోహన్ హీరోహీరోయిన్లుగా నటించగా ఎస్.జె.సూర్య, మురళీశర్మ, సాయికుమార్, శుభలేఖ సుధాకర్, శివాజీరాజా, అభిరామి, అదితిబాలన్, అజయ్ ఘోష్, విష్ణు ఓయ్, హర్షవర్ధన్, అజయ్ తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు.

# కేజీహెచ్‌కు విశాఖ పోర్ట్ ట్రస్ట్ రూ.కోటి విరాళం



విశాఖపట్నం, డిసెంబర్, 26, ప్రభాతవార్త

విశాఖ పోర్ట్ ట్రస్ట్ అందించిన కోటి రూపాయలు నిధులతో కేజీహెచ్ క్యాజువాలిటీలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.. ఈ సందర్భంగా ఆ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శివానందతో పాటు ఏడి పియన్ అప్పారావు, మేనేజర్ జవహర్లాల్, చీఫ్ డైటీషన్ రమణమూర్తి, నర్సింగ్ సూపరెంట్ పద్మావతి, ఏపీ యం ఐ డి సి డి ఈ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఆనందపురం, డిసెంబర్, 26, ప్రభాతవార్త



గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు ఆనందపురం పోలీసులు తెలిపారు. ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయపాలెం బస్ స్టాప్ వద్ద ఈ నెల 25 న గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. అతని వయస్సు సుమారు 45 నుంచి 55 సంవత్సరాలు ఉంటుంది. ఈ మేరకు ట్రాఫిక్ పోలీసు కానిస్టేబుల్ 108 అంబులెన్స్ లో కేజీహెచ్ కు చికిత్స కోసం తరలించగా గురువారం మృతి చెందాడు. అతని ఆచూకీ తెలిసినవారు ఆనందపురం పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు.

# ఘనంగా దేవులపల్లి జయంతి



జగదాంబ, డిసెంబర్, 26, ప్రభాతవార్త

నేడు స్థానిక గాయనీ గాయకులతో శ్రీమన్నారాయణ అన్నమయ్య సంస్థ దేవులపల్లి వారి 127 వ జయంతి వేడుకలు ఘనంగా పౌర గ్రంధాలయంలో జరిగాయి లీడర్ దినపత్రిక ఎడిటర్ వి వి రమణమూర్తి, ఇన్స్పెక్టర్ పోలీస్ నారిమణి, కొణతాలరాజు,మాతా స్టూడియో అధినేతలు నాగభూషణ్ మూర్తి , జయ కళానికేతన్ అధ్యక్షులు గాయకులు శ్రీ వెంకటేశ్వరావు, ఎం వి ఆర్ ఈవెంట్స్ ఎం వి ఆర్ నాగేశ్వరరావు సంస్థ ప్రెసిడెంట్ నాగలక్ష్మి కార్యదర్శి వరలక్ష్మి కోశాధికారి రూపవాణి పాలుగొన్నారు.



# గీతం ఐఇఇఇ విద్యార్థి విభాగం ప్రత్యేక కార్యక్రమం

విశాఖపట్నం, డిసెంబర్, 26, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ లోని ఇఇసిఇ విభాగం విద్యార్థులు సభ్యులుగా గల ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ (ఐఇఇఇ) విద్యార్థి విభాగం గురువారం తేది: 26%-12-%2024న విద్యాసంస్థలలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఓఇ) మరియు పరిశోధన కేంద్రాల ఆవశ్యకతపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెంగళూరులోని ప్రఖ్యాత ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ శాస్త్రవేత్త డాక్టర్ టి.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇంజనీరింగ్‌లో ఫోటోనిక్స్, క్వాంటమ్, క్రిప్టోగ్రఫి, క్యూబిట్స్, క్వాంటమ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజి అంశాలపై ప్రసంగించారు. ఐఇఇఇ వైస్ ఛైర్మన్ డాక్టర్ లక్ష్మీనారాయణ తన ప్రసంగంలో గీతం వంటి విద్యా సంస్థలలో సిఓఇల ద్వారా పరిశోధనలను చేపట్టడంతో పాటు ప్రభుత్వం నుంచి పరిశోధన నిధులను పొందవచ్చునని తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజి డైరక్టర్ కె.నాగేంద్రప్రసాద్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సాంకేతిక ప్రగతిపై విద్యార్థులు లోతైన అవగాహన కలిగి ఉండాలని, నూతన ఆవిష్కరణల పై దృష్టి ఉంచాలని, పరిశోధనల ద్వారా ప్రగతిలో పాలు పంచుకోవాలని సూచించారు. ఐఇఇఇ సభ్యుడు డాక్టర్ అంబర్ బాజ్‌పాయ్ కృత్రిమ మేధతో పాటు సమాచార సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను వివరించారు. కార్యక్రమంలో ఇఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి.భరణి చంద్రకుమార్, ఐఇఇఇ విద్యార్థి విభాగం కౌన్సిలర్ డాక్టర్ మహ్మద్ కె.ఎమ్.చిష్టి, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ బి.సూరిబాబు, మరియు ఐఇఇఇ విద్యార్థి అధ్యక్షురాలు శ్రీమతి నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అన్న ప్రసాద వితరణ



జగదాంబ, డిసెంబర్, 26, ప్రభాతవార్త

సాయిశ్రీమేరు సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో షిరిడి సాయి దర్బార్ ప్రాంగణంలో 300 మందికి పైగా విచ్చేసిన అన్నార్తులకు , నిరుపేదలకు , భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు . ఈ కార్యక్రమాన్ని ట్రస్టు సభ్యులు పి శ్రీనివాస శాస్త్రి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ షిరిడి సాయిబాబా వారికి ప్రీతికరమైన గురువారం నాడు అన్నప్రసాద వితరణ చేయడం ద్వారా ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు . ప్రతి ఒక్కరూ ఇటువంటి దైవిక సేవా కార్యక్రమాలలో పాల్గొని జీవితాన్ని సార్థకత చేసుకోవాలని అన్నారు . కార్యక్రమంలో పి ఎస్ వి జి ప్రసన్న , ఆర్ ఈశ్వరరావు , బి వి ఎస్ ప్రసాద్ , ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు .

# డిసెంబరు 31 వరకు షెడ్యూల్ కులాలపై అభ్యంతరాలు స్వీకరణ

పద్మనాభం, డిసెంబర్, 26, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు షెడ్యూల్ కులాల ప్రచురణలను సోషల్ ఆడిట్ కోసం గ్రామా సచివాలయాలలో గురువారం ఏర్పాటు చేసినట్లు ఎం.డి.ఒ.ఎం.విజయకుమార్ చెప్పారు. అయితే వీటిపై అభ్యంతరాలను డిసెంబరు 31వరకు స్వీకరించినట్లు ఆయన అన్నారు. స్వీకరించిన అభ్యంతరాలను జనవరి ఆరు వరకు ఆన్ లైను చేస్తారని, తుది జాబితాను జనవరి పదివ తేదీన ప్రచురిస్తారని ఆయన అన్నారు.

# ఎస్.హెచ్.జి మేళాకు విశేష స్పందన
## జీవీఎంసీ ప్రాజెక్టు డైరెక్టర్ (యు. సి. డి) పి.ఎమ్.సత్యవేణి

విశాఖపట్నం, డిసెంబర్, 26, ప్రభాతవార్త



జీవీఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎస్ హెచ్ జి మేళాకు విశేష స్పందన ప్రజల నుండి లభించిందని జీవీఎంసీ ప్రాజెక్టు డైరెక్టర్ సత్యవేణి గురువారం తెలిపారు. ఈ మేళాకు 2వ రోజు ప్రజల నుండి విశేష ఆదరణ లభించిందని, బుధవారం ప్రారంభించిన రోజే సుమారు ఏడు లక్షలు విలువ చేసే వస్తు, వస్త్ర, ఆహార,ఇతర ఉత్పత్తులు అమ్మకం జరిగిందని, గురువారం 2 ,3 ,8 జోన్ లకు సంబంధించిన స్వయం సహాయక సంఘాల సభ్యులు, నగర ప్రజలు సుమారు పదివేల మంది వరకు మేళాలో ని స్టాల్స్ ని సందర్శించారని, గురువారం సాయంత్రానికి సుమారు 10 లక్షల రూపాయలు అన్ని రకాల ఉత్పత్తుల అమ్మకాలు జరిగాయని ఆమె తెలిపారు. ఈ మేళా మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు, వారి ఆర్థిక పరిపుష్టికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. నగర ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎస్ హెచ్ జి మేళాను సందర్శించి స్వయం సహాయక సంఘాలకు సహకరించి వారిని ప్రోత్సహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ మేళాలో నిత్యం వినోదం కోసం వినోద, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# ఐఈఏ కార్య నిర్వాహక సభ్యునిగా రిటైర్డ్ ప్రొఫెసర్ కె.పరమేశ్వరరావు



విశాఖపట్నం, డిసెంబర్, 26, ప్రభాతవార్త

ఆంధ్రాయూనివర్శిటి రిటైర్డ్ ప్రొఫెసర్ ఆచార్య కె. పరమేశ్వరరావు, ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్(ఐఈఎ) ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికయ్యారు. హర్యానాలోని మహర్షి మార్కండేశ్వర్ డీమ్డ్ యూనివర్శిటి(ముల్లానా, అంబాల)లో జరిగిన 107వ ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ వార్షిక సమావేశంలో ఈయన ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా, 'భారత దేశంలో 2047 లో అమృత కాలంలో జరగబోయే అభివృద్ధి' అనే అంశం పై జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి పై అసోసియేషన్ చర్చించినట్లు ఆచార్య కె. పరమేశ్వరరావు తెలిపారు. ఐఈఏ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికయిన సందర్భంగా ప్రొఫెసర్ పరమేశ్వరరావుకు ఏయూ ప్రొఫెసర్లు, పరిశోధకులు అభినందనలు తెలిపారు.

# జీవీఎంసీ రెవిన్యూ ఖజానాకి అరకోటి ఆదాయం

గాజువాక, డిసెంబర్, 26, ప్రభాతవార్త



గాజువాక జోన్ -6 జీవీఎంసీ పరిధిలో రెవెన్యూ టాక్స్ విభాగం ఖజానాకి అరకోటి ఆదాయం చేకూరింది. జోన్-6పరిధిలో అక్కిరెడ్డిపాలెం సెవెన్ ఆపిల్స్, శివ శివాని స్కూల్స్ తదితరుల వద్ద నుండి గాజువాక జోన్ -6 జీవీఎంసీ రెవెన్యూ విభాగం అధికారులు అర్థ త్రైమావార్షికం సంబంధించి అర కోటి టాక్స్ వసూళ్లు చేసి, ఆ చెక్ ను గురువారం జోనల్ కమీషనర్ శేషాద్రికి రెవిన్యూ ఆర్వో రామ్ నారాయణ, ఆర్ఐ రెడ్డిమోహన్ అందజేశారు. ఈ సందర్భంగా జోన్ -6 జెడ్సీ శేషాద్రి వారిని అభినందించారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌కు గోల్డ్ అవార్డు

గాజువాక, డిసెంబర్, 26, ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్ ఇంధన పొదుపులో గోల్డ్ అవార్డు గెలుచుకుంది. అవార్డును విశాఖ ఉక్కు కర్మాగారం తరఫున ఇంధన, పర్యావరణం జనరల్ మేనేజర్ ఉత్తమ బ్రహ్మ, డీజిఎం విజయానంద్ గురువారం విజయవాడలో స్వీకరించారు. స్టీల్ ప్లాంట్కు మరోసారి ప్రతిష్ఠాత్మకమైన అవార్డు సాధించినందుకు ప్లాంట్ సీఎండీ ఏకె సక్సేనా అధికారులు సిబ్బందిని అభినందించారు.

# సర్వ శ్రేష్టమైంది అన్నదానం: కమిషన్ సభ్యులు సీతారాం

జగదాంబ, డిసెంబర్, 26, ప్రభాతవార్త



అన్ని దానాల్లోకెల్లా అన్నదానం సర్వ శ్రేష్టకరమైందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు.మార్గశిర గురువారం పర్వదినాన్ని పురస్కరించుకుని తాటిచెట్లపాలెంలో రైల్వే ఎగ్జిషన్ గ్రౌండ్ ఎదురుగా గల శ్రీ షిరిడి సాయిబాబా ధ్యాన మందిరం వ్యవస్థాపక అధ్యక్షులు నూకల శేషగిరిరావు సారధ్యాన ఆలయ ప్రాంగణంలో ఆరువందల మందికి వివిధ వంటకాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం,ధనలక్ష్మి లు ముఖ్య అతిధులుగా హాజరై వారి చేతులు మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డా.సీతారాం మాట్లాడుతూ పేద,బడుగు,బలహీనవర్గాలకు చెందిన ప్రజానీకానికి నూకల శేషగిరిరావు పర్యవేక్షణలో కమిటీ సభ్యుల సమన్వయంతో నిత్యం అన్నదాన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అందరి ఆదరాభిమానాలు చూర గొంటుండడం అభినందనీయం అన్నారు,ఇదే స్ఫూర్తితో మరింత మంది పేదలను వివిధ రకాలుగా ఆదరించేలా ప్రణాళికలతో ముందుకెళ్లాలని అన్నారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు మాట్లాడుతూ షిర్డీ సాయిబాబా ఆశీస్సులతో ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు,శ్రద్ధ,ఓర్పుతో నగర ప్రజల ఆదరాభిమానాలే ఆశీస్సులుగా అడుగులు వేస్తున్నట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# టిటి ఛాంపియన్ గీతం జట్టు

విశాఖపట్నం, డిసెంబర్, 26, ప్రభాతవార్త

ఇటీవల కాకినాడలోని శ్రీప్రకాశ్ సినర్జి విద్యాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల టేబుల్ టెన్నిస్ (పురుషుల) పోటీలలో గీతం విశ్వవిద్యాలయం క్రిడాకారులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచి ఛాంపియన్ షిప్‌ను కైవశం చేసుకున్నారు. పురుషుల సింగిల్స్ విభాగంలో గీతం న్యాయ కళాశాల విద్యార్థి సూర్యతేజ ప్రథమ స్థానంలో నిలవగా పిజి విద్యార్థులు రోహిత్ హల్దర్, కుశాల్ దాస్ వరస స్థానాలలో నిలిచారు. అలాగే బిబిఎ విద్యార్థి ప్రగ్యాన్ అండర్-19 విభాగంలో కాంస్య పతకం సాధించారు. దీనితో గీతం టేబుల్ టెన్నిస్ పురుషుల ఛాంపియన్ షిప్ అందుకుంది. విజేతలైన విద్యార్థులను క్రీడా విభాగం డైరక్టర్ డాక్టర్ యు.విజయకుమార్ అభినందించారు.

# పండగల పేరిట సినిమా టికెట్లు పెంచడం సరికాదు
## - దా ఇండియన్ మహిళా ఫౌండేషన్ వ్యవస్థాపకులు జీవీఎల్ పద్మ

విశాఖపట్నం, డిసెంబర్, 26, ప్రభాతవార్త




పండగల సమయంలో సినిమా టికెట్లు ధరలు పెంచడం మంచిది కాదని ద ఇండియన్ మహిళా ఫౌండేషన్ కార్యవర్గం సభ్యులు తెలిపారు. దక్షిణ నియోజకవర్గం ద్వారకా నగర్ జీవీఎంసీ కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం దగ్గర ద ఇండియన్ మహిళా ఫౌండేషన్ కార్యవర్గం గురువారం సాయంత్రం పత్రిక సమావేశం నిర్వహించారు. సమావేశంలో జివిఎల్ పద్మ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రెండు తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్ద పండుగని, పండుగ సమయాలలో విడుదలయ్యే సినిమాలకు అదనపు షోలు అని రేట్లు భారీగా పెంచడం సరికాదని పక్క రాష్ట్రం తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలను మేము స్వాగతిస్తున్నామని ఆమె అన్నారు. అలాంటి నిర్ణయాలే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కూడా తీసుకొని ప్రజలకు మేలు చేయాలని విజ్ఞప్తి చేశారు ద ఇండియన్ మహిళా ఫౌండేషన్ వ్యవస్థాపకులు జీవీఎల్ పద్మ. పేదోడికి వినోదం ఒకటే అందుబాటులో ఉందని అవి కూడా రేట్లు పెంచి పేదోడి సంతోషానికి భారం కాకూడదని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పుష్ప 2 సినిమా విడుదల రోజు జరిగిన ఘటనాల మరో ఘటన పునరావృతం కాకూడదని ఆమె కూటమి సర్కార్ ని వినయ పూర్వకంగా కోరారు .

# ఏపీ, తెలంగాణలో ఎంఎస్ ఎంఈ వృద్ధి పై శ్రీరామ్ ఫైనాన్స్ ప్రణాళికలు

విశాఖపట్నం, డిసెంబర్, 26, ప్రభాతవార్త

శ్రీరామ్ గ్రూప్‌లో ప్రతిష్ఠాత్మక కంపెనీగా ఉన్న శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గత ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో తన ఎంఎస్ఎంఈ లోన్ పోర్ట్‌ఫోలియోలో గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది. సెప్టెంబర్ 2024 నాటికి, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీరామ్ ఫైనాన్స్‌కి చెందిన అన్ని ఎంఎస్ఎంఈల నిర్వహణ ఆస్తుల (ఏయూఎం) విలువ రూ.4,907.89 కోట్లుగా ఉండగా, తెలంగాణాలో ఆ విలువ రూ. 4,666.20 కోట్లుగా ఉంటోంది. శ్రీరామ్ ఫైనాన్స్‌కి చెందిన ఎంఎస్ఎంఈ ల మొత్తం ఏయూఎం విలువ సెప్టెంబర్ 30, 2024 నాటికి రూ. 32,299.68 కోట్లుగా ఉంది. సంస్థ పూర్తిస్థాయి వ్యాపారానికి సంబంధించిన మొత్తం ఏయుఎం రూ. 2,430,42.55 కోట్లుగా ఉండగా, అందులో ఈ వాటా 13.29 శాతం వాటాగా ఉంది.భారతదేశం వ్యాప్తంగా 3,149 బ్రాంచీలతో విస్తారమైన నెట్‌వర్క్‌ను నిర్వహించడం ద్వారా విభిన్న ప్రాంతాల్లోని వినియోగదారులకు శ్రీరామ్ ఫైనాన్స్ సేవలు అందిస్తోంది. ఇందులో 423 బ్రాంచీలు పట్టణ ప్రాంతాల్లో ఉండగా, 1,043 బ్రాంచీలు పాక్షిక అర్బన్ ప్రాంతాల్లో, 1,683 బ్రాంచీలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయనిఆ సంస్థ ప్రతినిధి కె. శ్రీనివాస్ వెల్లడించారు.

# టూరిజం అభివృద్ధికి ఆంధ్ర - నేపాల్ పరస్పర సహకారం

విశాఖపట్నం, డిసెంబర్, 26, ప్రభాతవార్త



టూరిజం రంగంలో నేపాల్ పర్యాటకులను ఎంతగా ఆకర్షిస్తుందో , ఆంధ్రప్రదేశ్ కూడా అదేవిధంగా అందరి దృష్టిని తన వైపు తిప్పుకుంటుందని నేపాల్ దేశ అంబాసిడర్ డాక్టర్ సురేందర్ తాపా అన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన హిమాలయ మౌంట్ ఎవరెస్ట్ మంచు కొండలు, చూడ చక్కని జలపాతాలు, అడ్వెంచర్ టూరిజం, ప్రపంచ శాంతి దూత గౌతమ బుద్ధుని ఆనవాళ్ళతో కూడిన స్థూపాలు, ఇలా ఎన్నో ఆకర్షణలతో నేపాల్ అలరారుతుంటే ఆంధ్రప్రదేశ్ అన్ని రకాల హంగులతో పర్యాటకులను ఆకట్టుకుంటుందన్నారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ లో నేపాల్ కాన్సులేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు అంతా సిద్ధం చేశామన్నారు. ఈ కార్యాలయాన్ని విశాఖ నగరంలో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. దీని మూలంగా ఆంధ్రప్రదేశ్ ,నేపాల్ మధ్య పర్యాటక సంబంధాలు మరింత మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. గురువారం సాయంత్రం హోటల్ దశపల్ల లో జరిగిన సమావేశంలో ఈ ప్రతినిధులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో టెంపుల్ టూరిజం, అడ్వెంచర్ టూరిజం, హిల్ టూరిజం, బీచ్ టూరిజం, స్పా టూరిజం, డెస్టినేషన్ వెడ్డింగ్ లకు విపరీతంగా ఆదరణ పెరిగిందన్నారు. విశాఖలో తాము మూడు రోజులు పాటు పర్యటించామని సాగర తీరం ఎంతో అందంగా, ఆహ్లాదంగా కనిపించిందని అన్నారు.కైలాసగిరి, ఋషికొండ, తోట్లకొండ, భీమిలి తదితర ప్రాంతాలను సందర్శించామని నేపాల్ కు చెందిన మంత్రి తార్నాద్ అధికారి, కౌన్సిలర్ లు యదునాద్ ,రవీంద్ర జంగ్ తాపా, థర్డ్ సెక్రటరీ చంద్రకాంత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నుక్కసాని బాలాజీ మాట్లాడుతూ విదేశాల నుంచి ఆంధ్రప్రదేశ్ కు వచ్చే పర్యాటకులను అబ్బురపరిచే విధంగా అన్ని పర్యాటక కేంద్రాలను తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కన్నెగంటి విజయ మోహన్, ఆంధ్ర హోటల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పవన్ కార్తీక్, ఏపీ ఎయిర్ ట్రావెల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి నరేష్ కుమార్, ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు సాంబశివరావు తదితరులు మాట్లాడారు. అనంతరం టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ప్రతినిధులు ధీరజ్ కుమార్, శ్రీనివాస్ కుమార్ లు మాట్లాడుతూ విశాఖలో అరకు, పాడేరు, లంబసింగి, సీలేరు తదితర ప్రాంతాలు దేశవ్యాప్తంగా పర్యాటకులను అమితంగా ఆకర్షిస్తున్నాయని అన్నారు. ఆంధ్ర ఊటీగా అరకుకు ఎనలేని ఖ్యాతి లభించింది అన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం టూరిజం అభివృద్ధికి చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దసపల్లా హోటల్స్ గ్రూప్ చైర్మన్ రాఘవేంద్రరావు, గుజరాత్ టూరిజం ఆఫీసర్ అజిత్ కుమార్, సీనియర్ క్రైమ్ జర్నలిస్ట్, రేస్ ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీ అధినేత దాడి రవికుమార్ పలువురు ట్రావెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# కాపు జాతిని జాగృతి చేసిన వంగవీటి



అగనంపూడి, డిసెంబర్, 26, ప్రభాతవార్త

అగనంపూడి సి డబ్ల్యూ సి లో అగనంపూడి రాధా రంగా మిత్ర మండలి అధ్యక్షులు మోటూరి వెంకటరమణ ఆధ్వర్యంలో కాపు ముద్దుబిడ్డ కీర్తిశేషులు వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముఖ్య అతిథి ఇల్లపు వరలక్ష్మి పూలదండ వేసి ఘన నివాళు లర్పించారు వంగవీటి మోహన్ రంగా కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి కులాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాలకు ఎనలేని సేవ చేశారు ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత చేయాలని అన్నారు. ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ విజయవాడలో పేదవారికి అండగా నిలబడి భారీ సమస్యలపై నిరంతరం పనిచేస్తూ అచ్చుట యాజమాన్యాలకి దడ పుట్టించాడని కాపు జాతికే వన్నె తీసుకువచ్చాడని ఆయన కుమారుడైన వంగవీటి రాధాకృష్ణకు కూటమి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలని కోరారు. 85 వార్డు ఇన్చార్జ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాద్ రాధా రంగా మిత్రమండలి గౌరవ అధ్యక్షులు ఇనకోటి వెంకట్రావు 85 వార్డ్ టిడిపి ఇన్చార్జ్ గంతకూరు అప్పారావు జిల్లా టిఎన్టియుసి నాయకులు శ్రీరంశెట్టి బాబ్జి 85 వ వార్డు తెలుగు యువత అధ్యక్షులు బండారు చిందు రమేష్ జనసేన పార్టీ నాయకులు మజ్జి శ్రీనివాసరావు విందుల నారాయణరావు దానబాల శ్రీను అగనంపూడి లైన్స్ క్లబ్ కార్యదర్శి ఐ రామ్ గోపాల్ ఈపీఎస్ సభ్యులు బలిరెడ్డి అప్పలనాయుడు నిర్వాసిత నాయకులు మేడిశెట్టి వెంకటరమణ తెలుగు మహిళ నాయకురాలు గోపిశెట్టి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## చాలా ఆనందంగా ఉంది: కోసూరి



నక్కపల్లి, డిసెంబర్ 26,ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రంలోనే కాకుండా ఉత్తరాంధ్ర లోని అడారి తులసి రావు కుటుంబం అంటే తెలియని వారు ఉండరని అటువంటి కుటుంబం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న డైరీ చైర్మన్ అడారి ఆనంద్ కుమార్ తన సోదరి రమాకుమారితో పాటు డైరీ డైరెక్టర్లు అందరూ బిజెపిలోకి రావడం ఎంతో ఆనందంగా ఉందని బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు అన్నారు. బిజెపిలో చేరి విశాఖపట్నం వస్తుండగా నక్కపల్లి వద్ద ఆనంద్ కుమార్‌ను కలిసిన సందర్భంలో బిజెపి కార్యకర్తలు నాయకులు ఆయనను కలసి ఘనంగా సత్కరించారు. మీ నాయకత్వం ఎంతో అవసరమని అంటూ మీతో పని చేయడానికి మాకు అవకాశం దొరికిందని శ్రీను సత్కరిస్తూ అన్నారు. శ్రీనుతో పాటు ఆనంద్ కుమార్‌ని కలిసిన వారిలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవివర్మ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీ, శ్రీరంగ రమేష్, ఘట్టం నానాజీ తదితరులు ఉన్నారు.

## వర్తకుల బంద్‌తో బోసిపోయిన మార్కెట్

అనకాపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త



అనకాపల్లి రైస్ మర్చంట్స్ అసోసియేషన్, ఆయిల్ మర్చంట్స అసోసియేషన్, కిరాణా మర్చంట్స అసోసియేషన్ గురువారం నుంచి బంద్ పాటించడంతో మార్కెట్ బోసి పోయింది. ముఠావర్కర్స్ కూలి రేట్లు పెంచమని ఇచ్చిన దానిపై మూడు దఫాలుగా చర్చలు జరిపినప్పటికీ ఇరువర్గాలు నడుమ ప్రతిష్టంభన నెలకొంది. జిల్లాలోని మిగిలిన ప్రాంతాల కంటే అనకాపల్లిలో ముఠా వర్కర్స్ కు ఎక్కువ గానే చెల్లింపులు చేస్తున్నామని వర్తకులు చెబుతున్నారు. మరోవైపు 50 శాతం పెంపు చేస్తే తప్ప విధుల్లో చేరమని ముఠా వర్కర్స్ భీష్మించుకు కూర్చున్నారు.

## ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా కృషి చేయాలి : ప్రగడ నాగేశ్వరరావు



ఎలమంచిలి, డిసెంబర్ 26, ప్రభాతవార్త

అచ్యుతాపురం మండల సర్వసభ్య సమావేశం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వం సరిదిద్దుకుంటూ వస్తుందని, అధికారులు , ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఉండి ప్రజలకు మరింత చేరువుగా సంక్షేమ పథకాలను అందించాలని, సంక్షేమ పథకాల విషయంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు జరగాలని, అచ్యుతాపురం మండలంలో పరిశ్రమల ఆధారంగా ఎంతోమంది జీవనం ఉపాధి పొందుతున్నారని, స్థానికంగా భూములు కోల్పోయి పరిశ్రమల వలన నిర్వాసితులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకొని వారికి అండగా నిలబడాలని కోరారు, మండలంలో ప్రభుత్వ భూములు ఎక్కువగా అన్యాక్రాంతం అయ్యాయని, వాటిపై అధికారులు దృష్టి సాధించాలని, అన్యాయంగా వెళ్ళిన ఏ ఒక్కరిని అండదండగా అధికారులు నిలవద్దని నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపడుతున్న చర్యలను ప్రతి ఒక్కరు పాటించాలని, జల్ జీవన్ మిషన్ పనులను త్వరగా ప్రారంభించి ప్రతి పంచాయతీలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోన సంధ్య, జడ్పిటిసి లాలం రాంబాబు, నర్మల కుమార్, సర్పంచులు రాజాన నానాజీ, కొయ్య శ్రీను, వియ్యపు నానాజీ, శివ బాపు నాయుడు, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టెడు సమస్యల మధ్య టిడ్కో వాసులు

ఎలమంచిలి, డిసెంబర్ 26, ప్రభాతవార్త



గత ప్రభుత్వం నూతన గృహాలు మంజూరు చేసిందని వారంతా ఆనందోత్సాహాలు నడుమ ఎంతో సంబరపడి గృహప్రవేశాలు చేశారు. కానీ వారి ఆనందం గృహప్రవేశాలు చేసిన కొన్ని నెలలకే నిరాశకు గురవుతున్నారు. ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో రామ్ నగర్ సమీపంలో గత ప్రభుత్వ హయాంలో 432 మందికి ఫ్లాట్లు కేటాయించి మంజూరు చేశారు. మంజూరు చేసిన ఇళ్లలో లబ్ధిదారుల గృహప్రవేశాలు చేసి నెలలు గడుస్తున్నా సరే పుట్టెడు సమస్యలు మాత్రం కాలనీ ప్రజలను వెంటాడుతున్నాయి. నిరుపేద కుటుంబాలకు చెందిన వీరంతా ఓ పక్క ప్రతినెల బ్యాంకు రుణాలు చెల్లిస్తూ మరోపక్క కుటుంబాలను నెట్టుకు వస్తున్న ఈ కాలనీ ప్రజలకు అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. కాలనీలో ఫ్లాట్లకు ఎదురవుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపకపోగా కాలయాపన చేస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ కాలనీ ప్రజల సౌకర్యార్థం త్రాగునీరు దేవుడెరుగు వాడుకనీరు కోసం ప్రారంభంలో ఎనిమిది బోర్లు ఏర్పాటు చేసిన అధికారులు నాలుగు మోటార్లను మాత్రమే అమర్చారు వీటిలో రెండు మోటార్లు మరమ్మత్తులకు గురయినాయి. ఉన్న రెండు మోటార్ల సహాయంతో 432 ఫ్లాట్లలోని ప్రజలకు నీటి సరఫరా గగనంగా మారింది. మరో ప్రక్క డ్రైనేజీ కాలువలను సక్రమంగా నిర్మించకపోవడంతో కాలువలు ఉన్న లేనట్టుగానే దర్శనమిస్తున్నాయి. మూడో అంతస్తులోని పైపుల ద్వారా కిందికి వచ్చే మురుగునీరు జామ్ అయిపోయి ఫ్లాట్లలోని వారికి దుర్వాసన వెదజల్లుతుంది. ఈ దుర్వాసన నుంచి భరించలేక స్థానికులు కొందరు అనునిత్యం కాలువల్లోని సిల్టు తొలగిస్తూ ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ కాలనీ ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పిస్తామన్న అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండడంతో ఫ్లాట్ లన్ని లీకులమయంగా మారి ఇళ్లల్లో వర్షపు నీరు నిలిచిపోతుందని కాలనీ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .తీవ్ర స్థాయిలో ఉన్న ఈ సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు శ్రద్ధ వహించడం లేదని నెలలు తరబడి ఎదుర్కొంటున్న తమ సమస్యలు ఇంకెవరు తీరుస్తారని కాలనీ ప్రజలు కంటనీరు పెడుతున్నారు. ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు టిడ్కో గృహ సముదాయంలో నెలకొన్న సమస్యలను శాశ్వత పరిష్కార మార్గంలో పరిష్కరించేందుకు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. కాలనీవాసుల సమస్యలను తీర్చేందుకు కాలనీలో ఒక గ్రూపును తయారు చేశారు కానీ వీరు తమ ఉంటున్న పరిసరాలను మాత్రమే సరి చూసుకుంటున్నారు తప్ప గృహ సముదాయం మొత్తం వీరు సరియైన దృష్టి సారించట్లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

## నక్కపల్లి సర్కిల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి.ఎస్.పి మోహన్

నక్కపల్లి, డిసెంబర్ 26,ప్రభాతవార్త



నక్కపల్లి సర్కిల్ పోలీస్ స్టేషన్ను గురువారం నర్సీపట్నం డీఎస్పీ మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ముందుగా స్టేషన్ పరిసరాల ను పరిశీలించిన ఆయన నక్కపల్లి సర్కిల్ పరిధిలో పాత కేసులపై డీఎస్పీ జీఆర్‌ఆర్ మోహన్ ఆరా తీశారు. నక్కపల్లి సర్కిల్ పరిధిలో పెండింగ్లో వున్న కేసులకు సంబం ధించిన పలు రికార్డులు పరిశీలించిన ఆయన సీఐ కుమారస్వామి, ఎస్ఐ సన్నిబాబులతో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డిసెంబరు 31 సమీపిస్తున్నందున, రోడ్డు ప్రమాదాల నివారణకు ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేయాలని ఆదేశించారు. మద్యం సేవించి కొందరు యువకులు అతివేగంగా బైక్లు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని అటువంటి వారిపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ మేరకు సంక్రాంతి సందర్భంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, పేకాట, కోడిపందాలు, గుట్కాలు, పొట్టేలు పోటీలు జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అనంతరం పోలీస్‌స్టేషన్లో వున్న సిబ్బందితో ఆయన మాట్లాడి పలు సూచనలు చేశారు.

## రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద ధర్నా

అనకాపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త





అనకాపల్లి పట్టణ ముఠా కార్మికుల కూలి రేట్లు పెంచాలని కోరుతూ కూరగాయల మార్కెట్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి ధర్నా చేయడం జరిగింది. ఆర్డీవో కార్యాలయం ఏవోకి వినతి పత్రం ఇచ్చారు.సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు మాట్లాడుతూ ముఠా కార్మికుల కూలి రేట్లు పెంచాలని నోటీసు ఇచ్చి 22 రోజులు అయ్యిందని షాపుల యజమానులు కూలి రేట్లు 13 శాతం పెంచుతామని గట్టేసుకుని ఉండిపోవడం సరైనది కాదన్నారు. దీనిపై ఇప్పటికే మూడు దఫాలుగా చర్చలు చేశారని కనీసం కూలిరేట్లు పెంచడానికి షాపు యజమానులు సిద్ధంగా లేరని ఇది ఎంతవరకు సబబని ప్రశ్నించారు, ఇప్పటికైనా కనీస వేతనాలు 50% పెంచాలని డిమాండ్ చేశారు. సంఘ గౌరవ అధ్యక్షులు గంటా శ్రీరామ్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెలు, విద్య, వైద్యం, ఖర్చులు 200% పెరుగుతున్నాయని దాని తగ్గ కూలి పెంచవలసిన అవసరం ఎంత ఎంతైనా ఉందన్నారు. ముఠా కార్మికులు తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి బస్తాలు మోస్తున్నారని, కార్మికులు ఆరోగ్యాలు పాడవుతున్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో తక్షణమే కూలి రేట్లు పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తక్షణమే యజమానులు చర్చలు చేసి కూలి రేట్లు పెంచాలని కోరారు. అంతవరకు సమ్మె జరుగుతుందని, ఈ సమ్మెకు యజమానులు బాధ్యత వహించాలన్నారు. ఈ ధర్నా లో వివి శ్రీనివాసరావు, బి ఉమామహేశ్వరరావు, కాళ్ల తేలయ్యబాబు, బోడి రాజు, కనకాల అప్పలరాజు, బీసెట్టి అప్పారావు, తిర్రి సురేష్, కాపుశెట్టి అప్పారావు, మహాలక్ష్మి నాయుడు, పాల్గొన్నారు.

## నేడు వేంపాడు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

నక్కపల్లి, డిసెంబర్ 26,ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గొడ్డిచెర్ల, నెల్లిపూడి పీడర్ నందు పలు అభివృద్ధి పనుల నిమిత్తం పలు గ్రామా లకు వెళ్లే ప్రదేశాల్లో మరమ్మతులు కారణంగా విద్యుత్తుకు కొంత స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని డిఈ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏఈ కృష్ణ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలు వేంపాడు, డియల్ పురం, నెల్లిపూడి, చిన్న దొడ్డిగల్లు, రేబాక, డొంకాడ, ముకుంద రాజుపేట, గునుపూడి గ్రామాలకు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని ఇది వినియోగదారులు గమనించాలని కోరారు.

## సప్పరం వాహనంపై సప్త గిరీశుడు

నక్కపల్లి, డిసెంబర్ 26,ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక క్షేత్రం మార్గశిర మాసం కృష్ణ పక్షం ఏకాదశి సందర్భంగా గురువారం ఉదయం నుంచి భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామున కొండ పై వున్న స్వామి వారి నిజరూపానికి ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు పంచామృతాభిషే కం చేసి, ధూప, దీప నైవేద్య నీరాజన మం త్రపుష్పాలు సమర్పించారు. కింద ఆలయంలో క్షేత్రపాలకుడు వేణుగో పాలస్వామికి ప్రధానా ర్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు శేషాచార్యులు, సాయి గోపాలాచార్యులు, శ్రీనివాసాచార్యులు, నండూరి గోపాలాచార్యులు పూజలు, నిత్య హెూమాలు చేశారు. తదుపరి సప్పడం వాహనంపై ఉభయ దేవేరులతో కూడిన వేంకటేశ్వరస్వామి, పల్లకీలో గోదాదేవి అమ్మవారి ఉత్సవవ మూర్తిని అలంకరించి మాఢవీధుల్లో తిరువీధి సేవ నిర్వహించారు. ఆలయంలో తిరుప్పావై పాశుర విన్నపం చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావు, పవన కుమార్. జ్ఞాన ప్రమోద్, సింగరాచార్యులు, తాతాజీ కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు

## తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని : రైతు సంఘం



నక్కపల్లి, డిసెంబర్ 26,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ, సిఐటియు మండల కన్వీనర్లు నక్కపల్లి మండలం ఉపమాక రెవెన్యూ పరిధిలోని మనబాలవానిపాలెం గ్రామంలో ఈ తుఫాను కారణంగా మునిగి పోయిన వరిపొలాలను గురువారం పరిశీలించారు. మనబాలవానిపాలెం గ్రామానికి చెందిన మనబాల సత్యనారాయణ, గొర్ల సత్తిబాబు, కొలిబోయిన శివ, నక్కపల్లికి చెందిన కశింకోట లక్ష్మణరావు,అంజి వంటి రైతులు ఎకరం, ఎవరన్నర చొప్పున వరి యాభై వేల రూపాయలు చొప్పున అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారు పంట చేతికి వచ్చే సమయంలో ఈ వారం రోజుల తుఫాన్ కారణంగా వరి పంట మునిగి పోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు, వెంటనే ప్రభుత్వం స్పందించి తుఫాన్ కారణంగా నష్ట పోయిన రైతులకు క్షేత్ర స్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు యాభై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు, వెంటనే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, తడిచిన, రంగు మారినా,ముక్కిన ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాకు రెండు వేల మూడు వందల ఇరవై రూపాయలు చొప్పున కొనుగోలు చేయాలని కోరుతున్నాము, కుప్పలు తడిచి పోకుండా రైతులందరికీ టార్పాలిన్లు ఇవ్వాలి, రైతులు ధ్యానాన్ని నింపడానికి జూట్ సంచులు ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరుతున్నాము. అంతే కాకుండా వేల రూపాయలు అప్పులు చేసి పంట పండిస్తున్న రైతులను ఆదుకోవడానికి వెంటనే రైతు పెట్టుబడి సాయం ఇరవై వేల రూపాయలు వెంటనే చెల్లించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో నాయకులు కె.ప్రసాద్, రైతులు మనబాల సత్యనారాయణ, గొర్ల సత్తిబాబు, కొలిబోయిన శివ, కశింకోట లక్ష్మణరావు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా రెవెన్యూ సదస్సు..

నక్కపల్లి, డిసెంబర్ 26,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా రెవెన్యూ గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో భాగంగా తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో మండలంలోని న్యాయం పూడి, బుచ్చి రాజుపేట గ్రామాల్లో శుక్రవారం ప్రశాంతంగా సదస్సులు నిర్వహించారు. రెవెన్యూ సదస్సులు వివరాలను వాటి ప్రాముఖ్యతను తాసిల్దార్ నరసింహుమూర్తి వివరించారు. పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించే కార్యక్రమంలో భాగంగా ఈ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భూములు సర్వేకు సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకాల కోసం వినతి పత్రాలు స్వీకరించారు. ఆ గ్రామ సర్పంచులు రెడ్డి వరహాలు, కాళ్ల శ్రీను, ఎంపీటీసీ సభ్యులు ఆకేటి గోవిందరావు, సర్వేరు సత్తిబాబు, ఆర్ఐ కన్నబాబు, వీఆర్వోలు ఉన్నారు.

## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం : ఏర్పాట్లు పరిశీలించిన కొప్పిశెట్టి



నక్కపల్లి, డిసెంబర్ 26,ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండ పురం గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాటులను ఏవో ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ గురువారం రైతులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వెంకటేష్ రైతులకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయనతోపాటు పార్టీ నాయకులు నానేపల్లి రాఘవులు, వైబోయిన వెంకటరమణ, సూరిబాబు, వ్యవసాయ సిబ్బంది సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## రంగా ఆశయాలే మనలను నడిపిస్తాయి : వీసం

నక్కపల్లి, డిసెంబర్ 26,ప్రభాతవార్త



వంగవీటి మోహన రంగ ఆశయాలే మనలను పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నడిపిస్తాయని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ పిలుపునిచ్చారు. వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతి సందర్భంగా నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆయన చిత్రపటానికి పలువురు కాపు నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మీగడ సత్యనారాయణమూర్తి, పోలినాటి నానాజీ, అల్లాడ కొండబాబు, అడ్డూరి లోవ రాజు, అల్లాడ రాము, ముద్ద త్రినాధరావు, పెద్దిరెడ్డి రమేష్, దేవవరపు లోవరాజు, అడ్డూరి ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

## చిన్నదొడ్డిగల్లు పంచాయతీని తనిఖీ చేసిన ఎండిఓ దెందుకూరి



నక్కపల్లి, డిసెంబర్ 26,ప్రభాతవార్త

మండలంలోని చిన్న దొడ్డి గళ్ళు పంచాయతీని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా సచివాలయ నిర్వహణ, రైతులు ఈ కేవైసీ ఈ సర్వీసు వంటి వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయితీ నిర్వహణకు సంబంధించి సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. కార్యదర్శి పివిపి రాజశేఖర్ పనితీరును సచివాలయ సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సర్పంచ్ చంద్రావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు ఉన్నారు.

## పంచాయతీల నోటీసు బోర్డులో ఎస్సీ వర్గాల జాబితా ప్రచురణ..!



నక్కపల్లి, డిసెంబర్ 26,ప్రభాతవార్త

ఇటీవల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాల వారీగా జరిగిన సర్వే కి సంబం ధించి ఎస్సీ వర్గాల జాబితాను తహశీల్దార్ ఆర్.నరసింహ మూర్తి ఆధ్వర్యంలో ఆయా పంచాయతీల్లో ఉన్న నోటీసు బోర్డులు గురువారం అందుబాటులో ఉంచారు. నోటీస్ బోర్డులో ప్రచురించిన జాబితాలో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు ఉన్న ఈ నెల 31వ తేదీ లోపల ఆయా సచి వాలయాల్లో అభ్యంతరాలు తెలపవచ్చని తెలిపిన అభ్యం తరాలు మేరకు చివరి జాబితాను జనవరి 10వ తేదీన విడుదల చేయడం జరుగుతుందని తాసిల్దార్ తెలిపారు. న్యాయం పూడి సచివాలయం వద్ద నోటీసు బోర్డులో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి వరహాలు, ఎంపీటీసీ ఆకేటి గోవిందరావు, ఆర్ఐ కన్నబాబులు ఉన్నారు.





## వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి

ఎలమంచిలి, డిసెంబర్ 26, ప్రభాతవార్త



పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్‌లో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొద్దపు శీను రంగా చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలు పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుంకర బుల్లబ్బాయి, కొటారు కొండబాబు, శేషగిరి, మాణిక్యాలరావు, నక్క శివశంకర్, లక్ష్మణ్, కోడిగుడ్డు రమణ పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ 100వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



చోడవరం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో స్థాపించి గురువారం నాటికి 99వ సంవత్సర పూర్తయి 100 సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా అనకాపల్లి జిల్లా చోడవరంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ మహిళా నాయకురాలు ఇమ్మంది కొండమ్మచే పార్టీ పతాక ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ కమ్యూని స్టు పార్టీ సిపిఐ నిరంతరం పేద బడుగు బలహీన వర్గాల కార్మికుల గురించి నేటికీ పోరాటం చేస్తున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని నిరంతరం కార్మికుల గురించి పిడత ప్రజానీకాం గురించి బడుగు బలహీనవర్గాల గురించి పోరాటం చేస్తూనే ఉంది. మనం నిజజీవితంలో ఒక్కసారైనా కమ్యూనిస్టుగా ఉండాలన్నారు. కమ్యూనిస్టు పార్టీలో సభ్యులమై ఉండడం గర్వ కారణమన్నారు. ప్రతి ఒక్కరూ నిజజీవితంలో జరుగుతున్న అవినీతి ఆక్రమణపై పోరాటం చేయాలని అప్పుడే నిజమైన కమ్యూనిస్టున్నారు. కార్మిక హక్కులు గూర్చి పోరాటం చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆబోతుల శ్రీనివాసరావు, విస్సరుపునాగూరు, పుల్లేటి అప్పారావు, సోమదల లక్ష్మణరావు, కాకి కోటేశ్వరరావు, జోగ్ అప్పారావు, సంపంగి సత్యవతి, చిరంజీవి, శివకుమార్, శ్రీను పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన మార్గశిర మాస ఉత్సవాలు

కసింకోట, డిసెంబర్ 26, ప్రభాతవార్త



మార్గశిర మాస ఉత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. మండల కేంద్రమైన కసింకోటలోని వేంచేసియున్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో చివరి వారం మార్గశిర మాసపూజలు గురువారం ఘనంగా జరిపారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం మధ్యాహ్నం భారీ ఎత్తున అన్నదాన సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం నాయకులు దాడి రత్నాకర్ దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలకు పరిష్కారం



గొలుగొండ, డిసెంబర్ 26, ప్రభాతవార్త

రెవిన్యూ సదస్సుల ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహశీల్దార్ పి.శ్రీనివాసరావు ఉన్నారు. గురువారం పోగచెట్లపాలెం, నాగన్నదొరపాలెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి భూ సమస్యలైనా రైతులు పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల వేదికను ఏర్పాటు చేసింది అన్నారు. కావున భూ సమస్యలను రైతులంతా సదస్సుల ద్వారా తమ దృష్టికి తీసుకువస్తే సత్వార్వరిష్కారాన్ని చేస్తామని ఆయన తెలిపారు. రెండు గ్రామాల్లో జరిగిన సదస్సులో పలువురు రైతులు తమ సమస్యలను దరఖాస్తు రూపంలో అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు, మండల సర్వేయర్ సత్యనారాయణ, విఆర్వోలు అప్పారావు గోవర్ధన్ టిడిపి నాయకులు బెల్లపు కొండలరావు, మోహన్, పలువు రైతులు పాల్గొన్నారు.

## టీడీపీలో క్రమశిక్షణ తప్పితే చర్యలు


మాకవరపాలెం, డిసెంబర్ 26, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం పైడిపాల గ్రామానికి చెందిన రుత్తల సన్యాసిరావు( మాస్టారు)పై తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ ఆచార్యులు తీసుకుందని పార్టీ అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు ప్రకటించారు. ఈ మేరకు గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పైడిపాల పంచాయతీలో ఇటీవల జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో సన్యాసిరావు మాస్టర్ పార్టీ ఆదేశాలను ఉల్లంఘిస్తూ ప్రతిపక్షాలతో అంట కాగడం వలన పార్టీ ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు. తెలుగుదేశం పార్టీలో ప్రాథమిక సభ్యత్వం లేనప్పటికీ, గత పంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున సర్పంచ్‌గా నరసింగరావు పోటీ చేయడం జరిగిందన్నారు. అనంతరం పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండడంతో, అదే గ్రామానికి చెందిన సిద్ధ బత్తుల శ్రీను మరి కొంతమందితో తెలుగుదేశం పార్టీ కమిటీ వేయడం జరిగిందన్నారు. పైడిపాల గ్రామానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ తరపున సిద్ధాపుత్ర శ్రీను ఆధ్వర్యంలోనే పార్టీ కార్యక్రమాలు నిర్వహించేందుకు, మండల కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు. నేటి నుంచి చెందిన సన్యాసిరావు మాస్టారికి తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంబంధం లేదని ఆర్‌వై పాత్రుడు ప్రకటించారు. మాకవరపాలెం మండలంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పలు అభివృద్ధి పనులకు రూ.10 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆరు నెలల్లో కాలంలో మండలంలో ఎప్పుడో జరగనంత అభివృద్ధి జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే మాకవరపాలెం కోటవరట్ల మండలాలను కలుపుతూ సంకపూరు మధ్యలో ఆర్ రోడ్ నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే అన్నారు. కోటి 80 లక్షల వ్యయంతో నిర్మించే రోడ్డుకు ఈనెల 24వ తేదీన స్పీకర్ అయ్యన్నపాత్రుడు శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే అన్నారు. దీనిపై మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పనులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో మంజూరు అయితే ఎందుకు రోడ్డు నిర్మాణం చేయలేదని ప్రశ్నించారు. టిడిపి ప్రధాన కార్యదర్శి వబ్బల రెడ్డి గోవింద గిడుతురు మాజీ సర్పంచ్ శ్రీరంరెడ్డి వెంకట చినబాబు టిడిపి సీనియర్ నాయకులు సెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయాల్లో ఎస్సీ వర్గీకరణ జాబితా

మాకవరపాలెం, డిసెంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాల వద్ద ఎస్సీ వర్గీకరణ జాబితాను నోటీస్ బోర్డ్‌లో ఉంచడం జరిగిందని, ఎండిఓ సీతామహాలక్ష్మి తెలిపారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలు వారీగా జరిగిన సర్వేకు సంబంధించి ఎస్సీ వర్గాల జాబితాను ప్రజలకు అందుబాటులో నోటీసు బోర్డులో ఉంచడం జరిగింది అన్నారు. జాబితాను పరిశీలించి, అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 31వ తేదీ లోపున ఆయా సచివాలయ పరిధిలో అభ్యంతరాలు తెలియజేయవచ్చు అన్నారు. ప్రజల నుంచి సేకరించిన అభ్యంతరాలు పరిశీలించి తుది జాబితాను జనవరి 10వ తేదీన ప్రచురించడం జరుగుతుందన్నారు. మండలంలో ప్రతి సచివాలయ పరిధిలోను నోటీసు బోర్డు పై ఇటీవల జరిగిన ఎస్సీ వర్గాల సర్వే ఆధారంగా జాబితాను ప్రచురించడం జరిగిందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంచిన ఎస్సీ వర్గాల జాబితాను ప్రతి ఒక్కరూ పరిశీలించాలని ఎంపీడీవో తెలిపారు.

## ఎమ్మెల్యే శిరీషదేవిపై ఎమ్మెల్సీ అనంతబాబు అనుచిత వ్యాఖ్యలు సరికాదు

ఎటపాక, డిసెంబర్ 26, ప్రభాతవార్త



రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూడలేక, ఓర్వలేకనే వైకాపా ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ తమ ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, తను ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఎటపాక తెలుగు తమ్ముళ్లు ఎమ్మెల్సీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తెలుగు యువత మాజీ జిల్లా నాయకులు నలజాల శ్రీకాంత్ , మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు పాటి సంపత్ కుమార్, మండల ఐటిడిపి ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అనంతబాబులా హత్యా రాజకీయాలు చేయడం లేదని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ఎమ్మెల్యే నియోజకవర్గంలో పనిచేస్తుంటే తాను ఇటువంటి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక దళితుడిని చంపి డోర్ డెలివరీలు చేసే సాంప్రదాయం తమ ఎమ్మెల్యేకు లేదని తెలుగు తమ్ముళ్లు దుయ్యబట్టారు. విద్యుత్ చార్జీల విషయం లో అనంత ఉదయ భాస్కర్ మాట్లాడిన మాటలు అర్ధరహితంగా ఉన్నాయన్నారు. గిరిజనులకు వ్యతిరేకంగా జీవో నెంబర్ 3 విషయంలో, వైసీపీ ప్రభుత్వం హయాంలోనే విద్యుత్ చార్జీలను పెంచే విధంగా జిఓ ఇచ్చి నేడు ఎమ్మెల్సీ ఇలా మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలపై అసెంబ్లీలో తన గళాన్ని వినిపించిన మొట్టమొదటి ఎమ్మెల్యే శిరీష దేవి అని పేర్కొన్నారు. గోదావరి వరదల సమయంలో బాధితులకు అండగా నేనున్నానంటూ నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటూ నిత్యవసరాలు, నగదు అందించిన ఘనత తమ ఎమ్మెల్యేకు దక్కుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు తన సొంత వాహనాన్ని అంబులెన్స్గా మార్చి ప్రజాసేవకు అంకితం ఇచ్చారని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా పేద ప్రజలకు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి చేదోడు వాదోడుగా తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు ప్రభుత్వం ద్వారా వైద్య సహాయం నిమిత్తం సహాయం అందేలా చూస్తున్నారని తెలిపారు. నెల్లిపాక గ్రామానికి చెందిన కొత్తపల్లి మోక్షిత అనే బాలిక లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా వైద్య సహాయం నిమిత్తం 22 లక్షలు అవసరం కాగా రూ.11 లక్షలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రోగి కుటుంబ సభ్యులకు అందించినట్లు పేర్కొన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేపై ఇంటిలిజెన్స్ రిపోర్ట్ వ్యతిరేకంగా ఉందని రంపచోడవరం నియోజకవర్గానికి పార్టీ అధిష్టానం నుండి కొత్త ఇన్చార్జిని నియమిస్తున్నారనే మాటలు ఎమ్మెల్సీ అనంతబాబు మాట్లాడుతున్నారని, ఈ విషయంపై తమ అధినేత చంద్రబాబునాయుడు తనకేమైనా చెప్పారా అంటూ, తన వద్ద ఏమైనా ఆధారాలు ఉంటే చూపించాలని, అలాగే ఎమ్మెల్యేను కలవడానికి వస్తున్న ప్రజలను ఎమ్మెల్యే సెక్యూరిటీ, వ్యక్తిగత సిబ్బంది ఇబ్బందులు పెడుతున్నారని మాట్లాడటం చూస్తుంటే ఎన్నికల్లో ఘోర పరాజయం పొందిన తర్వాత ఏం మాట్లాడాలో తెలియక పిచ్చి పట్టి దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఎమ్మెల్సీ అనంతబాబు ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని తెలుగు తమ్ముళ్లు ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ అనంతబాబు ఇటువంటి చౌకబారు రాజకీయాలు, వ్యాఖ్యలు చేయడం మానకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని తెలుగు తమ్ముళ్లు హెచ్చరించారు.

## రెవెన్యూ సదస్సులతోనే భూ సమస్య పరిష్కారం..

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 26, ప్రభాతవార్త



రెవెన్యూ సదస్సులతోనే రైతుల భూ సమస్యలను పరిష్కారం అవుతుందని ఆర్ఎస్ డిప్యూటీ తాసిల్దార్ నానిబాబు అన్నారు. గురువారం సోవ్వా పంచాయితీ దేవుడివలస గ్రామంలో ముగింపు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఆయన ఆర్ఎస్ డిప్యూటీ తాసిల్దార్ నానిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని రైతులు సద్వినియోగపరుచు కొనుకోవాలని ఆయన అన్నారు. భూ సమస్యలను పరిష్కారం సదస్సులతోనే సాధ్యపడుతుందని వీటిని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. 17 రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు నిర్వహించడంతో మ్యూటే షన్ సంబంధించి 26, పట్టాదార్ రీప్లేస్మెంట్ -3, హౌసింగ్ సంబంధించి-1, సీసీ రోడ్డు సంబంధించి-3, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా సంబంధించి -3 ఆర్జీలు వచ్చినట్లు ఆయన అన్నారు. వీటిని పరిష్కరించేందు కు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శెట్టి రవి, మండల సర్వేయర్ సద్దు, పంచాయతీ సర్వేయర్ సంజీత, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ కుమార్, రాంప్రసాద్, ప్రజలు పాల్గొన్నారు.

## కోళ్లకు గ్రామగ్రామాన వ్యాక్సిన్ వేయడానికి ఏర్పాట్లు..

**వార్త ప్రభావం**

రాజవొమ్మంగి, డిసెంబరు 26, ప్రభాతవార్త

మండలంలో బర్డ్ ఫ్లూ వ్యాధితో కోళ్లు చనిపోతున్నాయంటూ పశువైద్యాధికారి వివరణతో గురువారం వార్తలో "బర్డ్ ఫ్లూ వ్యాధితో కోళ్లు మృతి" అంటూ వెలువడిన కథనానికి ఉన్నత స్థాయి అధికారులు స్పందించారు. జిల్లా పశు వైద్యాధికారి సి.హెచ్.నరసిం హులు, అడ్డతీగల ఏ.డి.సి.హెచ్.గణేష్ కొక్కిర తెగులుతో కోళ్లు చనిపోతున్నాయని వెల్లడించారు. గ్రామ గ్రామాన కోళ్లకు వ్యాక్సిన్ వేయడానికి 27 తేదీ నుండి ప్రత్యేక క్యాంప్లు నిర్వహిస్తున్నామని రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.తరుణ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పశువైద్యశాలల్లో మందులు ఉన్నప్పటికీ వ్యాధి సోకిన కొద్ది సమయంలో చనిపోతున్నాయి. ముందస్తు మందులు వేయడానికి అవకాశం ఉండటం లేదని గిరిజనులు వాపోతు న్నారు. కోళ్ల సంపద తరిగిపోతోంది. గిరిజన ప్రాంతంలో ప్రతీ ఇంటా కోళ్లు పెంచుకొంటారు. ఎక్కువ గా కోళ్లు ఉన్నవారు చనిపోవడంతో గిరిజన ప్రజలు నిరుత్సాహానికి గురవుతున్నారు.

## పొగమంచు ప్రమాదాల పట్ల అప్రమత్తత వహించండి

పాడేరు,డిసెంబర్26,ప్రభాతవార్త



ప్రస్తుత శీతాకాలంలో చలితోపాటు విపరీతమైన పొగమంచు వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, పొగమంచు పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా రవాణా శాఖాధికారి లీలా ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వీటిని నివారించడానికి పొగమంచులో ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలని సూచించారు. ఒకవేళ తప్పనిసరిగ ప్రయాణించ వలసి వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రయాణికులకు విజ్ఞప్తి చేసారు. ముఖ్యంగా మార్గంలో ఎడమవైపు మాత్రమే ప్రయాణించాలని, మంచువలన మార్గం కనిపించకపోతే, మార్గం కనిపించేవరకు వేచి వుండాలని సూచించారు. వాహన వేగాన్ని తగ్గించి నడపాలని, హజార్డ్ లైట్స్ ఆన్ చేసి ఉంచాలని, హెడ్ లైట్లో (తక్కువ) బీం లోనే వెలిగించాలని, మలుపు తిరగడానికి 10 సెకండ్ల ముందే ఇండికేటర్ వేయాలని, విండ్షీల్డ్, రియర్ మిర్రర్ను క్లీన్గా ఉంచాలని, ప్రయాణానికి సరిపడ సమయం కేటాయించుకోవాలని సూచించారు. అదేవిధంగా సడన్ బ్రేక్ వేయరాదని, రోడ్ మార్జిన్ గమనిస్తూ వాహనము నడపాలని, ఘాట్ రోడ్లలో 40కి.మీ మించి వాహనం నడపరాదని, హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగ ధరించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. రాంగ్ పార్కింగ్ చేయరాదని, తప్పనిసరి పరిస్థితిలో ఇండికేటర్ వేసివుంచాలని, మత్తు పదార్థాలు సేవించి, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనము నడపరాదని కోరారు.

## దిశా సమీక్షలో పలు సమస్యలపై ప్రస్తావన..

పాడేరు,డిసెంబర్26,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు హాజరయ్యారు. ఈ సమావేశంలో పాడేరు శాసన సభ్యులు విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో నెలకొన్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు దృష్టికి తీసుకు వెళ్ళారు ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా ఇళ్లు మంజూరు చెయ్యాలి అలాగే ప్రతి గ్రామంలో జలజీవన్ పథకం కింద ఇంటింటా కొళాయిలు వేయాలి, మారుమూల గ్రామాల్లో అనారోగ్యాలకు గురై అత్యవసర వైద్య సేవలు అందక చాలా ప్రాణాలు కోల్పోతున్నారు అందుకు రోడ్లు వేస్తే వైద్య సేవలు అందించడానికి అన్నివిధాలుగా సదుపాయాలు కలుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనూజ రాణి, అరకు శాసన సభ్యులు రేగం మత్స్యలింగం, పాడేరు పీవో అభిషేక్, రంపచోడవరం పీవో కట్ట సింహ చలం, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేరని వారిని చేర్చాలి : ఎంపీడీఓ

రాజవొమ్మంగి, డిసెంబరు 26, ప్రభాతవార్త



మండలంలో ఇంకా హౌస్ హోల్డ్ సర్వేలో నమోదు కాని వారిని చేర్చే పూర్తి చేయాలని ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్ని పంచాయితీలు కార్యదర్శులు, డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్లకు సూచించారు. గురువారం మండలపరిషత్ కార్యాలయంలో అన్ని పంచాయితీల ప్రగతిపై సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ రైతులకు ఇ.కె. వై.సి చేయించవలసినారు. పాఠశాలల్లో శానిటేషన్, పీసా ఎన్నికలు జరగనున్నందున అవగాహన జరిగింది. గ్రామీణ పథకాల క్లోరినేషన్, ప్రభుత్వ పథక ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి అవ్వడానికి లబ్ధిదారులను చైతన్య పర్చాలన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించాలని డ్రై డే, ఫ్రైడే చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఇన్ఛార్జి ఇ.ఓ.పి.ఆర్.డి. కోటేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాసరావు, కిషోర్, వంశీ, శిరీష, బాలిరెడ్డి, నాగూర్ వల్లి, రాంబాబు, శ్రీనివాస్, రాంబాబు, హేమశ్రీ, కృష్ణమూర్తి, డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ కార్యక్రమం

పాడేరు,డిసెంబర్26, ప్రభాతవార్త



పాడేరు మండలం కించూరు పంచాయతీ కించురు, బొంజంగి, దోనులు బంట్రోతుపుట్టు గ్రామాల్లో తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు నిర్వహించినట్లు తెలుగు యువత రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మూర్తిబాబు, కోడా రామా రావు, భీమలింగం తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల గురువుల సమస్యలు పరిష్కరించాలి : ఆదివాసీ పార్టీ

పాడేరు,డిసెంబర్26, ప్రభాతవార్త



గురుకుల గురువుల సమస్యలు పరిష్కరించాలని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. గత 41 రోజుల నుండి ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు తమను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులనుండి కాంట్రాక్టు ఉద్యోగులుగా మార్పు చేయాలని చేస్తున్న రిలే దీక్ష శిబిరానికి సందర్శించి, వారి రిలే దీక్షకు భారత్ ఆదివాసీ పార్టీ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాలలో ఔట్ సోర్సింగ్ చేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిశీలించి, మెగా డీఎస్సీ లో రిక్రూట్మెంట్ నుండి ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్న 1402 పోస్టులను మినహాయించాలని, గురుకుల ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు లెక్చరర్లను కాంట్రాక్టు ఉద్యోగులుగా మార్చాలని, జిఓ3 స్థానంలో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేసిన తరువాత ఏజెన్సీ ప్రాంతంలో స్పెషల్ డిఎస్సీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు.

## జనవరి 31, ఫిబ్రవరి ఒకటి, రెండు తేదీలలో అరకు ఉత్సవాలు

పాడేరు,డిసెంబర్26, ప్రభాతవార్త



జనవరి 31వ తేదీ నుండి మూడు రోజుల పాటు అరకు ఉత్సవాలను ఘనం గా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పర్యాటక మండలి. చైర్మన్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. గురువారం కలెక్టర్ చాంబర్లో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన పర్యాటక అభివృద్ధి సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడు తూ, మారేడుమిల్లి ఉత్సవాలు ఫిబ్రవరి 23, 24, 25 తేదీలల్లో మారేడుమిల్లిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అరకు, బొర్రాగుహలును ప్లాస్టిక్ ఫ్రీ డెస్టినేషన్గా ప్రకటించడం జరిగిందని, అందుకు అనుగుణంగా ఆయా ప్రాంతాలలో చిన్న సైజు నునిడ్ రెండు లీటర్ల వరకు గల ప్లాస్టిక్ నీటి బోటల్స్ను కూడా నిషేదించడం జరిగిందని స్పష్టం చేసారు. ఆయా ప్రాంతాలను సందర్శించే పర్యాట కులు ప్లాస్టిక్కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆయా ప్రాంతాలలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగం, కొనడం, అమ్మడం లాంటి వ్యవహారాలు నిషిద్ధమని స్పష్టం చేసారు. ఈ నిబంధ నలు జనవరి ఒకటి నుండి అమలులోకి వస్తాయన్నారు. అరకు, మారేడుమిల్లి ఉత్సవాల నిర్వహణకు మూడేసి కోట్ల రూపాయలు మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వానికి నివేదికలు సమర్పించడం జరిగిం దని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఎం.జే అభిషేక్ గౌడ, పాడేరు ఐటిడి ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, డిఆర్ఓ పద్మలత, జిల్లా పర్యాటక అధికారి వి. దాస్ తదితరులు పాల్గొన్నారు.

## యు.టి.ఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ పోస్టర్స్ ఆవిష్కరణ

రాజవొమ్మంగి, డిసెంబరు 26, ప్రభాతవార్త



రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం మండల యు.టి.ఎఫ్ అధ్యక్షులు పరిశిక సుబ్బారావు అధ్యక్షతన జనవరి 5,6,7,8 తేదీలలో కాకినాడలో జరుగు యూటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకల మహాసభల ఆహ్వాన పత్రికను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. వి.గోపాలకృష్ణచే అవిస్కరణ జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సుబ్బారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ 1974 ఆగస్టు 10వ తేదీన ఒక చారిత్రక ఆధారంగా ఆవిర్భవించబడిందన్నారు. ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత అమరజీవి చిన్నపాటి లక్ష్మయ్య ఆసియా సాధన లక్ష్యంగా ఏర్పడి యుటిఎఫ్ విద్యారంగం వికాసం ఉపాధ్యాయ సంక్షేమం తద్వారా సామాజిక అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. యు.టి.ఎఫ్ ఏడు వేల మందితో ప్రారంభమైన యుటిఎఫ్ రాష్ట్ర విభజన నాటికి ఉమ్మడి రాష్ట్రంలో 1,30,000 మంది సభ్యులతో కలిగి అతిపెద్ద సంఘంగా గుర్తింపు పొందిందని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె.శ్రీను మాట్లాడుతూ యుటిఎఫ్ ఆర్థిక క్రమశిక్షణ కలిగే రాజీలేని అవినీతి వ్యతిరేక పోరాటాలు చేస్తూ.. పిడిఎఫ్ బలపరిచిన యుటిఎఫ్ అభ్యర్థులను పలుమార్లు ఎమ్మెల్సీలుగా గెలిపించుకుని దమ్మున్న సంఘంగా రాష్ట్రంలో నిలిచిందన్నారు. సంఘం ఏర్పడి 50 వసంతాలు పూర్తి చేసుకున్నందుకు గాను కాకినాడలో నాలుగు రోజులపాటు జరిగే కార్యక్రమాలకు యుటిఎఫ్ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వెల్లడించారు. జిల్లా కార్యదర్శి మిరియాల రమేష్ బాబు, గౌరవ అధ్యక్షులు కారం రాంబాబు, సహాయ అధ్యక్షులు గోలగాని శ్రీను, మహిళా సహాయ అధ్యక్షులు కోడూరి లోవరాజు, మహిళా కార్యదర్శి టి.లక్ష్మీప్రసన్న, కోశాధికారి అవూరి సతీష్. కుటుంబ సంక్షేమ కార్యదర్శి బి.శ్రీను, జిల్లా కౌన్సిలర్లు తీగల బొజ్జయ్య, మఠం ఉదయ్, దాసరి పైడిమల్లి, పొట్టబోయిన రమణ, బీరబోయిన వెంకటలక్ష్మి, గుమ్మడి నానాజీ, సిపిఎస్ కన్వీనర్ తాడే. వి.యల్ మూర్తి, పత్రిక కార్యదర్శి మఠం శేఖర్ బాబు, మండల కార్యదర్శి బీరబోయిన మురళి, పుల్లి రామకృష్ణ, మిరియాల. సత్యవతి, చోడి రాధ, నీలాద్రి రాజుబాబు, జంపా రాంబాబు, ఈక గోపి, బి.నాగేశ్వరరావు, టి.జ్యోతి, రెడ్డి లక్ష్మి, గోము, అప్పారావు పాల్గొన్నారు.

## ఘనంగా సీపీఐ 100వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు

కొయ్యూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త



దున్నేవాడిదే భూమి నినాదంతో ప్రజా పోరాటాలతో వందేళ్ళ చరిత్రలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కార్మి కుల హక్కుల కోసం పోరాడి అనేక విజయాలను సాధించి నేటికీ వందవ ఏడాదిలో అడుగు పెడుతున్న నేపథ్యంలో పార్టీ త్యాగాలు మరువలేనివి అల్లూరి జిల్లా సీపీఐ పార్టీ ప్రధాన కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. మండలంలోని అంతాడ పంచాయితీ మునసలలో గురువారం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ– సీపీఐ పార్టీ గిరిజన, బడుగు బలహీనర్గాలకు హక్కులకోసం ఎందరో నాయకుల ప్రాణాల త్యాగపలమే నేడు పార్టీ ఏజెన్సీ, మైదాన ప్రాంతాల్లో చెక్కు చెదరలేదన్నారు. అనేక పోరాటాలతో దున్నేవాడిదే భూమి నినాదంతో స్వర్గీయ మేకా సూరిబాబు నాయకత్వాన ఏభై వేల ఎకరాల భూములను గిరిజనులకు పంచిన ఘనత సీపీఐ పార్టీదే అన్నారు. ఈ వందేళ్ళ చరిత్రపై గ్రామ గ్రామాన ఉద్యమ స్ఫూర్తితో పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని జిల్లా కార్యదర్శి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండల సీపీఐ పార్టీ నాయకులు దేముడు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉల్లి సత్య నారాయణ, మహిళా నాయకురాలు వంతాల లక్ష్మి, వియ్యపు నానాజీ, సత్యవేణి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో సమస్యలన్నీ సత్వర పరిష్కారం

కొయ్యూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త



గ్రామాల్లో కొన్నేళ్లుగా పరిష్కారంకాని భూ సమస్యలు, పట్టాల పొందటంలో సరిహద్దు సమస్యలకు సత్వరమే పరిష్కారం కల్పించుటకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తహసీల్దార్ ప్రసాద్ అన్నారు. మండలంలోని బంగారంపేటలో గురువారం స్థానిక సర్పంచ్ కురుజు పెంటమ్మ అధ్యక్షతన రెవి న్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డి పారం పట్టాలు, అర్ఓఎఫ్అర్, బంజర్లకు పట్టాఇవ్వాలని పలువురు రైతులు వినతి పత్రాలను అందించారు. సదస్సులో 80 వినతులు వచ్చినట్టు తెలిపారు. అనంతరం తహసీల్దార్ ప్రసాద్ కు సర్పంచ్ పెంటమ్మ దుస్సాలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన వినతులను సమగ్రంగా పరిశీలించి అర్హత ఉన్న వారందరికీ ఎటువంటి అభ్యంతరాలు లేకపోతే వారందరికీ పట్టాలు అందిస్తామన్నారు. ఈ సదస్సులో అర్ఐ రాజన్నదొర, సర్వేయర్ మూర్తి, స్థానిక విఆర్ఓ జోగులమ్మ, అంతాడ విఆర్ఓ డి.పద్మ, టీడీపీ నాయకులు లగిజే బాలరాజు, పి. రాజు, కాకూరి చంద్రరావు, ఉల్లి గంగరాజు, వణగిరి శ్రీను, పలువురు రైతులు పాల్గొన్నారు.

## గృహ అర్హుల జాబితాను పట్టించుకోండి ..

రాజవొమ్మంగి, డిసెంబరు 26, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో 2023.24సం., 2024..25 సం.లో పి.ఎం.జన్మన్ పథకంలో 764 మందిని అర్హులుగా గుర్తించగా, వారిలో 130 మంది పేర్లు ఆన్లైన్లో కన్పించడం లేదని రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి జిల్లా కలెక్టర్కు గురువారం జరిగిన మోనటరింగ్ సమావేశంలో వెల్లడించారు. గృహ నిర్మాణ లబ్ధిదారుల అందరికీ ఉపాధి హామీ ద్వారా పేమెంట్స్ సకాలంలో అందేలా సహకరించాలని ఎంపీపీ కోరారు. అరకు ఎంపీ తనుజారాణి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





## నాన్నసంకల్ప బలంతోనే ముందుకు వెళ్తున్నా..

పాడేరు,డిసెంబర్25,ప్రభాతవార్త



పాడేరు మాజీ ఎమ్మెల్యే, తన తండ్రి స్వర్గీయ కొట్టగుల్లి చిట్టి నాయుడు సంకల్ప బలమే తనను ముందుకు నడిపిస్తుందని ఆయన ఆశయాలు సాధించే దిశగా ఈ ఐదేళ్ళు తాను శాసనసభ్యులుగా ప్రజలకు సేవలు అందిచానని పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మాజీ శాసనసభ్యులు స్వర్గీయ కొట్టగుల్లి చిట్టినాయుడు 13వ వర్ధంతి పురస్కరించుకుని పాడేరు పట్టణం ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో ఉన్న మణి కంఠ లాడ్జి ఎదురుగా ఉన్న స్వర్గీయ కొట్టగుల్లి చిట్టినాయుడు కాంస్య విగ్రహానికి కుమార్తె,మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డా.తమర్భ నరసింగరావు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, కొట్టగుల్లి సింహాచలంనాయుడు,కుమార్తె కొట్టగుల్లి చిన్ని తదితరులు కెసిఎన్ విగ్రహానికి పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేద మహిళలకు,పేదలకు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, నరసింగరావు, సుబ్బారావులు చేతుల మీదుగా రగ్గులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మిమాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిట్టినాయుడు తమకు దూరమై 13 సంవత్సరాల పూర్తయిందని భగవంతుడు తమ కుటుంబానికి తీరని లోటును మిగిల్చారని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. "మీ అందరి దయ, ఆశీర్వాదం, మీరు చూపించిన ప్రేమతోనే మీ స్థాయిలో ఈ స్థాయికి రాగలగం" అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇంతకాలం మమ్మల్ని ఆదరిస్తున్న మీ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఏజెన్సీలోనే మచ్చలేని నాయకుడిగా అందరినీ పేరు పెట్టి పిలిచే వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్న తన తండ్రి చిట్టినాయుడు అని తెలియజేసేందుకు తాను ఎంతో గర్వపడుతున్నట్లు చెప్పారు. తండ్రి బాటలోనే తాను నడుస్తున్నానని ఆమె చెప్పారు. ఆయన ఎక్కడ ఉన్నా ఆయన ఆశీర్వాదం మనందరి పైన ఉండాలని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని శ్రీ శ్రీ పాడేరు మోదకొండమ్మకు ఆయన ఎంతగా పూజించే నీలకంటేశ్వర స్వామిని కోరుకున్నట్లుగా భాగ్యలక్ష్మి చెప్పారు. కెసిఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొట్టగుల్లి సింహాచలం నాయుడు, కొట్టగుల్లి సుబ్బారావు, పలాస కృష్ణారావు మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్య దొర, లకే అబ్బాయి దొర, శోభ తిరుపతిరావు, శోభ నాగభూషణం రాజు, వంతినభ రాజు బాబు, వెంగడ బలరాం మజ్జి, సీనియర్ టిడిపి నాయకులు రొబ్బి రాము, పేరూరి రామకృష్ణ, సిద్దినాతి కొండల రావు, లకే రామకృష్ణ, సోనాయి గంగరాజు, లాయయత్ తమర్భ ప్రసాద్ నాయుడు, గబ్బడ చిట్టిబాబు, కొట్టగుల్లి కొండజీ, మోహన్, నాగేంద్ర, నానీ, నగేష్, నవీన్, అభిమానులు, కుటుంబ సభ్యులు, బందు మిత్రులు గ్రామ పెద్దలు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## ఎమ్మెల్యే శిరీషాదేవిపై అనంత బాబు వ్యాఖ్యలు అర్థరహితం

వి.ఆర్.పురం,డిసెంబర్ 26,ప్రభాతవార్త



ఎమ్మెల్యే శిరీషాదేవిపై, ఎమ్మెల్సీ అనంత బాబు వ్యాఖ్యలు అర్థరహితని తెలుగుదేశం నాయ కులు తీవ్రంగా ఖండించారు. గురువారం రేఖపల్లిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరి గింది. సమావేశంలో ఆ పార్టీ మండల అధ్య క్షులు ఆచంట శ్రీను మాట్లాడారు. కలకాలం అధికారం తమదేనని కలలుగన్న అనంతబాబు, అధికారం కొల్పోయాక ఏం చేయాలో, ఏం మాట్లాడాలో అర్థంకాక, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక, ఎమ్మెల్యే శిరీషాదేవిపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్సి అనంతబాబు తన పద్ధతి మార్చుకోవాలని హిరువు పలికారు. రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజేషన్ కార్యాదర్శి బొర్రా నరేష్, ఎస్.టి సెల్ నాయకులు బురకా కన్నారావు, బొర్రా నరసింహారావు, ముత్యాల రామారావు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల రక్షణకు పోరాడే అభ్యర్థులను పీసా కమిటీలను ఎన్నుకోవాలి..

అరకులోయ, డిసెంబర్ 26, ప్రభాతవార్త



భారత రాజ్యాంగం ఆదివాసీలకు కల్పిం చిన హక్కులకై పోరాడే అభ్యర్థులను పీసా కమిటీలు ఎన్నుకోవాలని, జివో నంబర్ 3 అమలు, స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడు దలకు సన్నద్ధం కావాలనీ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటి అధ్యక్ష, కార్యదర్శులు లోతా రాంబాబు, కిల్లో సురేంద్ర విజ్ఞప్తి చేసారు. గురువారం విలేకరులతో వారు మాట్లాడుతూ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతమైన పాడేరు, రంపచోడవరం, ఏలూరు ఏజెన్సీ, మన్యం పార్వతీపురం జిల్లాల్లో పీసా కమిటి ఎన్నికలు జరపాలని నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర అటవి సంరక్షణ చట్టాన్ని సవరించి, షెడ్యూల్ ప్రాంతంలో గ్రామసభల హక్కులను హరించి ఆదివాసీల అడవి నుండి దూరం చేస్తుందని అన్నారు. ఏజన్సీ ప్రాంతంలోని పీసా, గ్రామ సభలను ఉల్లంఘించి గత వైసీపీ ప్రభుత్వం చేసుకున్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలను నేటి కూటమి ప్రభుత్వం కూడ అమలు చేస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం పీసా, గ్రామ సభల సర్వ అధికారాలు ధ్వంసం చేస్తు వాలంటీర్ వ్యవస్థ తీసుకొచ్చి, పీసా గ్రామ సభల అధికారాలు తుంగలో తొక్కిందని, భారత రాజ్యాంగం ఆదివాసిలకు కల్పించిన హక్కులకై పోరాడే అభ్యర్థులను పీసా కమిటిలు ఎన్నుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం విజ్ఞప్తి చేస్తుదని తెలిపారు. పీసా చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో సంక్షేమ పదకాలు అమలు, ఏ నిర్మాణం చెయ్యాలన్న పీసా గ్రామ సభలకున్న సర్వ హక్కులు ధ్వంసం చేస్తు పరిపాలన సాగుతున్నదని చెప్పారు. బోయ వాల్మీకిలను గిరిజన జాబితాలో చేర్చేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ఆదివాసీలు అడ్డుకోవాలన్నారు. పీసా కమిటి ఎన్నికల్లో ఆదివాసీ హక్కులు,చట్టాలు రక్షణకు పోరాడే అభ్యర్థులను ఎన్నుకుని, రాబోయే కాలంలో జివో నంబర్ 3అమలు, స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు పోరాడేందుకు సిద్ధం కావాలని, షెడ్యూల్ ఏరియాలో కల్పించిన హక్కులు రక్షణకు సిద్ధం కావాలని ఆదివాసీ గిరిజన సంఘం పిలిపినిస్తుందన్నారు.

## రెండు గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభలు


రాజవొమ్మంగి, డిసెంబరు 26, ప్రభాతవార్త



గురువారం దూసరపాము పంచాయితీలో గల సుబ్బంపాడు, ఎర్రంపాడు గ్రామాల్లో సర్పంచ్ చీడి శివ అధ్యక్షతన రెవిన్యూ గ్రామసభలు రెవెన్యూ ఇన్స్పెక్టర్ చెల్ల య్యమ్మ పర్యవేక్షణలో నిర్వహించారు. సుబ్బంపాడులో నాలుగు అర్జీలు వచ్చా యని విఆర్వో అన్నిక శ్రీనివాస్ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఆర్.ఐ చెల్లయ్యమ్మ, విఆర్వో అన్నిక శ్రీనివాస్, సర్వేయర్ వడుగుల రాంబాబు, ప్రజలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

చింతూరు డిసెంబర్ 26 ప్రభాతవార్త



చింతూరు లారీ ఆఫీస్ సమీపంలో మృతి చెందిన సుమారు 35 -40 సంవత్సరాలు వయసున్న ఒక గుర్తు తెలియని, మగ వ్యక్తి (యాచకుడు) మృతి చెందినట్లు పోలీసుకు సమాచారం అందింది. విచారణ చేపట్టగా కొంతకాలంగా చింతూరు పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ భిక్షాటన చేస్తూ, చింతూరు సెంటర్లో నివసిస్తూ ఉండేవాడు అని, గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సిమెంట్ షాపు, లారీ ఓనర్స్ అసోసియేషన్ బిల్డింగ్ దగ్గర, ది.25.12.2024 రాత్రి చనిపోయి ఉండగా వీఆర్వో సమాచారం మేరకు అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది చింతూరు ఎస్ ఐ రమేష్ ప్రభతవార్తకు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

పాడేరు,డిసెంబర్26, ప్రభాతవార్త

ఈ నెల 27 వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు అనంతగిరి మండలం లోని 33/11కేవీ భీమవరం సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ భీమవరం ఫీడర్ మరమ్మతులు నిమిత్తం భీమవరం, గరుగుబిల్లి,, భీంపోలు గ్రామాలూ కు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండును. వినియోగదారులు గమనించి సహకరించ వలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ వి యన్ ఎం అప్పారావు పేర్కొన్నారు.కావునా విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని ఈ ఈ అప్పారావు కోరారు.

## రాధా రంగ రాయల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వంగవీటి విగ్రహావిష్కరణ

విశాఖపట్నం, డిసెంబర్, 26, ప్రభాతవార్త



స్వర్గీయ వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతి సందర్భంగా రాధా రంగ రాయల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 44వ వార్డులో ఉన్న అక్కయ్యపాలెం పార్కులో వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉత్తర నియోజకవర్గం బిజెపి పార్టీ సభ్యులు శ్యామల దీపక్ , సునీల్ టిడిపి సభ్యు లు మౌర్య సింహ విద్యాసి విగ్రహావిష్కరణ చేశారు వంగవీటి మోహన్ రంగ విగ్రహం విశాఖపట్నంలో మొట్టమొదటిసారిగా పెట్టడం చాలా ఆనందకరంగా ఉందని ఈ విగ్ర ప్రతిష్టకు అహర్నిశలు కృషిచేసిన రాధా రంగ రాయల్ అసోసియేషన్ అధ్యక్షులు గాదే బాలాజీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని రంగ ఒక కులానికి ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని పేద బలహీన బడుగు వర్గాలకు సంబంధించిన వ్యక్తి అని ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని వంగవీటి ఆంధ్ర రాష్ట్ర పేద ప్రజలు గుండెల్లో ఉండే వ్యక్తిని కొనియాడారు ఈ సందర్భంగా కార్యక్రమంలో గాదె బాలాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రంగా గారి విగ్రహావిష్కరణ కార్యక్రమం విశాఖలో చేయగలిగామని అలాగే రాష్ట్రంలో విజయవాడకు రంగా గారి పేరు పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరడమైనది ఈ విషయమై వారు కూడా సానుకూలంగా స్పందించారు అని అంతేకాకుండా రంగా గారి కోసం ఏ కార్యక్రమం చేపట్టడానికైనా మా ఈ రాధా రంగా రాయల్ అసోసియేషన్ ముందుంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో మెగా రక్తదాన శిబిరం ఉచిత కంటి వైద్య మరియు సుమారు 500 మందికి అన్న వితరణ కార్యక్రమం చేసారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బాణాల శ్రీనివాస, ఉషశ్రీ , శ్రీవాణి, బిశెట్టి వరలక్ష్మి, గాదె బాలాజీ, టి శ్రీనివాసరావు, గోవింద్, శివ గుడివాడ ప్రభాకర్, దినకర్ తదితరు పాల్గొన్నారు

## అనంతుని సన్నిధిలో రెండు రోజుల పాటు నవనీతోత్సవం



పద్మనాభం, డిసెంబర్, 26, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంత పద్మనాభస్వామి సన్నిధిలో ఉన్న కుంతీ మాధవ స్వామి ఆలయంలో రెండు రోజుల పాటు నవనీతోత్సవంను ఆలయ ఈ.ఒ.నానాజీబాబు ఆధ్వర్యంలో ఆలయ ఉత్సవ కమిటీ సహాయంతో నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు సీతారామాంజనేయస్వామి చెప్పారు. పూర్వం నుండి వస్తున్న సాంప్రదాయ ప్రకారం ధనుర్మాస ఉత్సవాలలో బాగంగా ఈనెల 27,28వ తేదీలలో నవనీతోత్సవంను నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు.గురువారం అర్ధరాత్రి నుండి స్వామివారికి అర్చకులు వెన్న అలంకరణ చేయనున్నారు.శుక్రవారం వేకువ జామునుండి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించనున్నారు. ఈ ఉత్సవను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ ప్రతినిధులు కోరారు.

## వైభవంగా స్వాతి నక్షత్ర హోమం



సింహాచలం, డిసెంబర్, 26, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం, శ్రీ వరాహలక్ష్మి నృసింహస్వామి ఆలయంలో స్వామివారి స్వాతి హెూమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరక స్వామివారి స్వాతి హెూమమునకు ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 54 జంటలు పాల్గొన్నాయి. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు అర్చక స్వాములు స్వామివారిని సర్వాభరణాలతో గోవిందరాజు స్వామిని,మరోవైపు శ్రీ సుదర్శన చక్ర పెరుమాళ్ ను వేద మంత్రాలతో మృధు మధుర మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తముగా పూజాది కార్యక్రమాలు జరిపించారు అధిక సంఖ్యలో భక్తులు పూర్ణహుతి లో పాల్గొన్నారు భక్తులకు గోత్రనామాలతో పూజలు జరిపించి దంపతులను శేష వస్త్రంతో సత్కరించి వేద పండితులచే ఆశీర్వచనం యజ్ఞ ప్రసాదం, అందజేశారు. యజ్ఞంలో పాల్గొన్న భక్తులంతా సింహాద్రినాధుడు ను దర్శించుకుని సేవించుకున్నారు

### ఆపన్నుల ఆఖరి మజిలీలోనూ
## ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చేయూత

విశాఖపట్నం, డిసెంబర్, 26, ప్రభాతవార్త



ఆపద అంటే నేనున్నానంటూ ఎల్లప్పుడూ ముందుండే ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత, ప్రముఖ సంఘసేవకులు, సినీ నిర్మాత, టిడిపి నాయకులు, ఏపీ ఫిలిం ఫెడరేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు డా.కంచర్ల అచ్యుతరావు.. ఆపన్నుల ఆఖరి మజిలీలోనూ చేయూతనందిస్తూ.. తన ఉదారతను చాటుకుంటున్నారు. విశాఖ కేంద్రంగా నిర్విరామంగా చేస్తున్న సేవా కార్యక్రమాలకు తోడుగా ఇపుడు నిరుపేద కుటుంబాల్లో ఎవరైనా కాలం చేసినా వారి అంత్యక్రియలను కూడా ఈయనే తన సొంత ఖర్చులతో చేయిస్తూ.. స్థానికుల మన్ననలు పొందుతున్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన వడ్డాది రత్నం కుటుంబ సభ్యులకు చేయూనందించారు. ఈ సందర్భంగా డా. కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా చేపట్టే సేవా కార్యక్రమాల్లో అనాధ శవాలకు అంత్యక్రియలతోపాటు.. నిరుపేద కుటుంబాల్లో ఎవరైనా కాలం చేస్తే వారికి తమవంతు సహకారం అందించేందుకు దహన ఖర్చులు కూడా తామే బరించి కార్యక్రమం చేపట్టేందుకు తమ ట్రస్టు ఇబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు.

## పోర్టు జీజే హాస్పిటల్‌ను ప్రైవేటీకరణ చేయవద్దు



విశాఖపట్నం, డిసెంబర్, 26, ప్రభాతవార్త

పోర్ట్ జి జె హాస్పిటల్ ప్రైవేట్ కి ఇవ్వొద్దని టెండర్ రద్దు చేయాలని అఖిల పక్ష కార్మిక సంఘా ల ఆధ్వర్యంలో గురువారం సీఐటీయూ పోర్ట్ డీ ఎల్ బి కార్మికసంఘాల సారథ్యంలో జరిగింది. ఈ ధర్నా ను ఉద్దేశించి కామ్రేడ్ వి ఎస్ పద్మనాభరాజు మాట్లాడుతూ హాస్పిటల్ ఖర్చుల ను తగ్గించి మెరుగైన వైద్యం అందించడానికి కార్పోరేట్ చేస్తున్నాం అన్న మాట పచ్చి అబద్దం విలువైన హాస్పిటల్ భూములను చవగ్గా కాజేయడానికే అన్నారు. 87 రోజులుగా అన్ని యూనియన్స్ పోరాటం చేయబట్టే హాస్పిటల్ టెండర్స్ వేయడానికి జంకుతున్నారు. సుమారు 40వేల మంది ఆరోగ్యాలతో యాజమాన్యం చెలగాటం ఆడాలని చూస్తుంది. గతంలో మనకు అనుభవం వుంది ప్రైవేట్ వారు మనకు సేవ చేయాలని ఎందుకు చూస్తారు లాభాలు గురుంచి చూస్తారు కానీ మనకి మెరుగైన వైద్యం అందిస్తారన్నది కలలో కూడా జరగదు. మన పోర్ట్ ప్రతి సంవత్సరం వందల కోట్లు లాభాలను అర్జిస్తుంది మేనేజ్మెంట్ అనుకున్నట్టు వందల కోట్లు పెట్టుబడి పెట్టకుండా ప్రతి సంవత్సరం కొద్దిగా కొద్దిగా మానకొచ్చిన లాభాలతోనే నిపుణులైన డాక్టర్స్,సిబ్బంది మరియు అధునాతన వైద్య పరికరాలు కొనుగోలు చేసి అభివృద్ధి చేయవచ్చును అని తెలిపారు. నిరసన లో అధ్యక్షులు జక్కాన సత్యనారాయణ,ఆర్గనైజింగ్ సెక్రటరీ పూరుకూటి రామలింగేశ్వర రావు,,వి ఎన్ మూర్తి,కొల్లాబత్తుల విజయకుమార్,నర్సింగ్,శ్రీనివాస్ సిహెచ్ డీ యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## రైతులు అధిక దిగుబడును ఇచ్చే రకాలని ఆశ్రయించాలి..



చింతపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త

జాతీయ ఆహార భద్రతా పథకంలో అధిక దిగుబడినిచ్చే రకాలు గిరిజన రైతులకు పలు రకాల పంటలను పరిచయం చేస్తు న్నామని చింతపల్లి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని పోతురాజు గున్నల మల్లవరం గ్రామాల్లో రైతులతో క్షేత్రస్థాయి సమావేశాలను నిర్వహించారు. జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా మండలంలో అధిక దిగుబడి నిచ్చే స్వల్పకాలిక ఆధునిక వరి వంగడా లను రైతులకు రాయితీపై పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు. వరుసలలో వరి నాట్లు వేయడం కాలిబా టలు తీయడం సూడోమోరాస్తో విత్తన శుద్ధి సకాలంలో కలుపు తీయడం వంటి విధానాలు ఆచరించ డంపై ఆయన రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## కొయ్యూరు, మంప పోలీస్ స్టేషన్లను డిఎస్పీ తనిఖీ

కొయ్యూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు, మంప పోలీస్ స్టేషన్లును చింతపల్లి డిఎస్పి షాబాజ్ అహ్మద్ గురువారం తనిఖీ చేశారు. ఈ మేరకు ఇక్కడ ఉన్న రెండు పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీల్లో భాగంగా అన్నీ రికార్డులను, పోలీస్ స్టేషన్లు పరిస్థితి, సెక్యూర్టీ ఏర్పాట్లు తదితర అంశా లపై ఆయన పరిశీలించి క్షుణ్ణంగా తనిఖి చెశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, కొయ్యూరు ఎస్ ఐ కిషోర్ వర్మ, మంప ఎస్ ఐ శంకరరావు లతో సమావేశమై ఆయా స్టేషన్లులో ఏడాది పాటు వివిధ కేసుల్లో లభ్యమైన గంజాయి నిల్వలను డిఎస్ పి పరిశీలించారు. గడిచిన ఏడాదిగా రెండు స్టేషన్లు పరిధిలో నమోదు అయిన కేసులపై వాటి పరిష్కారం, పురోగతి పట్ల ఆయన సమీక్షించారు. అనంతరం స్టేషన్లు భద్రత వైఫల్యాలను సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నట్టు సిఐ వెంకటరమణ, ఎస్ఐలు కిషోర్ వర్మ, శంకరరావు లు తెలిపారు. స్టేషన్లు తనిఖీ చేసిన డిఎస్పీ షాబాజ్ అహ్మద్ సంతృప్తి వ్యక్తం చేసినట్టు వారు తెలిపారు. ప్రధానంగా మారుమూల గ్రామాల్లో గిరిజనులకు గంజాయి పంట నిర్మూలన, అక్రమ రవాణా జోలికి వెళ్ళే వాళ్ళను గుర్తించి అవగాహన పరచటం ద్వారా మండల పరిదిలో గంజాయి నివారణ కు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిఎస్పీ సిఐ, ఎస్ఐలకు ఈ తనిఖీల్లో ఆదేశించినట్టు సి ఐ వెంకటరమణ, ఎస్ ఐ లు కిషోర్ వర్మ, శంకరరావులు తెలిపారు.

## వాలంటీర్ల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

పాడేరు,డిసెంబర్26,ప్రభాతవార్త



వాలంటీర్ల దీక్షతోనైనా బకాయి పడ్డ 7 నెలలు వేతనాలు చెల్లించాలి, 10వేల వేతనంతో తిరిగి విధుల్లో తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం నిర్వహిస్తామని అల్లూరు జిల్లా వాలంటీర్ల సంఘం గౌరవాధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం అల్లూరు జిల్లా కేంద్రం ఐటిడిఏ ఎదురుగా,వాలంటీర్లు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చి న్నయ్య పడాల్ మాట్లాడుతూ, వాలంటీర్ల మీద రాజకీయ కక్షలు వద్దని రెండు లక్షల 50 వేల మంది నిరుద్యోగులు అన్న విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు. 2 లక్షల 50 వేల మంది వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అనుకుంటే ఎందుకు వైసిపి ఓటమి పాలైందని గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థ పెట్టి చాలా తక్కువ జీతాలు ఇచ్చి వేట్టి చాకిరి చేయించుకున్నారని మండి పడ్డారు, పదివేలు జీతంతో వాలంటీర్ వ్యవస్థ కొనసాగిస్తానని ఎన్నికల పోస్టులో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు, 27,28,రెండు రోజులు కూడా ఈ దీక్షలు కొనసాగుతాయని అన్నారు,ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎల్.సుందర్ రావు వార్డు గ్రామ వాలంటీర్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,ప్రసాద్, కొండబాబు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆంధ్ర యూనివర్సిటీలో కోచ్‌గా నియమితులు అవ్వడం హర్షణీయం

చింతపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త



తమిళనాడులో జరగబోయే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కోకో పోటీలకు ఆంధ్ర యూనివర్సిటీ తమ కళాశాల లో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కెతరపున ఎంపిక అయిన ఫిజికల్ డైరెక్టర్ శివరాం ని చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం విజయ భారతి అభినందించారు. తమ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కె.శివరాం తన ప్రతిభతో ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్నారన్నారు. తమ కళాశాల నుంచి ఈ ఘనత సాధించిన మొదటి వ్యక్తిగా శివరామును ఆమె కొనియాడారు. ఈ మంచి తలను తమ కళాశాలకు మంచి పేరును గుర్తింపును తెచ్చిపెడుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మున్ముందు తమ కళాశాలను వివిధ రంగాలలో ముందు ఉంచేందుకు అధ్యాపకులు అందరూ కృషి చేయాలని ఆమె కోరారు.ఫిజికల్ డైరెక్టర్ శివరామును కళాశాల సిబ్బంది అభినందించారు.

## రహదారి నిర్మాణంలో నష్టపోయిన లబ్ధిదారులకు నష్టపరిహారం

పాడేరు,డిసెంబర్26, ప్రభాతవార్త




జాతీయ రహదారి నిర్మాణంలో నష్టపోయిన లబ్దిదారులకు వెంటనే నష్ట పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటి (దిశా) చైర్పెర్సన్, అరకు ఎంపి డా. జి.తనూజా రాణి సూచించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన దిశా సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలపై జిల్లాలో గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం కల్పించి అవగాహన కల్పించాలని సూచించారు. తాగు నీటి సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, ఇంటింటి కొళాయి కనెక్షన్లలో నిర్లక్ష్యం వహించరాదని కోరారు. జేజేఎం అమలును సమీక్షిస్తూ జిల్లలో రూ. 300 కోట్లతో 4,547 పనులు మంజూరయ్యాయని, వాటిలో రూ.143.84 కోట్లతో 3,362 పనులు పూర్తీ చేయడం జరిగిందని, మిగిలిన 1185 పనులు ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా 2,38,319 గృహాలకు గాను 1,20931 గృహాలకు ఇంటింటి తాగు నీటి సౌకర్యం కల్పించడం జరిగిందని, మిగిలిన 1,17,388 గృహాలకు త్వరితగతిన నీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. రిజర్వాయర్ల ద్వారా నీటి లభ్యతకు అనుకూల ప్రాంతాలను, ఊట నీటిని సరఫరా చేయడానికి గల అనుకూలతలను గుర్తించి డిపిఆర్ తయారు చేయాలని తీర్మానించారు. జిల్లా నైపున్యాభివృద్ధి సంస్థ ద్వారా స్థానికులకు నార్ల మోటారు మరమ్మత్తులపై శిక్షణ ఇచ్చి ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేయించాలని సూచించారు. జిల్లాలో కిడ్నీ సమస్యలు అధిగమించడానికి రేండంగా ఒక వంద మందిని స్కాన్ చేసి కిడ్నీ సమస్యకు ఉరవుతున్న శాతాన్ని గుర్తించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో అమలు జరుగుతున్న పథకాల గూర్చి వివరించిన ఎంపి ఆయా లబ్దిదారులకు అందుతున్న లబ్దిపై ఆరా తీసారు. అదేవిధంగా సికిల్ సెల్ ఎనిమియా గూర్చి వివరిస్తూ 4,45,739 మందికి పరీక్ష చేయగా 1172 మంది సికిల్సెల్ ఎనిమియా భాదితులుగా గుర్తించడం జరిగిందని, అందులో 960 మందికి మాత్రమె పది వేల రూపాయలు చొప్పున ఫించన్ ఇస్తున్నారని, మిగిలిన వారికి ఫించన్ ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. 2024-25లో మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ. 250 కోట్లు లక్ష్యానికి గాను రూ.304 కోట్ల విలువ గల పనులు పూర్తీ చేసి రాష్ట్రంలో మొదటి స్థానం సాధించడం వంద రోజుల పనిదినాల కల్పనలో కూడా మొదటి స్థానం సాధించడం శుభ పరిణామమని, ఇదే పంధాని భవిష్యత్తులో కూడా కొనసాగించాలని ఎంపి ఆకాంక్షించారు. ప్రమాదాల నివారణకు జంగిల్ క్లియరెన్స్, కొండ చరియలు విరిగి పడకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకొని విధ్యత్ బిల్లులు తగ్గించుకొనే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించిన ఎంపి సోలార్ రూఫ్ టాప్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఎం.జె అభిషేక్ గౌడ, అరకు, పాడేరు శాసన సభ్యులు రెగం మత్స్యలింగం, మత్స్యరాస విశ్వేశ్వర రాజు, పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు వి. అభిషేక్, కట్టా సింహాచలం, అపూర్వ భరత్, పలువురు ఎంపిపిలు, పలువురు జిల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28,29న పెందుర్తిలో సిపిఎం మహాసభలు



పెందుర్తి, డిసెంబర్, 26, ప్రభాతవార్త

ఈనెల 28 29 వ తేదీలలో పెందుర్తి మండలం లోని సుజాతనగర్లో నిర్వహిస్తున్న సిపిఎం విశాఖ జిల్లా 24వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం పెందుర్తి రైతు బజార్ నుంచి వేపగుంట ఎన్ఏడి పెట్రోల్ బంక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సభలో పార్టీ జోన్ కార్యదర్శి జగన్ మాట్లాడుతూ పెందుర్తి మండలంలో సుజాతనగర్లో మొట్టమొదటిసారి జరుగుతున్న సిపిఎం జిల్లా మహాసభలు కార్మికులు శ్రామికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

## తర్లువాడలో సినిమా షూటింగ్ ప్రారంభం



ఆనందపురం, డిసెంబర్, 26, ప్రభాతవార్త

మండలంలోని తర్లువాడలో గురువారం పాన్ ఇండియా పేరుతో సినిమా షఉటింగ్ ప్రారంభమైంది. స్టార్ మేకర్ లంక సత్యానంద్ క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. అనఘాదేవి మూవీస్ ప్రొడక్షన్-2 కింద నిర్మిస్తున్న ఈ సినిమాలో రోహన్ హీరోగా నటిస్తున్నారు. రాజసాగి సత్యనారాయణ రాజు సారధ్యంలో నిర్మిస్తున్న చిత్రానికి వెంకట పంపాన దర్శకత్వం, డి.ఎస్.ఆర్ బాలాజి సంగీత దర్శకత్వం వహిస్తున్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, మాజీ సర్పంచ్ మజ్జి వెంకటరావు, తాత్రాజు అప్పారావు, పద్మనాభం ఎంపీపీ కంటుబోతు రాంబాబు పాల్గొన్నారు.

## ఘనంగా ఆరిలోవలో వంగవీటి విగ్రహావిష్కరణ

### ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్

ఆరిలోవ, డిసెంబర్, 26 ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , పేదల పాలిట పెన్నిధి వంగవీటి మోహన రంగ 36వ వర్ధంతి సందర్భంగా ఆరిలోవ కాలనీ ఆఖరి బస్టాండ్ వద్ద గురువారం ఉత్తరాంధ్ర రాధా రంగా కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు , దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు సిహెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం విగ్రహావిష్కరించి , పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఆరిలోవలో వంగవీటి రంగా విగ్రహం ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని, ఈ విగ్రహావిష్కరణకు అహర్నిశలు కృషిచేసిన ఉత్తరాంధ్ర రాధా రంగా కాపు సేవా సంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాత్రి కొండ ధర్మారావు, బుడుమూరు గోవింద్, ఒమ్మి సన్యాసిరావు, ఏడువాక సన్యాసిరావు, బలగా సుధాకర్, మజ్జి రమణి తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ వాలంటీర్ల దీక్ష

అరకులోయ, డిసెంబర్ 26, ప్రభాతవార్త

అరకులోయ మండల కేంద్రంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మూడు రోజులు పాటు జరిగే గ్రామ వాలంటీర్ల దీక్ష సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ప్రారంభం అయ్యింది. సిఐటియు మండల కార్యదర్శి జన్ని భగత్ రామ్ దీక్ష ను ప్రారంభించి మాట్లాడారు. గ్రామస్థాయిలో అనేక సేవలు చేస్తూ గ్రామ వాలంటీర్లుగా గ్రామ సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న గ్రామ వార్డు వాలంటీర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన పదివేల రూపాయల వేతనాల హామీని వెంటనే అమలు చేయాలన్నారు. వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, విధులకు రాజినామా చేసిన వాలంటీర్ల కు అవకాశం కల్పించాలని, వాలంటరీ వ్యవస్థను చట్టబద్ధత చేయాలని, బకాయిలో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ దీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థపై స్పష్టత ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. వాలంటరీ వ్యవస్థను రాజకీయాల కోణంలో చూడకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేసి వాలంటరీ వ్యవస్థను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధి లేకుండా నిరుద్యోగులుగా ఉన్న వాలంటీర్లను గత ప్రభుత్వం రాజకీయంగా వాడుకొని సరైన విధి విధానాలు రూపొందించకుండా కేవలం వారి చేత వెట్టిచాకరి పని చేయించుకున్నారని అన్నారు. చదువుకున్న యువతి, యువకులకు నిరుద్యోగులకు ఉపాధి కల్పించవలసిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం ప్రకటించకపోవడంతో వాలంటరీల కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు


**PUBLIC NOTICE**

The general public are hereby informed that **Smt. Daranalakota Vijayadurga, D/o. Daranalakota Suryanarayana,** has approached M/s Shriram Finance Ltd, Himayathnagar Branch, Hyderabad for depositing his title deeds vide Registered Settlement Deed Vide Doc. No.2180 of 2017, Dated : 09-05-2017 by way of equitable mortgage in respect of schedule property for securing their future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) Seven days from today, failing which the loan amount will be sanctioned to Smt. Daranalakota Vijayadurga, D/o. Daranalakota Suryanarayana, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

**SCHEDULE OF THE PROPERTY**

All thatthe Site Measuring Western Side of admeasuring an area of 100 Sq.Yds., or equivalent to 83.613 Sq.Mts., Out of 200 Sq.Yrds or 167.227 Sq.Mtrs Bearing Plot No.3 Covered By Plot no . 3 in Sy.No. 458/9A & 458/9B, situated at Gavara Jaggayyapalem Area In Narava Village, Pendurthi Mandal, Vishakapatnam District, Andhra Pradesh State and bounded by: - North: Remaining Site of 100 Sq.Yrds Belongs to Settler, South: Plot No.1 Belongs K Prameela, East: Plot No.4 Belongs to V Adinarayana, West: 20' Feet Wide Road.

**For Nomos Vistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO**
# Shiva Shakti, H.No. 8-2-684/3, Plot No.80, Road No. 12, Near GHMC Ward Office, Ministers Colony, Banjara Green Colony, Hyderabad, Telangana 500034,
**Mob: - +91-9849091266**



**SBI భారతీయ స్టేట్ బ్యాంక్**
హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2), ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు:
మరణించిన ఋణగ్రహీత యొక్క చట్టబద్ధమైన వారసులు: (1) శ్రీ. జి వరుణ్ రెడ్డి, తల్లి: శ్రీమతి. వి కోమలి (లేటు), ఎమ్ఐజి-II, బ్లాక్-I, సుభాషిని అపార్ట్మెంట్స్, విశ్వేశ్వరయ్య నగర్, గాజువాక, విశాఖపట్నం-530046. (2) శ్రీ. జి ప్రదీప్ రెడ్డి, తల్లి: శ్రీమతి. వి కోమలి (లేటు), ఎమ్ఐజి-II, బ్లాక్-I, సుభాషిని అపార్ట్మెంట్స్, విశ్వేశ్వరయ్య నగర్, గాజువాక, విశాఖపట్నం-530046.

డియర్ సార్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 17.01.2024** న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 17.01.2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.18,62,274/- (అక్షరాల పద్దెనిమిది లక్షల అరవై రెండు వేల రెండు వందల డబ్బై నాలుగు రూపాయలు మాత్రమే)** + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది. 13-06-2024**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.19-06-2024**న వార్త (తెలుగు) విశాఖపట్నం ఎడిషన్ మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) విశాఖపట్నం ఎడిషన్ దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

**తేది. 17.01.2024 నాటి** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**బ్యాంక్‌కు తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు:**

**శ్రీమతి. విక్రమ కోమలి (లేటు), భర్త: లేటు జి రెడ్డి బాబు గారికి చెందిన ఆస్తి :** విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పెదగంట్యాడ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, వడ్లపూడి గ్రామం, ఆటోనగర్ డి బ్లాక్ ఎక్స్‌టెన్షన్, విశ్వేశ్వరనగర్, డివిజన్ నెం 60, జోన్-V, సర్వే నెం. 92, 93 & 94, ఫ్లాట్ నెం.MIG-II/బ్లాక్ నెం. 1, (ప్రొసెసింగ్ నెం. 224/LAC/BA No 05/2000-01 తేది 25.04.2000 ద్వారా ఆమోదించబడిన బిల్డింగ్ ప్లాన్), ఆర్‌సిసి బిల్డింగ్ మొత్తం విస్తీర్ణం 489.805 చ॥గ॥ లేదా 409.54 చ॥మీ॥లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 40.816 చ॥గ॥ లేదా 34.128 చ॥మీ॥ స్థలం వాటాతో డోర్ నెం.6-81-212, అసెస్మెంట్ నెం. 1086358290 కలిగిన **ఫ్లాట్ నెం. జి-2. ఫ్లాట్ నెం. జి-2 కు హద్దులు: తూర్పు:** శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: ఉమ్మడి వరండా, మెట్లు తరువాత ఫ్లాట్ నెం. జి 4, **ఉత్తరం:** ఫ్లాట్ నెం. జి 1. **మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు:** బ్లాక్ నెం. 02 / సుజాత ఎమ్ఐజి-II-2, **దక్షిణం:** బ్లాక్ నెం. 03 / సువర్ణ ఎమ్ఐజి-II-3, **పడమర:** 40 అ॥ వెడల్పు రోడ్డు/రోడ్డు, **ఉత్తరం:** షాపింగ్ కాంప్లెక్స్/విశ్వేశ్వరయ్య కమ్యూనిటీ హాల్.

తేది: 24.12.2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

# ఆటో కింద పడి విద్యార్థి దుర్మరణం

**చీపురుపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :**



అమ్మానాన్న టాటా బాయ్ బాయ్... అంటూ స్కూల్‌కి వెళ్ళి వస్తానంటూ స్కూల్ ఆటోలో బయలుదేరిన కొడుకు మరో పది నిముషాల్లో ఇంటికి చేరుకుంటాడనే సరికి ఆ తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. మిన్నంటిని తల్లిదండ్రుల రోదనలతో భగవంతుడా మేమే ఏ పాపం చేశామంటూ విలపిస్తూ కన్నీటి పర్యాంతమయ్యారు ఆ తల్లిదండ్రులు. ఆ తల్లిదండ్రులు కన్నీటీని చూడలేక మెట్టపలి గ్రామమంతా కన్నీటీ పర య్యంతమైంది. చీపురుపల్లి మండలం మెట్టపల్లి గ్రామానికి చెందిన గరాన బార్గవ సాయి (11) అనే విద్యార్థి చీపురుపల్లి పట్టణంలోని విజ్రాన్ ప్రైవేటు స్కూలో ఐదోతరగతి చదువుతున్నాడు. రోజులాగే స్కూల్‌కి బయలుదేరి తల్లిదండ్రులకు టాటా చెప్పుకుని ఆటోలో స్కూల్ ప్రయాణిస్తుండగా మెట్టపలి అలజంగి మధ్య మలుపు వద్ద ప్రమాదవశాత్తూ ఆటో నుంచి జారిపడ్డాడు. జారి పడిన వెంటనే అదే ఆటో బార్గవ్ సాయి తలపై నుంచి వెళ్ళి పోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు తండ్రి ఈశ్వరరావు చీపురుపల్లిలోని ఓ వైన్‌షాప్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తుండగా, తల్లి గౌరి గృహిణిగా ఉన్నారు. మృతుడు బార్గవ్‌కి ఓ చెలి కుసుమ ప్రి ఉండగా ఆ పాప కూడా అదే ఆటోలో స్కూల్‌కి ప్రయాణమై కూర్చున్నది తన అన్న ఒక్కసారిగా ఆటోలో నుంచి కిందపడే మృత్యువాత పడటంతో ఆటోలో ఉన్న పిల్లల సైతం ఆందోళనకు గురై కన్నీటి పర్యంతమయ్యారు. మనకున్న ఒక్కగానొక్క కొడుకును ఆటో రూపంలో మృత్యువు కాటేసిందని తనకెందుకు ఈ కడుపుకోత అంటూ మృతుడి తల్లిదండ్రులు చీపురుపల్లి ఆసుపత్రి వద్ద రోదిస్తున్న రోదనలు మిన్నంటాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిఅ ప్రచార అధ్యక్షుడు వల్లిరెడ్డి శ్రీనివాసునాయుడు, స్థానిక బాలుర ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ అధ్యక్షుడు గవిడి సురేష్, తదితర నాయకుఉ చీపురుపలి ్ల ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకుని బాధితులను ఓదార్చారు. ఈ మేరకు చీపురుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి శవపంచనామా నిమిత్తం చీపురుపలి ్ల ప్రభుత్వాసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. ప్రమాదానికి కారణమైన ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి పోలీసులు అరెస్టు చేశారు.

# ఎస్.ఎస్.ఆర్.పేటలో టీడీపీ సభ్యత్వ నమోదు



**గుర్ల, డిసెంబర్ 26 ప్రభాతవార్త**

మండలంలోని ఎస్ఎస్ఆర్‌పేట గ్రామంలో గురువారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిరన్వహించారు. ఐటీడీపీ అధ్యక్షుడు నాగులపల్లి నారాయణరావు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ నమోదు కార య్రక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీపురుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు ఆదేశాల మేరకు యువనేత రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు సూచన మేరకు సోలిపి సోమరాజుపేట గ్రామ పంచాతీ పరిధిలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆదరణ లభిస్తుందన్నారు. ఒక్కరోజులోనే వందల సభ్యత్వ నామోదులు చేసుకున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు హాయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కమ్మిండి శ్రీరాములు, కమ్మిండి రమణ, గిడిజాల పైడిరాం, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# అకాలవర్షాలతో వరి పంటనష్టపోయిన రైతన్నలు

**గరుగుబిల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :**





గత వారం రోజులుగా బంగాళాఖాతంలో తుఫాన్ కారణంగా ప్రతిరోజూ ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఆలస య్యంగా కోతలు అయిన వరి చేలు పంట మడుల్లో ఉండి పోవడంతో కురిసిన వర్షాలు వల్ల పంట మొదల్లో నీరు చేరి వరి చేలు పండించిన రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం శ్రమించి పది మందికి పట్టెడు అన్నం పెట్టాల్సిన రైతన్నలకు ఏడాది ప్రకృతి కన్నెర్ర చేయడంతో అన్నదాతలకు గుండె కోత మిగిల్చిందని పలువురు రైతులు వాపోయారు. మండలంలో శివ్వాం గ్రామంలో బూరి సింహచలం నాయుడు పల్ల గుండప్పలనాయుడు, బొంగు రామినాయుడులు పలు రైతులు శ్రమించి పండించిన సుమారు అరెకరాల వరి పంటలు అకాల వర్షాలకు తడిసి ముద్దయింది. దెబ్బలతో ఉండటం వల్ల వర్షాలకు తడిసి వరి మొలకలు మెలిశాయి. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాల కురవడం వల్ల పూర్తిగా నష్టపోయారని వాపోయారు. నష్ట పోయిన రైతులను ఆదుకుంటారని వారంతా కోరుతున్నారు. పెట్టుబడులు లేక వేలాది రూపాయలు అప్పులు తీసుకొచ్చామని అప్పులు ఏ విధంగా తీర్చగలమని భయం రైతులను వెంటాడుతుంది.

# కాంట్రాక్ట్ కార్మికులను కష్టాలు పట్టించుకోని ప్రభుత్వం

**సాలూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



సాలూరు పట్టణ మున్సి పల్ కాంట్రాక్ట్ కార్మికులు రాష్ట్రవ్యాప్త దశలవారి ఆందోళన పిలుపులో భాగం గా గురువారం ఉదయం యూనియన్ జిల్లా కార్యదర్శి వై.నాయుడు ఆధ్వర్యంలో పురపాలక కార్యాలయం దర్నా నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం ఇన్‌చార్జి శానటరీ ఇన్‌స్పెక్టర్ రాజీవ్‌కు వినతి పత్రం అందించారు. నాయుడు మాట్లాడుతూ గత ఏడాది చేసిన 16 రోజుల సమ్మెకు నేటికి ఏడాది నిండిందని అప్పుడు ఇచ్చిన హామీలు ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్యం చేశారన్నారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు ఒప్పందం ప్రకారం వేతనాలు పెంచుతూ మినిట్స్ జీవోను ఇంతవరకు ప్రభుత్వం విడుదల చేయలేదని అందువలన దశలవారి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. యూనియన్ నాకులు రాముడు, శంకరరావు, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పంటల బీమా రైతులకు దీమా

**దత్తిరాజేరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి, పెసర, మినప, మొక్క జొన్న వేరుశెనగ పంటలకు ప్రదానమంత్రి పసల్ బీమా యోజన పథకాన్ని రైతులు వినియోగించుకోవానలని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు తెలిపారు. మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ప్రైవేటు షాపులో స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీమా పథకాన్ని పశ్చిమగోదావరి శ్రీ సత్య సాయి జిల్లా విజయనగరం జిల్లాలో ఈ బీమా పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఒక్క ఎకరా పెసర, మినుములు పంటలక రైతు 300 రూపాయలు చెల్లిస్తే 20 వేలు రైతులకు వస్తుందన్నారు. మొక్కజొన్న పంటకు 540 బీమా చెల్లిస్తే 36 వేఉ రైతుకు బీమా వస్తుందన్నారు. ఎకరా వరి పంటకు 630 చెల్లిస్తే 42 వేలు బీమా కింద రైతుకు వస్తుందన్నారు. ఈ నెలాఖరులోపు రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అకాల వర్షాలకు పంట మీద పెట్టుబడి పెట్టి రైతు నష్టపోకుండా ఈ బీమా సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార య్రక్రమంలో టీడీపీ నాయకులు ముకుందరావు, సత్యనారాయణ, గౌరినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# పేద, బడుగు బలహీన వర్గాలకు రంగా చేసిన సేవా స్ఫూర్తిదాయకం



**విజయనగరం, డిసెంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి**

వంగవీటి రంగా 36వ వర్ధంతి వేడుకలు గురువారం స్థానిక జివిఎస్ఆర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనసేన నేత గురాన అయ్యలు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు రంగా చేసిన సేవలు అభినందనీయ మన్నారు. వంగవీటి రంగా మృతి చెంది 36 ఏళ్లు గడిచినా ఆయనపై ప్రజలకు అభిమానం ఏ మాత్రం చెక్కుచెదరలేద న్నారు. పేదల కోసం జీవించి, వారితో మమేకమై బతికిన రంగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఎమ్మెల్యేగా కొన్నళ్ళే పని చేసినా పేద ప్రజల సమస్యపై ఆయన చేసిన పోరాటం స్ఫూర్తి దాయకమన్నారు. నమ్మిన సిద్దాంతం కోసం ప్రాణత్యాగం చేసిన మహానీయుడని నివాళులర్పించారు. జనసైనికులు రాజేష్, ఎం.పవన్‌కుమార్, గొల్లపల్లి మహేష్, సుంకరి వంశీ, పృధ్వీ, వార్గవ్, పి.అబిలాష్, డి.హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వానికి మంచి స్పందన



**రామభద్రపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సభ్యత ్వ నమోదుకు ప్రజలో మంచి స్పందన వస్తుందని ఈ నెలాఖరులోగా కోటి దాటి సభ్యత్వాలు నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. గురువారం ఉదయం స్థానిక మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తుందన్నారు. సామాజిక పింఛన్ల పంపిణీని పారదర్శకంగా చేపట్టారని అన్నారు. మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం రైతులకు దాన్యం కొనుగోలుతో పాటు ఎటువంటి ఇబ్బ ందులు లేకుండా గంటల్లోనే డబ్బులు జమ చేయడం రహదారులను నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు కనిమెరక వెంకటేష్, పెద్దగెడ్డ చానల్ నీటి సంఘం సభ్యుడు తూముల దాలయ్య, తెలుగుదేశం సీనియర్ సభ్యుడు వసంతుల సన్యాసినాయుడు, మజ్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సిపురం గ్రామ భూముల మార్కెట్ వాల్యూపై సమీక్ష

**పార్వతీపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



మండలంలో నర్సీపురం గ్రామం సచివాలయంలో భూముల మార్కెట్ వాల్యూ పెంచకుండా ఉండటం కోసం డిస్టిక్ రిజిష్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గురువారం మాజీ వైస్ ఎంపిపి గొట్టాపు వెంకటరమణ అధ క్షతన సచివాలయంలో గ్రామ నాయకులతో పాటు సచివాలయం సిబ్బంది పాల్గొని భూముల మార్కెట్ ధర వాలూ ్య పెంచకుండా ఉండటం కోసం ఫీల్డ్ రివెరిఫికేషన్ సమీక్ష నిర్వహించారు. అనంతరం మాజీ వైస్ ఎంపిపి వెంకటరమణ మాట్లాడుతూ గ్రామంలో భూము, మార్కెట్ వెల్యూ పెంచకుండా ఉండటం కోసం గత గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కి వినతి పత్రాన్ని అందించామని అందులో పంచాయతీ గ్రామ రెవెన్యూ భూమి రిజిస్ట్రేషన్ బహిరంగ మార్కెట్ ధర కన్నా రెండు రెట్లు పెంచుతున్నామని తద్వారా రిజిస్ట్రేషన్ స్టాప్ డ్యూటీ అధిక మొత్తంలో చెఇ ంచాల్సి వస్తుందని ఇది రైతులకు తలకు మించిన బారం అవుతుందని వివరించామన్నారు. దాని పర్యవసానంగా డిస్టిక్ రిజిస్టర్ సచివాలయంలో ప్రజలతో సమీక్ష సమావేశం నిర్వహించారన్నారు. అలాగే ఫీల్డ్ వెరిఫికేషన్ కూడా చేయడం జరిగిందన్నారు. ఏదిఏమైనా మరొక్కసారి తమ సమస్నఉ జిల్లా కలెక్టర్ దృష్టిలో తీసుకెళ్తామని రైతులకు తగు న్యాయం జరిగే వరకు గ్రామం తరపున పోరాడతామని అన్నారు.

# జడ్పీటీసీ గార తవుడుకు పురస్కారం

**గజపతినగరం, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



గజపతినగరం మండలం జడ్పీటీసీ, వైకాపా నాయకుడు గార తవుడుకు ఆరుదైన పురస్కారం లభించింది. విశాఖపట్నానికి చెందిన శ్రీపైడిమాంబ ఫైన్ ఆర్ట్స్ సంస్థ ప్రతి ఏటా వివిధ విభాగాకలు చెందిన వ్యక్తులకు ఉగాది సందర్భంగా పురస్కారం అందదజేస్తుంది. అందులో భాగంగా జడ్పీటీసీ గార తవుడు ఉత్తమ రాజకీయవేత్తగా ఎంపిక చేసింది. 2023 సంవత్సరానికి సంబందించి అందుకోవాల్సిన ఈ అవార్డును, ఆ సమయంలో కొన్ని అనివార్య కారణాలవల్ల జడ్పీటీసీ గార తవుడు ఈ అవార్డుల ప్రదాన ఉత్సవ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు. దీంతో ఆ సంస్థ ప్రతినిధి బాబూరావు గురువారం స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో తాజా మాజీ శాసనసభ్యుడు బొత్స అప్పలనర్సయ్య చేతుల మీదుగా జడ్పీటీసీ గార తవుడికి అందజేశారు.

# భూ సమస్యలు పరిష్కరించండి

**గరివిడి, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



దేవాడ పంచాయతీలో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్ చింత బంగార్రాజుకు ఆ గ్రామస్తులు విన్నవించారు. దేవాడలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో రైతులు పలు సమస్యలు అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. తోటపల్లి కాలువకు సంబందించి తమ భూములు రికార్డుల్లో నెంబర్లు తారుమారుగా ఉన్నాయన్నారు. రిజిస్ట్రేషన్‌కు ఇబ్బంది అవుతుందని పేర్కొన్నారు. అందుకు సర్వే చేయిస్తామని తహశీల్దార్ హామీ ఇచ్చారు. నడిపేన పేటలో పది ఎకరాలు భూములకు సంబందించి రైతులు సాగు చేస్తున్నప్పటికీ రికార్డుల్లో వేర్వేరు పేర్లు చోటు చేసుకుంటున్నాయని రైతులు పేర్కొన్నారు. దేవాడ కొండ ప్రాంతంలో రైతులు సాగ చేసుకుంటున్న ఐదు ఎకరాలకి డి పట్టా ఇవ్వాలని రైతాంగం అభ్యర్థించారు. సదస్సులో సర్పంచ్ కరణం రమణయ్య, కరణం అప్పలనాయుడు, డిటి శివకుమార్, ఆర్.ఐ అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

# లారీని ఢీ కొట్టిన కారు .. భార్యభర్తలు మృతి

**భోగాపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



మండలంలోని లింగాలవలస పెట్రోల్ బంకు వద్ద వెళుతున్న లారీని కారు ఢీ కొట్టడంతో భార్యభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన గురువారం సాయంత్రం గతంలో పోలిపల్లి వద్ద నలుగురు మృతి చెందిన పెట్రోల్ బంకు ఎదురుగానే ఈ ప్రమాదం జరిగింది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వెళుతుండగా కొడుకు డ్రైవింగ్ చేస్తుంగా ఏం జరిగిందో తెలియదు గాని వెళుతున్న లారీని ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో కొడుకు కోడలు గాయాలు కాగా తల్లిదండ్రులు అక్కడికక్కడే మృతి చెందారు. భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడటంతో పోలీసులు చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు. సిఐ ప్రభాకరరావు, ఎస్.ఐ సూర్యకుమారి సంఘటన స్థలానికి చేరుకుని కారులో చిక్కుకున్న మృతదేహాన్ని వెలికి తీశారు. చెన్నైకి చెందిన ఒకే కుటుంబానికి చెందిన వీరంతా శ్రీకాకుళం జిల్లా శ్రీ ముఖిలింగం వెళ్ళి దర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ మేరకు సిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన

**కురుపాం, డిసెంబర్ 26 ప్రభాతవార్త :**



ప్రజలపై విద్యుత్ చార్జీల అదనపు భారాన్ని మోపుతున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా శుక్రవారం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి, వైసిపి అధ్యక్షుడు శత్రుచర్ల దీక్షత్ రాజు తెలిపారు. శుక్రవారం కురుపాం నియోజకవర్గ కేంద్రంలోగ దూళికేశ్వర ఆలయం నుంచి ఎలక్ట్రికల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నటు తెలిపారు. వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలపై విద్యుత్ చార్జీల అదనపు భారాన్ని మోపుతున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ శ్రేణులు, ప్రజలతో సంయుక్తంగా ర్యాలీగా వెళ్ళి ఎఈ లేదా డిఈకి వినతి పత్రం సమర్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కాబట్టి కురుపాం నియోజకవర్గ హెడ్‌క్వార్టర్ జరిగే ఈ కార్యక్రమానికి గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు మొత్తం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

# రోగులకు సకాలంలో వైద్య సేవలు అందజేయండి

**చీపురుపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**



ప్రభుత్వ ఆసుపత్రిలో డయేరియా వ్యాధితో బాధపడుతున్న రోగులకు సకాలంలో వైద్య సేవలను అందజేసి ప్రాణనష్టం జరగకుండా చూడాలని టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక్‌నాయుడు వైద్యులకు సూచించారు. గుర్ల మండలంతో పాటు చీపురుపల్లి ప్రాంతంలో డయేరియా వ్యాధితో బాధపడుతున్న రోగులను గురువారం నాడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మల్లిక్‌నాయుడు పరామర్శించారు. ఈ సందర్భంగా గుర్ల మండలం జమ్ము గ్రామం నుంచి అధిక సంఖ్యలో హాజరైన డయేరియా రోగులను ప్రతే ్యకించి మల్లిక్‌నాయుడు పరామర్శించి వారికి అందుతున్న చికిత్సా వివరాలను ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతానికి గుర్ల మండలం జమ్ము గ్రామంఒల అతిసార వ్యాధి అదుపులో ఉందని ఈ విషయమై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేచిచేసి నీరును తీసుకోవాలని వైద్యుల సలహా పాటించాలని ఆయన

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

# సాంప్రదాయ విజ్ఞానం చాలా గొప్పది

**ఐజిఎన్‌సిఎ మెంబర్ సెక్రటరీ సచ్చిదానంద జోషి -సెంచూరియన్ లో గిరిజన సాంస్కృతిక సమ్మేళనం**

**నెల్లిమర్ల,డిసెంబరు 26 ప్రభాతవార్త**



ప్రాచీన భారతీయ సంప్రదాయ విజ్రానం ఆధునిక విజ్రానం కంటే గొప్పదని న్యూడిల్లీ కి చెందిన ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ ్ట్స (ఐజిఎన్‌సిఎ) మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ సచ్చిదానంద జోషి అన్నారు. గురువారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, సెంచూరియన్ విశ్వవిద్యాలయం కలిసి సంయుక్తంగా నిర్వహించిన అంతర్ విశ్వవిద్యాలయాల గిరిజన సాంస్కృతిక సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా గిరిజన సాంప్రదాయాలపై ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు చికిత్సకు అందని వైద్యాలన్నింటికి వేల సంవత్సరాల క్రితమే ప్రాచీన గిరిజనులు చికిత్సలు కనుగొన్నారని అన్నారు అది ప్రాచీన భారతీయ విజ్రానం యొక్క గొప్పతనమన్నారు అక్షర జ్రానం లేకుండానే ఎన్నో సమస్యలకు పరిష్కారాలు కనుగొన్నారన్నారు. నేడు విద్యావంతులు ప్రతి పనికి డిజిటల్ టెక్నాలజీపై ఆధారపడుతున్నారని క్రియేటివిటీ ంపూ్యటర్ మీదఆధారపడుతున్నారని విమర్శించారు. సృజనాత్మకత పెరగాలంటే జ్రాపక శక్తి ఎక్కువగా ఉండాలని అన్నారు.నేటి తరంలో అది తక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టివి కట్టమణి మాట్లాడుతూ సెంచూరియన్ విశ్వవిద్యాలయం గ్రామీణ మహిళ, గిరిజనుల అభివృద్ధికి కృషిచేస్తున్నదని అన్నారు గిరిజనులను సర్వతోముఖాభివృద్ధి కోసం తాము కృషి చేస్తున్నామని అన్నారు గిరిజనులు పండించే చిరుధాన్యాలకు మంచి గిరాకి ఉందని అన్నారు ప్రపంచంలో భారత్‌ను విశ్వగురుగా చూపించాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. మరో అతిది మాలవికా జోషి మాట్లాడుతూ భారతీయులు మెరుగైన జీవనం గడపాలన్నదే తమ ఆశయమని అన్నారు. సెంచూరియన్ విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొపెసర్ ప్రశాంత్‌కుమార్ మొహంతి మాట్లాడుతూ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలకు తాము పరిష్కారాలు సూచిస్తామని అన్నారు కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి తాము పూర్తి సహకారం అందిస్తామని వివరించరు. గిరిజనులకు నైపుణ్య శిక్షణ అందించడంతో పాటు ఉపాధి భద్రత కల్పించడానికి కృషిచేస్తామని అన్నారు అనంతరం గిరిజనులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు, శ్రీమోదకొండమ్మ నాటిక ఆహుతులను అలరించాయి ఈ కార్యక్రమంలోప్రత్యేక అతిధి డాక్టర్ విశ్వదీప్ శుక్ల, సెంచూరియన్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి, ఐకెఎస్ కన్వీన్ డాక్టర్ దేవికారాణి, గిరిజన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొపెసర్ టి.శ్రీనివాసన్, సమన్వయ కర్త డాక్టర్ ఎన్‌వి సూర్యనారాయణ, డీన్ శరత్ చంద్రబాబు, డీన్ జితేంద్ర మోహన్ మిశ్రా, డాక్టర్ పి.శ్రీదేవి, డాక్టర్ కె.సురేష్‌బాబు, డాక్టర్ నాగేష్, డాక్టర్ దివ్య, డాక్టర్ ప్రేమ, డాక్టర్ దేబాంజన్ నాగ్, సెంచూరియన్ విశ్వవిద్యాలయం అధ్యాపకులు శ్రావణి, జోగినాయుడు,అలనా తదితరులు పాల్గొన్నారు

# గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

**శృంగవరపుకోట, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



మండలంలోని బొడ్డవర గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు స్వర్గీయ ఆల్తి సన్నిబాబు ప్రధమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్రాపకార్థం కుటుంబ సభ్యులు గిరిజనులకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. గ్రామ పరిధిలో ఉన్న బొడ్డపాడు, లక్ష్మీపురం గ్రామాల్లో పలువురు గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఆల్తి అప్పారావు, బుచ్చిబాబు, సన్యాసిరావు, బాబూరావు, గ్రామ పెద్దలు దేవాపురపు దేముడు, పి.రామకృష్ణ, డి.నగేష్, డి.శంకర్, అప్పారావు, బి.నాగరాజు, ఎం.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రైతులను ఆదుకుంటుంది : మంత్రి



**సాలూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త**

రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అలాగే తడిచిన దాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకుంటుందని మంత్రి సంద్యారాణి స్పష్టం చేశారు. గురువారం ఆమె స్థానిక విలేకర్లకు ప్రకటనలో తెఇయజేసిన వివరాలు ప్రకారం రైతులు వేసే పంటపై కూడా అంచనా వేయమని అధికారును ఆదేశించామని తెఇపారు. అలాగే అకాల వర్షానికి ముందు జాగ్రత్తగా సకాలంలో పంటలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచనలు చేశామన్నారు. కలెక్టర్ ఇంకా సంబందిత అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నానని ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి సంద్యారాణి కోరారు.

# రంగా చేసిన సేవలు స్ఫూర్తి దాయకం

**చీపురుపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



పేద బడుడు బలహీన వర్గాలకు వంగవీటి రంగా చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని చీపురుపల్లి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విసనగిరి శ్రీనివాసరావు అన్నారు. గురువారం చీపురుపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో స్వర్గీయ వంగవీటి మోహన్‌రంగా 36వ వర్థంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాలకు రంగా చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు. వంగవీటి రంగా మరణించిన 36 ఏళ్లు గడచినా ఆయనపై ప్రజలకు అభిమానం ఏ మాత్రం చెక్కుచెదరలేదని అన్నారు. పేదల కోసం జీవించి, వారితో మమేకమై బతికిన రంగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణ త్యాగం చేసిన మహానీయుడు రంగా అని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చందక బాల, ఎచ్చెర్ల లక్ష్మినాయుడు, రేగాన అప్పలనాయుడు, స్వామినాయుడు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# 30న మెగా జాబ్‌మేళా

**గజపతినగరం, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే చర్యలో భాగంగా ఈ నెల 30వ తేదీన స్థానిక సాయిసిద్ధార్థ విద్యాసంస్థల ప్రాంగణంలో మెగాజాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జాబ్‌మేళా నిర్వాహకులు కోట్ల సుగుణాకరరావు గురువారం తెలిపారు. ఈ మేరకు మంత్రి కొండపలి శ్రీనివాస్ కార్యాలయం లో జాబ్ మేళాకు సంబందించిన గోడ పత్రికలను మాజీ ఎంపిపి, టీడీపీ సీనియర్ నేత కొండపలి కొండలరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ మెగాజాబ్ మేళాకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హాజరై ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని గజపతినగరం నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మక్కువ శ్రీధర్, గంట్యాడ మండల పార్టీ అధ్యక్షుడు కొండపల్లి బాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

# బంగారమ్మ తల్లి గుడి శంకుస్థాపన



**దత్తిరాజేరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త**

మండలంలోని గడసాం గ్రామంలో శ్రీ బంగారమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం శంకుస్థాపన గురువారం చేపట్టారు. గ్రామ పెద్దలు మజ్జి మహేష్ నేతేటి వెంకటరమణ, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గుడి నిర్మాణ పనులు వేగవంతంగా జరగాలని గ్రామ పెద్దలు ప్రజలు ప్రజలు సహాయ సహకారాలు అందివ్వాలని కోరారు. గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## పరీక్షా పే చర్చా కార్యక్రమంపై అవగాహన కల్పించిన ఎంఈఓలు

**కవిటి, డిసెంబర్ 26 ప్రభాతవార్త**




పరీక్షాపే చర్చా కార్యక్రమం సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ వ్యాప్తంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సంభాషించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి ధనుంజయ మజ్జి తెలిపారు. అతను బోర్డు మరియు ప్రవేశ పరీక్షలను ఎలా ఎదుర్కోవాలో చిట్కాలను, ఒత్తిడి లేని వారి కలలు మరియు లక్ష్యాలను సాధించడంలో వారికి ప్రేరణ మరియు మార్గనిర్దేశం చేయనున్నట్లు రెండవ ఎంఈఓ కె.చిట్టిబాబు తెలిపారు. ఈ ప్రత్యేక సమావేశంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కూడా ప్రధానమంత్రిని కలవడానికి ఒక అద్భుతమైన అవకాశమని అన్నారు. డైట్ విద్యార్థిని పర్రి విజయలక్ష్మి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో ఎలా నమోదు అవ్వాలో డెమో ఇచ్చారు. కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాల, కళాశాలల ప్రిన్సిపాళ్లు, డైట్ విద్యార్థులు కావ్యశ్రీ, ఉమాశ్రీ, రమ్య భార్గవి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ నెలాఖరికి ఏకలవ్య భవనాలు పూర్తి

### గిరిజన సంక్షేమశాఖ చీఫ్ ఇంజనీర్ వెల్లడి

**సీతంపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



గిరిజన ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఏకలవ్య మోడల్ పాఠశాల నిర్మాణ పనులు 2025 జూన్ నెలాఖరు నాటికి భవన నిర్మాణ పనులు పూర్తి చేయడం జరుగుతుందని గిరిజనసంక్షేమ ఇంజనీరింగ్ శాఖ చీఫ్ ఇంజనీర్ ఎస్.శ్రీనివాస్ స్పష్టం చేశారు. గురువారం గిరిజన ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను పర్యవేక్షించడానికి సీతంపేట విచ్చేసారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ 72 మల్టీ పర్పస్ హెల్త్ కేంద్రాలను నిర్మించడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క కేంద్రానికి రూ.60లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం కింద 109 రహదారులు నిర్మాణానికి రూ.49 కోట్ల రూపాయలు మంజూరు జరిగాయన్నారు. వివిధ దశల్లో పనులు జరుగుతుందన్నారు. ఆర్టికల్ (275) పథకం కింద 26 పనులకు రూ.25 కోట్లతో చేపట్టడం జరుగుతుందన్నారు. 92 గోకులాలు నిర్మాణానికి రూ.20 కోట్లుతో పనులు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ పనులన్నీ మార్చి నాటికి పూర్తి చేయడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ రమాదేవి, డీఈ సింహాచలం, జేఈ నాగభూషణ్, సత్యనారాయణ, మోహన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గాడిదపాయిలో సీపీఐ శతాబ్ద దినోత్సవ వేడుకలు

**సీతంపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



సీతంపేట మండలం గాడిదపాయి గ్రామంలో సీపీఐ పార్టీ శతాబ్ద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం సీపీఐ పార్టీ మన్యం జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూపోరాటాలు ద్వారా అనేక ఉద్యమాలు చేసి సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కూరంగి జగదీష్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కూరంగి గోపినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గొంతువాపు నివారణ టీకాలు తప్పనిసరి

### పశువైద్య సహాయ సంచాలకులు లోకనాధం

**కోటబొమ్మాళి, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



వర్షాలకు పశువులకు ఎక్కువగా వ్యాప్తి చెందే గొంతువాపు వ్యాధికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నివారణ టీకాలు తప్పనిసరిగా పశువులకు వేయించాలని స్థానిక పశువైద్య సహాయ సంచాలకులు ఎం.లోకనాధం, పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్‌లు అన్నారు. గురువారం కురుడు గ్రామంలో ఉచితంగా గొంతువాపు వ్యాధి నివారణ టీకాలను 78 పశువులకు వేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వార మాట్లాడుతూ జిల్లాకు 10వేల గొంతువాపు నివారణ టీకాలు వచ్చాయని, శ్రీకాకుళం డివిజన్‌కు 5200లు,టెక్కలి డివిజన్‌కు 4800లు ఇవ్వడం జరిగిందని, అందులో కోటబొమ్మాళి మండలానికి 600 దోసులు ఇచ్చారని ఇప్పటి వరకు 267 పశువులకు ఈ టీకాలు వేయడం జరిగిందన్నారు. గతంలో ఈ వ్యాధి ఏ గ్రామంలో కనిపించిందో అక్కడ పశువులకు మాత్రమే ఈ టీకాలు వేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వి.ఎ.కె.ముకుందరావు,నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## విఆర్వోల సంఘ అధ్యక్షునిగా బాసూరు శ్రీనివాసరావు

**వీరఘట్టం, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



వీరఘట్టం గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం (వీఆర్వో) అధ్యక్షునిగా బాసూరు శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో జరిగిన సంఘ ఎన్నికలలో శ్రీనివాసరావును ఏకగ్రీవంగా వీఆర్వోలు అందరూ ఎన్నుకున్నారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా పాలవలస నగేష్, ఉపాధ్యక్షులుగా ఊర్లక దుర్గారావు, ప్రధాన కార్యదర్శిగా రావుపల్లి చక్రధర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా జాయింట్ కార్యదర్శిగా కిక్కర సాయిరాం, ట్రెజరర్‌గా చీపురుపల్లి ప్రభలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరందరికీ తహాశీల్దార్ చందక సత్యనారాయణ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీనివాసరావు 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ వీఆర్వోల సంఘం పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని,అలాగే అందరు సహకారంతో విఆర్వోల సమస్యల్ని పరిష్కరించేందుకు ముందుంటానని ఆయన అన్నారు.

## యువతకు ఆదర్శం ఎం.వి.వి.ఎస్.శాస్త్రి

### బూర్జ వైస్ ఎంపీపీ సూర్యారావు

**ఆముదాలవలస, డిసెంబర్ 26 ప్రభాతవార్త**

సుమారు 2500 పైసలకు డిగ్రీలను పూర్తి చేసిన ఎంవివిఎస్ శాస్త్రి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని బూర్జ వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు పేర్కొన్నారు. గువారం శ్రీకాకుళం కార్యాలయంలో శాస్త్రికి ఆయన సూర్యారావు చేతుల మీదుగా సన్మానం చేశారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతుల్లో శాస్త్రి తన చదువులు పూర్తి చేశారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎం.వి.వి.ఎస్.శాస్త్రి రెండేళ్ల కాల వ్యవధిలో 2500 కోర్సులు పూర్తి చేసి ఇంటర్నేషనల్ బుక్‌ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, రెండు తెలుగు రాష్ట్రాల రికార్డులు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లలో ఎంవివిఎస్ శాస్త్రి పేరు నమోదైందన్నారు. తగిన అర్హతలు వుండడంతో గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఎంవివిఎస్ శాస్త్రి పేరు ప్రతిపాదించడం జరిగిందన్నారు. తొగరాం నీటం సంఘం అధ్యక్షులు, కళింగ సంక్షేమ సేవా సంఘం జాతీయ గౌరవ అధ్యక్షులు బుడుమూరు శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ ఎం.వి.వి.ఎస్.శాస్త్రి బహుభాషా కోవిదులు అని అందరితో కలిసి మెలసి ఉండే మంచి వ్యక్తిత్వం కలిగిన వారని ఆయన అన్నారు. ఎంవివిఎస్ శాస్త్రికి ఈ రోజు సన్మానించుకోవడం చాలా ఆనందదాయకమని ఆయన అన్నారు.

## 37రోజుకు చేరిన ఒప్పంద ఉపాధ్యాయుల నిరసన దీక్ష

**సీతంపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త**

తమ సమస్యలు పరిష్కరించాలని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలలో పని చేస్తున్న ఒప్పంద ఉపాధ్యాయుల నిరసన దీక్ష 37వ రోజుకు చేరింది. డీఎస్సీ నుంచి తమ పోస్టులు మినహాయింపు నివ్వాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని 2002 పిఆర్‌సి ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.



**కంచిలి మండలం మండపల్లి గ్రామ పంచాయతీ ఒరియా నారాయణపురం గ్రామంలో రూ.6లక్షలతో సీసీరోడ్డు వేయడం జరిగింది. రామారావు, కాముడు, మహేష్, శ్రీనాథ్, భగవాన్, గణేష్ బిమ్మో, శ్యామ్, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ప్రభాతవార్త-కంచిలి**

## 'కొరికాన'కు ఆదర్శంగా తీసుకోండి

### వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన డీఈఓ

**వీరఘట్టం, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



మండలంలోని నీలానగరం హైస్కూల్ పూర్వ విద్యార్థి, ప్రస్తుత సుడా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న కొరికాన రవికుమార్‌ను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.తిరుపతినాయుడు కొనియాడారు. నీలానగరం హైస్కూల్‌కు రవికుమార్ 5 లక్షల రూపాయలు విలువ చేసే వాటర్ ప్లాంట్‌ను బహుకరించారు. దీనిని గురువారం డీఈఓ ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ప్రస్తుతం ఎంత స్థాయిలో ఉన్నా తాను చదువుకున్న పాఠశాలను మాత్రం మరువకూడదని ఆయన అన్నారు. రవికుమార్‌ను ఆదర్శంగా తీసుకుని మరికొందరు వారు చదువుకున్న పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పిస్తే ఎంతో బాగుంటుందని ఆయన సూచించారు. ఈ వాటర్ ప్లాంట్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని దీని వల్ల విద్యార్థులకు ఎంతో సౌకర్యం కలుగుతుందని ఆయన చెబుతూ ఈ వాటర్ ప్లాంట్‌ను విద్యార్థులు, సిబ్బంది చక్కగా ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ ఉప విద్యాశాఖ అధికారి పర్రి కృష్ణమూర్తి, మండల విద్యాశాఖ అధికారులు గౌరునాయుడు, ఆనందరావు, ప్రధానోపాధ్యాయులు గుంట్రెడ్డి రవిప్రసాద్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, పాఠశాల పూర్వ విద్యార్థులు మరియు రవికుమార్ మిత్రులు తదితరులు హాజరయ్యారు.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా సరిపోదా శనివారం

**అరసవిల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త**

సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీతెలుగు ఈ ఆదివారం మరో బ్లాక్‌బస్టర్ మూవీతో వచ్చేస్తోంది. నేచురల్ స్టార్ నాని, ప్రియాంక మోహన్ నటించిన సరిపోదా శనివారం సినిమాతో 2024 సంవత్సరానికి ఘనమైన వీడ్కోలు పలికేందుకు సిద్ధమైందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఫ్యామిలీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సరిపోదా శనివారం డిసెంబర్ 29 ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. తల్లికి ఇచ్చిన మాట కోసం సూర్య (నాని) తన కోపాన్ని వారంలో ఆరు రోజులు అదుపులో ఉంచుకుని శనివారం తనకు అన్యాయం చేసిన వారిపై పగ తీర్చుకుంటాడు. సోకులపాలెంలో జరిగిన ఒక విషాద ఘటన సీఐ దయా (ఎస్‌జె సూర్య పాత్ర)ని సూర్యకి పరిచయం చేస్తోంది. దయాని ఎదుర్కొనేందుకు సూర్యకి పోలీస్ కానిస్టేబుల్ చారులత (ప్రియాంక మోహన్) సహాయపడుతుంది.

## అడ్డుబంగి పాఠశాలను పరిశీలించిన కర్త ఎన్జీఓ ప్రతినిధి

**సీతంపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



ఢిల్లీకి చెందిన కర్త ఎన్జీఓ ప్రతినిధులు అడ్డుబంగి సీతంపేట ఏపీ ఆర్ పాఠశాలను గురువారం సందర్శించారు. పాఠశాల స్థితి గతులను పరిశీలించి విద్యార్థులకు విద్యకు సంబంధించి సహాయ సహకారాలు అందించడానికి ఈ పర్యటన ద్వారా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శాంశాంక్ మాలిక్, అపర్ణ, ఏఎంఓ కోటిబాబు, హెచ్ఎం ఉమావాణి, ఆర్ట్స్ ప్రతినిధి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు చార్జీల బాదుడుపై వైఎస్సార్ సీపీ పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ

**కొత్తూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



గడచిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు బూటకపు మాటలతో హామీలిచ్చి ఇప్పుడు అమలు చేయలేకపోవడం విడ్డూరంగా ఉందని స్థానిక వైకాపా నేతలు, పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ చింతాడ సూర్యనారాయణ, మండల వైకాపా కీలక నేత కలమట రమేష్‌లు కూటమి ప్రభుత్వ పనితీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం కొత్తూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైకాపా నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ మాయ మాటలకు రాష్ట్ర ప్రజలు మూకుమ్మడిగా మోసపోయారన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో విద్యుత్ చార్జీలపై స్పష్టత ఉంటూ ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఫ్రీగా ఉండేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో విద్యుత్ చార్జీల పరిస్థితి ఎలా ఉందో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత కరెంట్ ఊసే లేదన్నారు. పైగా వేలకు వేలు విద్యుత్ చార్జీల పేరిట ప్రజల నుంచి దోచుకుంటున్నారన్నారు. విద్యుత్ చార్జీల విషయంలో అలనాడు వైకాపా ప్రభుత్వం చాలా స్పష్టతతో ఉంటే మీరు విద్యుత్ చార్జీలపై ప్రజల వద్దకు వచ్చి నిరసనలు తెలిపారు. వైకాపా ప్రభుత్వాన్ని విమర్శించిన మీరు ఇప్పుడు విద్యుత్ చార్జీలను పెద్దఎత్తున పెంచి వినియోగదారులు నడ్డి విరుస్తుండడం పట్ల ప్రజలకు సమాధానం చెప్పాలని వారంతా కూటమి ప్రభుత్వ వ్యవహార శైలి పట్ల తీవ్రస్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు. పెంచిన విద్యుత్ చార్జీల పట్ల వైకాపా ఈ నెల 27న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో పోరుబాట చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా కొత్తూరులో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. కూటమి పార్టీలు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశాయన్నారు. కావున ఇచ్చిన హామీలు నెరవేర్చలేని స్థితిలో ఉన్న ప్రభుత్వంపై ప్రజల మద్ధతు సమీకరించి పోరుబాట పట్టనున్నట్లు కొత్తూరు వైకాపా నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం క్రిస్టియన్ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన తమ్మినాయుడుకు నేతలంతా శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కొత్తూరు మండల పరిషత్ అధ్యక్షులు ఎస్.సావిత్రి, జెడ్పీటీసీ కామక భాగ్యవతి, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ,వైకాపా నేతలు బూర్లె శ్రీనివాసరావు, గండివలస ఆనందరావు, గూనభద్ర ఆర్ఆర్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు, లబ్బ సర్పంచ్ ప్రతినిధి టి.తులసి, కారిగూడ సర్పంచ్ ప్రతినిధి ఎస్.సింహాద్రి, ఎద్దు హరిదాస్, ఎస్.రమేష్, అగతముడి నాగేశ్వరరావు, ఎండునాయుడు, మాజీ ఎంపీటీసీ నిమ్మగడ్డ కృష్ణమూర్తి, నేరడి ఉపసర్పంచ్ వజ్జ జ్ఞానేశ్వరరావులతో పాటు పలువురు వైకాపా నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గణితశాస్త్రంలో సమస్యల సాధనకు వేగం, ఖచ్చితత్వం మూలకారణం


**కంచిలి, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



గణిత శాస్త్రంలో సమస్యల సాధనకు వేగం, ఖచ్చితత్వం మూలకారణమని గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టర్ అన్నారు. జాతీయ గణిత దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా కంచిలి మండలంలోని కేశరపడ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన 261వ గణిత దశావధానం కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. గణితంలో వివిధ అంశాలు ఘనమూలాలు, పంచమ మూలాలు, సమస్యాపూరణం, మనోసంకలనం, దత్తాంకం, దత్త భిన్నాంకం, వార గణన, వ్యస్తాంకం, 3న3 గణిత చదరం, సరస ప్రసంగం మొదలగు వాటిపై పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు క్షణాల్లో సమాధానాలు చెప్పి చివరలో అవధాని చేసిన ధారణ కార్యక్రమం అంటే మొదటి నుంచి చివరి వరకు అడిగిన ప్రశ్నజవాబులు గుర్తు పెట్టుకుని వరుసగా చెప్పడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులకు గణితంపై భయం పోయి ఆసక్తి రేకిత్తంచేందుకు దోహదపడుతుందని అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన బుడ్డెపు కామేష్‌రెడ్డి మాట్లాడుతూ నిరంతరం సాధన చేస్తే ఎటువంటి సమస్యనైన సులభంగా సాధించవచ్చునని చెప్పుటకు ఈ గణిత దశావధానం ఒక నిదర్శనమని అన్నారు. గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏ చిన్న సమస్య సాధనకు ప్రస్తుతం చరవాణి మోజులో పడి తమ జ్ఞాపక శక్తిని కోల్పోతున్నారని అన్నారు. ఈను సందర్భంగా అవధానిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, భాస్కరరావు, రవీంద్ర, తులసిరావు, భార్గవి, ఝాన్సీ తదితరులు పాల్గొని ఈ గణిత అవధానం కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

## ఎంపీపీ పరామర్శ

**కంచిలి, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



కంచిలి మండలం ఎంఎస్‌పల్లి పంచాయతీ పరిధిలో గల రాగుపురం గ్రామానికి చెందిన గేదెల మాదాలు అన్న, జగనన్న అభిమాని గేదెల రామయ్య ఇటీవల కాలుజారి పడిపోవడంతో తలకి దెబ్బ తగిలింది. తలలో రక్తం గడ్డ కట్టడంతో ఆయన కోమాలోకి వెళ్లిపోయారు. శ్రీకాకుళం, రాగోలు జెమ్స్ హాస్పిటల్‌లో తలకి ఆపరేషన్ చేశారు. ప్రస్తుతం కోలుకున్నారు. జెమ్స్ ఆసుపత్రిలో ఆయనకు కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ కొనపల సురేష్, బొగాబెణి సర్పంచ్ గణప సింహాచలం, జాడుపూడి సర్పంచ్ ప్రతినిధి పలికల జయరాం, ఎస్ఆర్‌సిపురం సర్పంచ్ ప్రతినిధి డొక్కర బలరాంలు పరామర్శించారు.

శ్రీకాకుళం వార్త



## పరీక్షాపే చర్చ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



6 నుంచి 12 తరగతులు చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పరీక్షాపే చర్చ రిజిస్ట్రేషన్‌ను చేసుకోవాలని ఎంఈఓలు కె.అప్పారావు, ఎస్.విశ్వనాథం చెప్పారు. ఎంఈఓ కార్యాలయ ఆవరణలో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డైట్ విద్యార్థులు డెమో ఇచ్చారు.

## ఈదుపురంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త:**



ఈదుపురం 1 మరియు 2వ వార్డుల్లో సీసీ రోడ్డు పనులు చేపట్టారు. 15వ ఆర్థిక సంఘం నిధులు 11 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు చేపట్టారు. ఇప్పటికే 1.5 కోట్ల రూపాయల ఉపాధిహామీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, సీసీ కాలువ నిర్మాణ పనులు జరుగుతున్నట్లు ఎంపీటీసీ ప్రతినిధి నర్తు ప్రేమ్‌కుమార్ యాదవ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మండలో మురా బెహరా, టొబిరో బెహరా, బొనమాళి బెహరా, జయమంగల్ బెహరా, హంగీర్ బెహరా, ఉదయ్ బెహరా తదితరులు పాల్గొన్నారు.

## భాగేమ్మపేట యువత డ్రోన్ కెమెరాలతో వినూత్న నిరసన

**రాజాం/వంగర, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



రాజాం నియోజకవర్గం వంగర మండలం, కొండవలస జంక్షన్ నుంచి భాగేమ్మపేట వెళ్లే రహదారి గుంతలు ఏర్పడి పూర్తిగా మరమ్మతులకు గురి కావడంతో గ్రామస్తులు ఒక విభిన్న రీతిలో గుంతల మయంతో ఉన్న రహదారులను డ్రోన్ కెమెరాల సహాయంతో చిత్రీకరించి వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా మా గ్రామాలకు సరైన రహదారి లేకపోవడంతో చాలా అవస్థలు పడుతున్నామని ఇంత వరకు ఏ ప్రభుత్వం కూడా మా రహదారి విషయంలో స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామాలకు వెళ్లడానికి రహదారి పూర్తిగా దెబ్బతినడంతో కనీసం బస్సు సౌకర్యం, అలాగే అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, వ్యాపారస్తులు, గ్రామస్తులు కళాశాలకు, వైద్య సేవలకు ఇతర అవసరాలకు వెళ్లలేక నానా అవస్థలు పడక తప్పడం లేదంటూ వాపోతున్నారు. మా గ్రామాల రహదారుల దుస్థితి చూసి కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి సరైన రహదారి మార్గాన్ని ఏర్పాటు చేయవల్సిందిగా కోరుతున్నారు.

## ఘనంగా యేసుక్రీస్తు సువార్త పండగలు

**కొత్తూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



కొత్తూరు మండలంలోని పారాపురం గ్రామంలో ఓ ప్రైవేట్ రైస్‌మిల్లు ఆవరణలో గురువారం సాయంత్రం బ్రదర్ జి దానియేలు (సంఘ పెద్దలు మరియు విశ్వాసులు) పాస్టర్ ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన బ్రదర్ పి సుధాకర్‌బాబు నేతృత్వంలో ఘనంగా యేసుక్రీస్తు సువార్త పండుగలు జరిగాయి. ఈ సువార్త పండుగలు డిసెంబర్ 26, 27 తేదీల్లో జరుగుతాయని చర్చి ఫాస్టర్ బ్రదర్ జి దానియేలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 27వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు బైబిల్ క్విజ్ మార్కు సువార్తపై జరుగుతాయన్నారు. ఈ బైబిల్ క్విజ్‌లో గెలుపొందిన ప్రథమ విజేతకు రూ.2వేలు, ద్వితీయ విజేతకు రూ.1000లు అందజేస్తామని దానియేలు పాస్టర్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ భోజనం సదుపాయం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వందలాది మంది క్రైస్తవులు పాల్గొన్నారు.

## శతజయంతి 'సుపరిపాలన దినోత్సవం'లో ముఖ్య వక్తగా పాల్గొన్న 'సిరిపురం'

**కొత్తూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



భారతదేశ మాజీ ప్రధానమంత్రి అటల్‌బిహారి వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శ్రీకాకుళం గురజాడ గాయత్రీ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు భిర్లంగి ఉమామహేశ్వరరావు అధ్యక్షతన గురువారం జరిగింది. కార్యక్రమ ముఖ్యఅతిథిగా ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు పాల్గొన్నారు. అలాగే ముఖ్యవక్తగా పాతపట్నం నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు హాజరై మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో దేశానికి మేలు చేసే ఎన్నో సంస్కరణలు చేసిన వ్యక్తిగా వాజ్‌పేయిని కొనియాడారు. భారతదేశం మొత్తం ప్రధానమంత్రి సడక్ అన్ని రాష్ట్రాల్లో రోడ్ల విస్తరణ చేయడం గ్రామీణ అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటు అందించారని సిరిపురం అన్నారు. అలాగే రైతులకు వ్యవసాయం, మహిళా అభ్యున్నతి, అన్ని రంగాల్లో అభివృద్ధి చూపించారని సిరిపురం వాజ్‌పేయి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ ప్రచార జాతర

**జలుమూరు/శ్రీకాకుళం, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



యుటిఎఫ్ 50 వసంతాల స్వర్ణోత్సవ మహాసభ ప్రచార జాతరను రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్షులు మెళియాపుట్టి మండలంలో ప్రారంభించారు. ఈ జాతర పాతపట్నం, హిరమండలం, ఎల్.ఎన్.పేట, సరుబుజ్జిలి, ఆమదాలవలస, శ్రీకాకుళంలో భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవంలో రాష్ట్ర కార్యదర్శులు ఎస్.కిషోర్‌కుమార్, ఆర్.మోహనరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.బాబూరావు, బి.శ్రీరామ్మూర్తి, పూర్వ రాష్ట్ర కార్యదర్శులు గొంటి గిరిధర్, ఎం.వాగ్దేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజాపు దమయంతిలతో పాటు జిల్లా ఆఫీసు బేరర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు, వివిధ మండలాల యూటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పై అధికారులకు పంట నష్టంపై నివేదిక అందిస్తాం

**మెళియాపుట్టి, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



మెళియాపుట్టి మండల పరిధిలో గల జగన్నాధపురం, శేఖరాపురం గ్రామాల్లో పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్.వి.మధుబాబు, తహాశీల్దార్ బి.పాపారావు, మండల వ్యవసాయాధికారితో కలిసి క్షేత్ర పరిశీలన చేశారు. రైతులకి భరోసా కల్పించారు. మొలకలు వచ్చిన వరి కుప్పలు మరియు ధాన్యాన్ని పరిశీలించారు. గ్రామాల వారీగా నివేదికను పై అధికారులు పంపించడం జరుగుతుందని తెలియజేశారు. రైతులు అధైర్యపడవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు జయలక్ష్మీ, సూర్య, విఆర్వో సత్యనారాయణ, సర్పంచ్ శంకరరావు, కూటమి నాయకులు చక్రి, మోహనరావు, ఖగేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.

# మను ఖేల్ రత్న వివాదాస్పదం

## మినహాయించలేదన్న క్రీడా మంత్రిత్వ శాఖ

## పరిగణనలోకి తీసుకోలేదన్న మను తండ్రి

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో డబుల్ పతకాలతో అదరగొట్టిన భారత షూటింగ్ స్టార్ మను భాకర్ చుట్టూ వివాదం కొనసాగుతోంది. ప్రతిష్ఠాత్మక ఖేల్ రత్న అవార్డు నామినేషన్ల నుంచి ఆమెను మినహాయించారనే చర్చ మొదలైంది. ఒలింపిక్ పతక విజేతకు తగిన గౌరవం ఇవ్వడం లేదంటూ క్రీడాభిమానులు ఆరోపణలు చేస్తున్నారు. అయితే జాతీయ క్రీడా అవార్డుల తుది జాబితాను ఇంకా ఖరారు చేయలేదని యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. క్రీడా అవార్డుల నామినేషన్ల ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని, ఏ ఆటగాడిని మినహాయించలేదని క్రీడా మంత్రిత్వ శాఖ అధికారులు అంటున్నారు. అయితే ఖేల్ రత్న నుండి తమ కుమార్తెను పక్కన పెట్టారన మను భాకర్



తండ్రి నిరాశ వ్యక్తం చేస్తున్నాడు. అంతకు ముందు మను తండ్రి రామ్ కిషన్ భాకర్, ఈ వ్యవహారంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వీడియోలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఖేల్ రత్న అవార్డు కోసం కమిటీ మను భాకర్‌ను పరిగణించకపోవడం చాలా షాకింగ్‌గా ఉందని విచారం వ్యక్తం చేశారు. చాలా మంది మాజీ ఆటగాళ్ళు దీని గురించి మాట్లాడటానికి ప్రయత్నించారని, అయితే అధికారులు అవార్డు కోసం దరఖాస్తు చేసుకున్నవారిని మాత్రమే అర్హులుగా పరిగణిస్తామని చెప్పారని రామ్ కిషన్ అన్నారు. కాగా మను అవార్డును పట్టించుకోలేదని వెలుగులోకి రావడంతో, క్రీడా మంత్రిత్వ శాఖ మను భాకర్ అసలు నామినేషన్ దాఖలు చేయలేదని, అవార్డులకు పరిగణనలోకి తీసుకోవాలంటే తప్పకుండా దరఖాస్తు చేయాలని తెలిపింది. కాగా, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మను భాకర్ సంచలన ప్రదర్శన చేసింది. ఒలింపిక్స్‌లో పతకం సాధించిన తొలి భారతీయ మహిళా షూటర్‌గా, ఒకే ఎడిషన్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. ఆమె ఉమెన్స్ ఇండివిద్యువల్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో కాంస్యం, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి మరో కాంస్యం సాధించింది.




## షూటింగ్‌లో మహేశ్వరీ, అనంత్‌జిత్‌కు గోల్డ్ మెడల్

ఢిల్లీ: నేషనల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ షూటర్లు మహేశ్వరి చౌహాన్, అనంత్‌జిత్ సింగ్ నరుకాజోడీ స్వర్ణ పతకాన్ని దక్కించుకుంది. షూటింగ్ ఛాంపియన్‌షిప్ స్కీట్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో జరిగిన ఫైనల్లో రాజస్థాన్‌కు చెందిన మహేశ్వరి-అనంత్ జోడీ 44-43తో ఉత్తరప్రదేశ్‌కు చెందిన మైరాజ్ అహ్మద్ ఖాన్-అరీబా ఖాన్ జంటపై ఉత్కంఠ విజయం సాధించింది. పంజాబ్‌కు చెందిన గనేమన్ షెకాన్-అభయ్ సింగ్ బ్రాంజ్ మెడల్ గెలిచారు. ఇక జూనియర్ మిక్స్‌డ్ స్కీట్ ఈవెంట్‌లో తెలంగాణకు చెందిన బత్తుల మునెక్-జహ్రా దీశవాలా ద్వయం కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ కాంస్య పతక మ్యాచ్‌లో మునెక్-దిశ జంట 42-36తో రాజస్థాన్‌కు చెందిన యదురాజ్ సింగ్-యశస్వి రాథోడ్‌ను ఓడించింది.

### 37వ అండర్ 13 గర్ల్స్ ఛాంపియన్‌గా

# తెలంగాణ అమ్మాయి

**ఢిల్లీ:** అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న తెలంగాణ చదరంగ క్రీడాకారుల జాబితాలో మరో చాంపియన్ అవతరించింది. రాష్ట్రానికి చెందిన నరహరి శరణ్య దేవి 37వ జాతీయ అండర్-13 గర్ల్స్ చెస్ చాంపియన్‌షిప్-2024 టైటిల్‌ను సొంతం చేసుకుంది. పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో ఎనిమిది రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్‌లో శరణ్య 11 రౌండ్లలో 9 పాయింట్లు సాధించి సత్తా చాటింది. ఆద్యంతం హోరాహోరిగా సాగిన ఈ టోర్నీలో రెండో స్థానంలో నిలిచిన తమిళనాడుకు చెందిన నివేదిత 8.5 పాయింట్లతో శరణ్యకు గట్టిపోటీనిచ్చింది. ఇదే టోర్నీలో తెలంగాణకు చెందిన దీక్షిత (8.5 పాయింట్లు), శివాంషిక (8 పాయింట్లు) వరుసగా 6,7వ స్థానాల్లో నిలవడం విశేషం.




# పాక్ చేతిలో టీమిండియా ఫ్యూచర్

## ఆ రెండు మ్యాచ్‌లు గెలిస్తేనే అర్హత

## వరల్డ్ టెస్టు ఛాంపియన్ ఫైనల్ టెన్షన్

**ఢిల్లీ:** భారత్‌పాక్ జట్ల మధ్య పోరు అంటే ఫ్యాన్స్ ఓ యుద్ధంలా భావిస్తూ ఉంటారు. టీమిండియా అభిమానులు ఎప్పుడు పాక్ ఓడిపోవాలని కోరుకుంటూ ఉంటారు. అయితే ఇప్పుడు టీమిండయా ఫ్యాన్ మాత్రం పాక్ గెలవాలని ప్రార్థించవలసిన పరిస్థితి వచ్చింది. భారత్, ఆస్ట్రేలియాతో పాటు పాకిస్థాన్, దక్షి ణాఫ్రికా మధ్య కూడా ఈ నెల 26 నుంచి టెస్టు మ్యాచ్‌లు ప్రారంభం య్యాయి. సొంత మ్యాచ్‌తో పాటు, పాకిస్థాన్ జట్టు కూడా మ్యాచ్‌లు గెలవాలని టీమిండియా అభిమానులు కోరుకుంటున్నారు. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25 ఫైనల్‌కి భారత్ చేరడం కష్టంగా కనిపిస్తోంది. వచ్చే రెండు టెస్టుల్లో పాక్ జట్టు దక్షి ణాఫ్రికాపై గెలిస్తే ఈ మార్గం సులభమవుతుంది. భారత జట్టు నేరుగా డబ్ల్యూటీసీ ఫైనల్స్‌కు అర్హత సాధించాలంటే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించాల్సి ఉంటుంది. అయితే ఈ రెండు మ్యాచ్‌లు గెలవడం అంత సులభం కాదు. ఒక్క మ్యాచ్‌లో ఓడినా, డ్రా అయినా టీమిండియా ఫైనల్ ఆడడం కష్టమే. అందుకే భారత్‌కు పాక్ సహాయం కావాలి. ప్రస్తుతం దక్షి ణాఫ్రికా జట్టు 63.33 శాతం పాయింట్లతో రేసులో ముందంజలో ఉంది. దక్షి ణాఫ్రికాతో పాకిస్థాన్ 2 టెస్టు మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో ఒక్క మ్యాచ్ అయినా దక్షి ణాఫ్రికా గెలిస్తే ఫైనల్‌కు టిక్కెట్ కన్ఫర్మ్ అవుతుంది. అందువల్ల దక్షి ణాఫ్రికాపై పాక్ జట్టు 20తో గెలిస్తే టీమిండియాకు ఫైనల్ ఆడే అవకాశాలు పెరుగుతాయి. బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీని భారత జట్టు 2-1తో కైవసం చేసుకుంటే అప్పుడు పాకిస్థాన్ జట్టు కనీసం 1-0తో దక్షి ణాఫ్రికాను ఓడించాలి. అలాగే ఆస్ట్రేలియా జట్టును 1-0ను శ్రీలంక ఓడించాలి. ఒకవేళ టీమ్ ఇండియా 2-2తో సిరీస్‌ను డ్రా చేసుకుంటే దాని శాతం పాయింట్లు 55.26గా ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ ఫైనల్‌కు చేరుకోవాలంటే దక్షి ణాఫ్రికాతో జరిగే సిరీస్‌ను 20 తేడాతో పాక్ జట్టు కైవసం చేసుకోవడం తప్పనిసరి. భారత్, ఆస్ట్రేలియా సిరీస్ 1-1తో డ్రాగా ముగిస్తే, అప్పుడు భారత్ 53.51 శాతం పాయింట్లను కలిగి ఉంటుంది. అలాగే భారత్ ఫైనల్‌కి వెళ్లాలంటే దక్షి ణాఫ్రికాతో జరిగే రెండు మ్యాచ్‌ల్లోనూ పాకిస్థాన్ గెలవాల్సి ఉంటుంది. అంతే కాకుండా శ్రీలంక జట్టు ఆస్ట్రేలియాను 1-0తో ఓడించాలి లేదా సిరీస్‌ను 0-0తో డ్రా చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ భారత జట్టు ఆసీస్‌తో సిరీస్ ఓడిపోతే దాదాపుగా వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ నుంచి





# బాక్సింగ్ డే తొలి రోజు ఆస్ట్రేలియా శుభారంభం

## 6 వికెట్ల నష్టానికి 311 పరుగులు నమోదు

## హాఫ్ సెంచరీలతో చెలరేగిన టాపార్డర్ బ్యాటర్లు

## ఆసిస్ దూకుడుకు బుమ్రా అడ్డుకట్ట

**ఢిల్లీ:** బాక్సింగ్ డే టెస్టులో ఆస్ట్రేలియాకు శుభారంభం దక్కింది. టాపార్డర్ బ్యాటర్లు చెలరేగారు. టాప్ 4 బ్యాటర్లు హాఫ్ సెంచరీలు సాధించారు. మెల్‌బోర్న్‌లో తొలి రోజు గురువారం ఆట ముగిసేసరికి ఆస్ట్రేలియా 86 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 311 పరుగులు చేసింది. క్రీజ్‌లో స్టీవ్ స్మిత్ (68 పరుగులు), ప్యాట్ కమిన్స్ (8 పరుగులు) ఉన్నారు. భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా 3 వికెట్లతో రాణించాడు. ఆకాశ్ దీప్, సుందర్, జడేజా ఒక్కో వికెట్ పడగొట్టారు. తొలుత టాస్ నెగ్గిన ఆసీస్ బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి నుంచే దూకుడుగా ఆడింది. ఓపెనర్లు సామ్ కాన్‌స్టాస్ (60 పరుగులు), ఉస్మాన్ ఖవాజా (57 పరుగులు) తొలి వికెట్‌కు 89 పరుగులు జోడించారు. ఆ తర్వాత వచ్చిన మార్నస్ లబూషేన్ (72 పరుగులు), స్టీవ్ స్మిత్ (68 పరుగులు) కూడా హాఫ్ సెంచరీలతో రాణించారు. ఈ క్రమంలోనే తొలి మూడు వికెట్లకు వరుసగా 50+ భాగస్వామ్యాలు నమోదయ్యాయి. ఆసీస్ టాపార్డర్ నిలకడగా ఆడుతుండడం వల్ల భారత్ డీలా పడింది. తొలుత ప్రభావం చూపని బుమ్రా, క్రమంగా టచ్‌లోకి వచ్చాడు. 44.1 ఓవర్ వద్ద ఖవాజాను ఔట్ చేసి తొలి వికెట్ దక్కించుకున్నాడు. ఇక ప్రమాదకరమైన ట్రావిస్ హెడ్ (0)ను బుమ్రా చక్కని ఇన్ స్వింగర్‌తో క్లీన్ బౌల్డ్ చేశాడు. అక్కడే భారత్ మళ్లీ గేమ్‌లోకి వచ్చింది. లేదంటే హెడ్ మరోసారి భారీ స్కోర్ చేసేవాడేమో! ఆ తర్వాత మిచెల్ మార్ష్ (4) ను కూడా పెవిలియన్ చేర్చి భారత్‌కు బుమ్రా మళ్లీ బ్రేక్ ఇచ్చాడు. ఈ విధంగా భారత బౌలర్లలో బుమ్రా మూడు వికెట్లు తీసుకోగా, ఆకాశ్, జడేజా, సుందర్ చెరో వికెట్ తీసుకున్నారు. కాగా మెల్‌బోర్న్ టెస్టుకు భారత జట్టు ఓ మార్పు చేసింది. గిల్‌ను పక్కన పెట్టేసి వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకున్నది. టీనేజర్ కొన్‌స్టాస్ ఆడి తీరు అందర్నీ ఆకట్టుకున్నది. తొలి టెస్టు ఆడుతున్న అతను కేవలం 65 బంతుల్లో 60 రన్స్ చేశాడు. టాప్ నలుగురు బ్యాటర్లు హాఫ్ సెంచరీలు చేసినా, ఎవరు కూడా సెంచరీ చేరుకోలేకపోయారు. సుమారు 88 వేల మంది ప్రేక్షకుల ముందు మొదటి రోజు తన అరంగేట్రంతో కొన్‌స్టాస్ అదరగొట్టాడు.




# గో మెకానిక్ ఆదాయం 3 రెట్లు పైపైకి

**ముంబై, డిసెంబరు 26:** కార్ సర్వీసెస్, రిపేర్ ప్లాట్‌ఫామ్ గోమెకానిక్ మూడేళ్లలో నికర ఆదాయం మూడింతలకుపైగా అధికమై రూ.700 కోట్లకు చేరుకుందని అంచనా వేస్తోంది. ఆ తర్వాత పబ్లిక్ లిస్టింగ్‌కు వెళ్తామని కంపెనీ కో-ఫౌండర్, సిఇఒ హిమాన్షు అరోరా తెలిపారు. ప్రస్తుతం 3శాతం మార్కెట్ వాటా కలిగి ఉన్నామని, మూడేళ్లలో దీనికి 10శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ద్విచక్ర, ఎలక్ట్రిక్ వెహికిల్స్ సర్వీసెస్ విభాగంలోకి ప్రవేశిస్తామన్నారు. కంపెనీ ప్రస్తుతం 125 నగరాల్లో 800 గరాజ్‌ల ద్వారా సేవలను అందిస్తోంది. 2027 నాటికి 500 నగరాల్లో 2,500 గరాజ్‌లను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నాం అని వివరించారు. గతంలో ఆర్థిక లావాదేవీల్లో అవకతవకలు బయటపడడంతో కంపెనీని ఇన్వెస్టర్లు అమ్మకానికి పెట్టారు. లైఫ్‌లాంగ్ గ్రూప్ అనుబంధ కంపెనీ సర్వీజ్జీ 2023 మార్చిలో గోమెకానిక్‌ను కొనుగోలు చేసింది. గోమెకానిక్ 2023-24లో రూ.210 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్‌లో రూ.85 కోట్లు నమోదు చేసింది. విడిభాగాలు ఉపకరణాల అమ్మకాలు కూడా వేగంగా పెరుగుతున్నాయి. వీటి విక్రయాలు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.432 కోట్లు నమోదయ్యే అవకాశం ఉంది. నికర రాబడి దాదాపు రూ.200 కోట్లకు చేరుకుంటాం అని అరోరా చెప్పారు. యాక్టివ్ కస్టమర్లు నెలకు 8 లక్షలు ఉన్నారని గోమెకానిక్ కో-ఫౌండర్, సిఇఒ ముస్కాన్ కక్కర్ వివరించారు. నిర్వహణ లాభం నమోదు చేస్తున్నామని, 2027 నాటికి నికర లాభం అందుకుంటామని ఆమె వెల్లడించారు.

# అన్‌లిమిటెడ్ 5జి గిఫ్ట్‌తో అంబానీ జియో పోటీ

వాణిజ్యం

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** 2024లో ముఖేష్‌అంబానీ టెలికాం వెంచర్ రిలయన్స్ జియో కొంత ఒడుదుడుకులను చూస్తోంది. ప్రధానంగా అనంత్ వివాహం తర్వాత టారిఫ్ రేట్ల పెంపుకు తీసుకున్న నిర్ణయం మంచి కంటే చెడే చేసింది. గడచిన నాలుగు నెలల్లో జియో ఏకంగా కోటి మంది కి పైగా యూజర్లను కోల్పోవటం తో అంబానీ సరికొత్త వ్యూహం తో ముందుకొచ్చినట్లు తెలు స్తోంది. రిలయన్స్ జియో తన వినియోగదారులకు మెరుగైన ఇంటర్నెట్ అందించేందుకు 4జీ నుంచి 5జీ కవరేజీని విస్తృత పరిచింది. ఈ క్రమంలో చాలా మంది మెరుగైన సేవల కారణం గా 5జీకి అప్‌గ్రేడ్ అవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కంపెనీ తన వినియోగదారులకు కొన్ని రీఛార్జ్ ప్లాన్లపై అపరిమిత 5జీ ఇంటర్నెట్ అందుబాటులో ఉంచింది. దీనివల్ల డేటా అయిపోతుందనే చింత ఏమాత్రం లేకుండా నెట్ వినియోగించుకోవచ్చు. అయితే ఇందుకోసం ప్రతిరోజూ 2జీబీ ఇంటర్నెట్ ఉండే ప్లాన్ రీఛార్జ్ చేసుకోవటం తప్పనిసరనే విషయం తెలిసిందే. ఈ సమస్యకు పరిష్కారాన్ని అందించాలని నిర్ణయించిన జియో, అందరికీ 5జీని చేరువ చేసేందుకు కంపెనీ అపరిమిత 5జీ వోచర్‌ప్లాన్‌ను ప్రారంభించింది. ప్రస్తుతం కంపెనీ ప్రకటించిన అపరిమిత 5జీ డేటా వోచర్ రూ.601కి అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని కింద యూజర్లు 12 నెలల పాటు అపరిమిత 5జీ డేటాను వినియోగిం చుకోవచ్చు. పైగా వోచర్‌ను యూజర్లు తమ కుటుంబ సభ్యులతోపాటు స్నేహితులకు బహుమతిగా అందించవచ్చు కూడా. జియో అందిస్తున్న ఈ గిఫ్ట్ వోచర్ ప్లాన్‌ను మైజియో అప్లికేషన్ ద్వారా కొనుగోలు చేయవచ్చు. అపరిమిత 5జి వోచర్‌ను వారికి గిఫ్ట్ చేయవచ్చు. కాకపోతే వోచర్‌ను బహుమతిగా ఇచ్చే ముందు గ్రహీత అర్హత గలప్లాన్‌లో ఉన్నారని నిర్ధారించుకోవటం ముఖ్యం. జియోప్రస్తుతం ప్రకటించిన రూ.601 అనేది ఒక రకమైన అప్‌గ్రేడ్ వోచర్. ఇందులో 12 5జీ అప్‌గ్రేడ్ వోచర్‌లు అందు బాటులో ఉన్నాయి. మీరు మైజియో యాప్‌కి వెళ్లడం ద్వారా దాన్ని రీడీమ్ చేసుకోవచ్చు. ఈ వోచర్‌ని యాక్టివేట్ చేయడానికి, వినియోగదారు లు రోజుకు 1.5-4జిబి డేటాను అందించే ప్లాన్‌సెలెక్ట్ చేసుకోవాల్సి ఉంటుంది. దీనిని యాప్ ద్వారానే తమ ప్రియమైన వారికి గిఫ్ట్ చేయవచ్చు. యాక్టివేట్ చేయడానికి వినియోగదారులు 199, 239, 299, 319, 329, 579, 666, 769, 899 నుండి ఏదైనా రీఛార్జ్ ప్లాన్‌ని ముందుగా కలిగి ఉండాలి. అలాగే రోజువారీ డేటా లిమిట్ 1జీబీ ఉన్న ప్లాన్‌హోల్డర్లు మాత్రం వోచర్ రిడీమ్ చేసుకోలేరు. యూజర్లు రూ.1899 వార్షిక ప్లాన్ రీఛార్జ్ చేసుకుంటే కూడా ప్రయోజనాలను అందుకోలేరు.





# ఇండియా సిమెంట్ సిఇఒ రాజీనామా

**ముంబై, డిసెంబరు 26:** దేశంలోని సంపన్న వ్యాపారవేత్త కుమారమంగళం బిర్లా నేతృత్వంలోని సిమెంట్ దిగ్గజం అల్ట్రాటెక్ సిమెంట్స్ ఇండియా సిమెంట్స్ కంపెనీలో మెజారిటీ వాటా కొనుగోలు ప్రయత్నాలకు గ్రీన్ సిగ్నల్ దక్కింది. కాంపిటీటివ్ కమిషన్ ఆఫ్ ఇండియా ఈ డీల్‌కు అంగీకారం తెలుపుతూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ క్రమంలో తాజా పరిణామాలు చోటుచేసుకుం టున్నాయి. అల్ట్రాటెక్ ఇండియాసిమెంట్స్ మధ్య కొనుగోలు ఒప్పందం విలువ దాదాపు రూ.7,000 కోట్లకు జరిగింది. ఈ క్రమంలో ప్రస్తుతం ఇండియా సిమెంట్స్ ఎండీ, సీఈవోగా వ్యవహరిస్తున్న ఎన్ శ్రీనివాసన్ తన బాధ్యతలకు రాజీనామా చేస్తున్నట్లు తాజాగా ప్రకటించారు. కొనుగోలు ఒప్పందం నేపథ్యంలో జరిగిన పరిణామాల కారణంగా కొత్త ప్రమోటర్లు వస్తున్నందున రాజీనామా జరిగినట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో శ్రీనివాసన్ కుమార్తె రూపా గురునాథ్, భార్య చిత్రా శ్రీనివాసన్, విఎం మోహన్ కూడా కంపెనీ బోర్డు నుంచి వైదొలిగినట్లు ఇండియా సిమెంట్స్ తన రెగ్యులేటరీ ఫైలింగ్ తెలిపింది. ఇదే క్రమంలో కంపెనీలో ఇండిపెండెంట్ డైరెక్టర్లుగా వ్యవహరిస్తున్న వ్యక్తులు సైతం తమ రాజీనామాను ప్రకటించారు. ఈ క్రమంలో బోర్డు నలుగురు కొత్త డైరెక్టర్లుగా కెసి ఝున్వర్, వివేక్ అగర్వాల్, ఇఆర్ రాజ్ నారాయణన్, అశోక్ రామచంద్రన్‌లను నియమించింది. అంతేకాకుండా ముగ్గురు స్వతంత్ర డైరెక్టర్లుగా అల్కా భారుచా, వికాస్ బలియా, సుకన్య కృపాలు ఇండియా సిమెంట్స్ బోర్డులోకి వచ్చారు. అల్ట్రాటెక్ కంపెనీ ఇండియా సిమెంట్స్‌కి చెందిన 32.72 శాతం పెయిడ్ అప్ కేపిటల్ ప్రమోటర్ల నుంచి కొనుగోలు చేసింది. ఫెయిర్ ట్రేడ్‌రెగ్యులేటర్ ఇండియా సిమెంట్స్ పెయిడ్‌అప్ ఈక్విటీ షేర్ కేపిటల్‌లో 26శాతం వరకు ఓపెన్ ఆఫర్ ద్వారా పొందేందుకు అల్ట్రాటెక్‌సిమెంట్‌కి క్లియరెన్స్ ఇచ్చింది. అల్ట్రాటెక్ భారతదేశంలో గ్రే సిమెంట్, వైట్ సిమెంట్, రెడీమిక్స్ కాంక్రీట్, క్లింకర్, బిల్డింగ్ ఉత్పత్తుల తయారీ, విక్రయాల వ్యాపారంలో ఉంది. ప్రస్తుతం బిర్లాలకు చెందిన సిమెంట్ వ్యాపారం దేశంలో మెదటి స్థానంలో కొనసాగుతుండగా, అదానీగ్రూప్ నుంచి గట్టిపోటీని అందుకుంటోంది. గౌతమ్ అదానీ దూకుడుగా కొత్త కంపెనీలను కొనుగోలు చేస్తూ విస్తరిస్తున్న వేళ అల్ట్రాటెక్ సిమెంట్స్ నుంచి ఈ కొనుగోలు జరిగింది. ఈ క్రమంలో ఇంట్రాడేలో ఇండియా సిమెంట్స్ స్టాక్ స్వల్ప లాభంతో రూ.372.60 వద్ద ట్రేడింగ్ కొనసాగగా, అల్ట్రాటెక్ సిమెంట్స్ స్టాక్ ధర రూ.11,425.05 వద్ద ఎన్ఎస్ఈలో ట్రేడింగ్ కొనసాగింది.




# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 26:** దేశీయస్టాక్‌మార్కెట్ సూచీలు గురువారం ఫ్లాట్‌గా ముగిసాయి. అంతర్జాతీ య సానుకూలసంకేతాల మధ్య గురువారం ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, ఆటో, ఫైనాన్స్ రంగ షేర్ల కొనుగోళ్ల మద్దతుతో కాసేపు రాణించాయి. తర్వాత ప్రధాన షేర్లలో ఇన్వెస్టర్లు విక్రయాల కు దిగగా నష్టాల్లోకి జారుకున్నాయి. రోజంతా తీవ్ర ఒడుదుడు కుల్లో కదలాడిన సూచీలు చివరకు ఫ్లాట్‌గా ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 78,557.28 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,173.38 -78,898.37 పాయింట్ల వద్ద ట్రేడయింది. చివరికి 0.39 పాయింట్ల నష్టంతో 78,472.48 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇక ఇంట్రాడే లో 23,854.50 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 22 పాయింట్ల లాభంతో 23,750 పాయింట్ల వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, కోటాక్ మహీంద్రాబ్యాంకు, అల్ట్రాటెక్‌సిమెంట్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. టైటాన్ కంపెనీ, ఏసియన్ పెయింట్స్, జొమాటో, టెక్‌మహీంద్రా, నెస్లేఇండియా, రిల యన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74 డాలర్లు వద్ద, బంగారం ఔన్సు 2,642డాలర్ల వద్ద ట్రేడయింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 12 పైసలు పడిపోయి 85.27 రూపాయల వద్ద నిలిచింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.